ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

15-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 315, పేజీలు : 10+4 వెల : 6.50

## పోలండ్ ప్రధానిగా డొనాల్డ్ టస్క్ ప్రమాణం

5లో

## షాహి ఈద్గాలో సర్వే: అలహాబాద్ హైకోర్టు ఆదేశం

# 'ఉద్దానం'కు శాశ్వత పరిష్కారం



గురువారం వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టు నమూనాను పరిశీలిస్తున్న సిఎం జగన్

### 85 కోట్లతో వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్

### 7 వందల కోట్లతో వైఎస్సార్ సుజలధార ప్రాజెక్ట్

### మన రాజధానిని పొలిటికల్ నాన్ లోకల్స్ నిర్ణయిస్తారా ?

### శ్రీకాకుళం జిల్లా పలాస సభలో సిఎం జగన్

**శ్రీకాకుళం, డిసెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి :** ఇచ్చిన మాట ప్రకారం ఉద్దానం ప్రాంతంలో రెండు వందల పడకల ఆస్పత్రి నిర్మించి శాశ్వత పరిష్కారం చూపించానని సిఎం వైఎస్ జగన్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ సమస్య పరిష్కారం కోసం 785 కోట్లతో నిర్మించిన వైఎస్సార్ కిడ్నీసెంటర్,వైఎస్సార్ సుజలధార ప్రాజెక్ట్‌ను ఆయన గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలాస రైల్వే గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ సమస్య ఉందని తెలిసి కూడా గతంలో ఏ నాయకుడూ పట్టించుకోలేదన్నారు. కానీ వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ 785 కోట్లతో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సుజలధార ప్రాజెక్ట్ నిర్మించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామన్నారు. దీనిని బట్టి ఎవరు మంచి చేశారో ఆలోచించుకోవాలని సూచించారు.
ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తులకు జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో కలిసి మెరుగైన వైద్యం అందచేస్తున్నది వైఎస్సార్సీ ప్రభుత్వం మాత్రమేనన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన కిడ్నీ ≫2

## మార్చి 1 నుంచి ఇంటర్, 18 నుంచి టెన్త్ పరీక్షలు



### షెడ్యూలు ప్రకటించిన మంత్రి బొత్స

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో టెన్ పరీక్షలు మార్చి 18 నుంచి 31వ తేది వరకు, ఇంటర్ పరీక్షలను మార్చి1 నుంచి 15వ తేది వరకు నిర్వహిస్తారు.ఇప్పటికే ఈ షెడ్యూల్‌కు సంబంధించిన విద్యాశాఖ ప్రాథమిక సమాచారాన్ని వెల్లడించింది.తాజాగా పరీక్షల తేదిలను ఖరారు చేస్తున్నట్లు విద్యామంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. సంబంధిత వివరాలను ఆయన మీడియాకు గురువారం విడుదల చేసారు. రాష్ట్రంలో ఆరులక్షల మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలను రాస్తున్నట్లు తెలిపారు.టెన్త్ పరీక్షల్లో ఏడు ప్రశ్నా పత్రాలుంటాయి.మొత్తం ప్రశ్నా పత్రాల్లో రెండు సైన్స్‌లో ఉంటాయి.మార్చి18న ఫస్ట్ లాంగ్వేజ్ పేపరు-1, మార్చి19సెకండ్ లాంగ్వేజ్, మార్చిన 22న మ్యాథ్స్, మార్చి 23న ఫిజికల్ సైన్స్,మార్చి 26న బయాలజీ,మార్చి 27న సోషల్ స్టడీస్, మార్చి 28న కాంపోజిట్ కోర్సులు మొదటి లాంగ్వేజ్ పేపర్-2, మార్చి30న లాంగ్వేజ్ పేపర్-2 వోకేషనల్ కోర్సు పరీక్షలు జరుగుతాయి. పరీక్షలు ఉదయం 9.30గంటల నుంచి 12.45 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇప్పటికే పరీక్షల నిర్వహణకు అవసరమై సిబ్బంది.పరీక్షా కేంద్రాలు వంటి వాటిని ఏర్పాటు చేసామన్నారు. ఇక ఇంటర్ పరీక్షల విషయానికి ≫2



గురువారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి విజయసాయి రెడ్డి

# దొంగ ఓట్లు చేర్చుతున్న బాబు

### నాడు సేవామిత్ర, నేడు మై టిడిపి యాప్‌లతో మాల్ ప్రాక్టీస్

### సిఇసికి ఫిర్యాదు చేశాం: ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, డిసెంబరు 14, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకులు వి విజయసాయిరెడ్డి నాయకత్వంలో పార్టీ ఎంపీల బృందం ఢిల్లీలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి)ని కలిసింది. పీపుల్స్ రిప్రెజెంటేషన్ యాక్ట్‌ను ఉల్లంఘిస్తూ ఎన్నికల సంఘం డేటాను దుర్వినియోగం చేస్తూ తెలుగుదేశం పార్టీ మాల్‌ప్రాక్టిస్‌కు పాల్పడతున్న ఘటనలను వైఎస్సార్సీ ఎంపీలు సిఇసి దృష్టికి తీసుకెళ్లారు. సిఇసి భేటి అనంతరం ఎంపీ విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే .. ఓట్ల జాబితాల సమాచారంతో లబ్ది పొందాలనే తెలుగుదేశం పార్టీ ప్రయత్నాల్ని వైఎస్సార్సీ పసిగట్టింది.
మై పార్టీ డ్యాష్‌బోర్డు డాట్‌కామ్ పేరిట ఆ పార్టీ వెబ్‌సైట్ కుట్రల్ని సెక్షన్ 123(3) పీపుల్స్ రిప్రెజెంటేషన్ యాక్ట్‌ను ఉల్లఘిస్తున్న విషయానికి సంబంధించి ఎన్నికల కమిషన్‌ను గురువారం కలిశామని అన్నారు వైఎస్సార్సీ తరుపున మేము వినతిపత్రం అందించాం చంద్రబాబు హయాంలో జరిగిన దొంగ ఓట్ల మాల్‌ప్రాక్టీస్‌పై అనేక ≫2

## భద్రతా వైఫల్యంపై దద్దరిల్లిన పార్లమెంటు

### 15 మంది సభ్యుల సస్పెన్షన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** సభా కార్యక్రమాలకు విఘాతం కలిగిస్తున్నారన్న అభియోగాలపై లోక్‌సభలో 14 మంది ప్రతిపక్ష ఎంపిలను సస్పెండ్‌చేసారు. భద్రతాలోపాలు తలెత్తిన మరుసటిరోజే విపక్ష ఎంపిలు సస్పెన్షన్‌కు గురికావడం గమనార్హం. 15 మంది ఎంపిల్లో తొమ్మిది మంది కాంగ్రెస్‌నుంచి ఇద్దరు సిపిఎం, ఒకరు సిపిఐ మరోఇద్దరు డిఎంకె పార్టీకి చెందినవారు. కాంగ్రెస్ ఎంపిలు మాణికం ఠాగూర్, ఎండి జావేద్, వికె శ్రీకందన్, బెన్ని మెహనన్, డిఎంకె ఎంపిలు కణిమోజి, ఎస్ఆర్ పార్తీబన్, సిపిఎం ఎంపిలు పిఆర్ నటరాజన్, ఎస్ వెంకటేశన్, సిపిఐ ఎంపి కె సుబ్బరాయన్ వంటి వారు మొత్తంసస్పెండ్ అయినవారిలో ఉన్నారు. అంతకుముందు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి ఐదుగురు కాంగ్రెస్ ఎంపిలను సస్పెండ్ చేయాలన్న తీర్మానాన్ని ప్రతిపాదించారు. వారిలో టిఎన్‌పార్తిపన్, హిబి ఈడెన్, జోతిమణి, రమ్య హరిదాస్, దీన్ కురియకోస్‌లను సమావేశం ముగిసేంతవరకూ సస్పెండ్ చేయాలని ప్రతిపాదించారు. బి మెహతాబ్ చైర్మన్‌స్థానంలో ఉన్నారు. తదనంతరం లోక్‌సభ గురువారం 11గంటలకు వాయిదా వేసారు. ముందురోజు జరిగిన భద్రతా వైఫల్యంపై పార్లమెంటు ఉభయ సభల సమావేశాల్లో వాడివేడి విమర్శలు ≫2

## ఉమ్మడి ప్రకాశం వైఎస్సార్సీలో భగ్గుమన్న నిరసన జ్వాలలు

- మంత్రి సురేష్‌కు మద్దతుగా రాజీనామాల పర్వం
- అధిష్ఠానం పునరాలోచించాలని పార్టీ శ్రేణుల విజ్ఞప్తి
- అద్దంకిలో ఆత్మీయ సమ్మేళనం
- టిక్కెట్ నాదేనంటున్న బాచిన కృష్ణచైతన్య



ఎర్రగొండపాలెంలో రాజీనామా చేసిన వైఎస్సార్సీ నాయకులు

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ప్రకాశం అధికార వైఎస్సార్సీలో నిరసన జ్వాలలు భగ్గుమన్నాయి. అభ్యర్థుల మార్పు, టిక్కెట్ కేటాయించి ఇవ్వకపోవడం వంటి పరిణామాలతో ఆ నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు పార్టీ పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను కొండపి అభ్యర్థిత్వం ఖరారు చేస్తూ అధిష్టానం తీసుకున్న నిర్ణయం పట్ల నాయకులు, కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎనలేని కృషి చేస్తూ అన్ని రంగాల్లో వెనుకబడిన యర్రగొండపాలెం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడంలో మంత్రి సురేష్ సఫలీకృతులయ్యారు. 2009 ఎస్సీ నియోజకవర్గంగా ఏర్పడిన యర్రగొండపాలెం నుంచి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తొలిసారిగా పోటీ చేస్తే విజయం సాధించడం జరిగింది. ఆ తరువాత 2014లో జరిగిన ఎన్నికల్లో అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి సంతనూతలపాడులో పోటీ చేసి విజయం సాధించారు. అతి తక్కువ సమయంలోనే అక్కడికి వెళ్లిన మంత్రి సురేష్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని విజయం సాధించడంలో సఫలీకృతులయ్యారు.
అయితే 2014లో వై.పాలెంనుంచి పోటీచేసి విజయంసాధించిన డేవిడ్‌రాజు టిడిపిలో చేరడంతో తిరిగి నియోజకవర్గ సమన్వయకర్తగా సురేష్‌ను నియమించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకొచ్చిన సురేష్ 2019 ఎన్నికల్లో మూడో సారి యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి హ్యాట్రిక్ సాధించారు. వైకాపా అధికారంలోకి రావడంతో జగన్‌క్యాబినెట్‌లో మంత్రి సురేష్ స్థానం పొందారు. అన్ని రంగాల్లో వెనుకబడిన యర్రగొండపాలెం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించారు. అయితే నాయకులు, కార్యకర్తలు మంత్రి పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్న ఒక వైపు ప్రచారం, మరో వైపు ఐప్యాక్ నివేదికలు ఆధారంగా చూపి మంత్రి సురేష్‌ను కొండపి నియోజకవర్గ అభ్యర్థిత్వాన్ని ఖరారుచేస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే నియోజ ≫2

## టిక్కెట్లలో కొత్త విధానం ప్రజల అభిప్రాయం మేరకే కేటాయింపు

### 150 మంది అభ్యర్థులను మార్చినా వైఎస్సార్సీ గెలవదు: చంద్రబాబు



**అమరావతి, డిసెంబరు14, ప్రభాత వార్త ప్రతినిధి:** 2024లో జరిగే ఎన్నికలు 5కోట్ల మంది ప్రజలకు నియంత జగన్‌రెడ్డికి మధ్యజరుగుతున్న యుద్ధంఅని.. వీటిపైనే రాష్ట్ర భవిష్యత్ ఆధారపడి ఉందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీలు, వ్యక్తులుకాదు... రాష్ట్రం గెలవా లనిఅన్నారు. జగన్‌కు ఓటమిభయం పట్టు కుందని, అందుకే అభ్యర్థుల మార్పు చేస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లా డారు. వైఎస్సార్సీ 150 మంది అభ్యర్థులను మార్చినా గెలవదు అని అన్నారు. జగనన్‌ను ఇంటికి పంపించేందుకు ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇంత విఫలం అయిన సిఎం ఎవరూ లేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**రైతులను నిలువునా ముంచిన ప్రభుత్వం:**
మిచౌంగ్ తుఫాన్ రాష్ట్రాన్ని రైతాంగాన్ని కనీవినీ ఎరుగని విధంగా నష్టపరిచిందన్నారు. 15జిలాల్లో దాదాపు 22 లక్షల ఎకరాల్లో పంటనష్ట జరిగిందనితెలిపారు. తుఫాన్ వస్తుందని తెలిసీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారించిందన్నారు. ముందే స్పందించి తగిన శ్రద్ధ తీసుకుని ఉంటే చాలా వరకు నష్టాన్ని నివారించే అవకాశముండేదని, తుఫాన్లు, ఇతర ప్రకృతి విపత్తుల్ని నిలువరించలేంగానీ, నష్టాన్ని నివారించానికి ముందు జాగ్రత్తలు తీసుకోవచ్చ న్నారు. కానీ ఈప్రభుత్వం ఆవిధంగా పనిచేయటంలో ≫2





గురువారం వైఎస్సార్ సుజల ధార మంచినీటి పథకాన్ని స్విచ్ ఆన్‌చేసి ప్రారంభిస్తున్న సిఎం జగన్

# ‘ఉద్దానం’కు శాశ్వత పరిష్కారం

>> సెంటర్‌లో వచ్చే ఫిబ్రవరి నాటికి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ కూడా జరిగి దేశానికే తలమానికంగా నిలవాలని జగన్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. రీసెర్చ్ సెంటర్‌లో అన్ని విభాగాలతో పాటు డయాలసిస్ సెంటర్లు, ఆపరేషన్ థియేటర్లు మెరుగైన ప్రమాణాలతో ఏర్పాటు చేశామని, ఇక ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఆస్పత్రిలో375 మంది ప్రత్యేక వైద్య నిపుణులు, ఇతర సిబ్బంది కిడ్నీ వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలందిస్తారన్నారు. కిడ్నీ సంబంధిత వ్యాధులను గుర్తించేందుకు ఏడు మండలాల్లో స్క్రీనింగ్ చేయిస్తామని, 37 రకాల మందులను స్థానికంగా ఉన్న అన్ని పీహెచ్‌సీలతో పాటు రీసెర్చ్ సెంటర్‌లో కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. కిడ్నీ పేషెంట్ల పెన్షన్ కోసం చంద్రబాబు హయాంలో 74 లక్షలు కేటాయిస్తే వైఎస్సార్సీపీ హయాంలో 12.54 కోట్లు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. ఉద్దానం ప్రాంతంలో అసలీ సమస్య ఎందుకొచ్చింది అనే దానిపై వైఎస్సార్సీపీ ప్రభుత్వం కేంద్ర సంస్థ ఐసీఎంఆర్‌తో అధ్యయనం కూడా చేయించిందని తెలిపారు. ఏడు మండలాల్లోని 807 గ్రామాలకు సురక్షిత నీరు అందించే దిశగా వైఎస్సార్ సుజలధార ప్రారంభించామని పేర్కొన్నారు. టిడిపి హయాంలో ఈ సమస్యలను గుర్తించి ఎందుకు పరిష్కరించలేదో ఆలోచించాలని జగన్ ఈ సందర్భంగా సూచించారు. చంద్రబాబుకి పేదల ప్రాణాలంటే లెక్కలేదని విమర్శించారు. తన స్వంత నియోజకవర్గం కుప్పానికి కూడా నీళ్లివ్వలేదని ఎద్దేవా చేశారు. సొంతూరికే సాయపడని చంద్రబాబుకు ఉత్తరాంధ్రా మీద ఎందుకు ప్రేమ ఉంటుందని, ఉద్దానం మీద మమకారం ఎందుకుంటుందని ప్రశ్నించారు. పొత్తులు, ఎత్తులు, చిత్తులు, కుయుక్తుల మాత్రమే చంద్రబాబు ఎన్నికల పాలసీ అని జగన్ ఆక్షేపించారు. పద్నాలుగేళ్ల సీఎంగా చేసిన చంద్రబాబు తన వల్ల ప్రజలకు ఈ మేలు జరిగింది అని చెప్పుకోవడానికి ఒక్కటైనా ఉందా అని నిలదీశారు. విశాఖను పరిపాలనా రాజధానిగా చేస్తానని అంటుంటే ప్రతిపక్షంలో ఉంటూనే అడ్డుకుంటున్నారని, సీఎంగా తాను వచ్చి ఇక్కడే ఉంటానన్నా, అభివృద్ధి చేస్తానన్నా ఏడుస్తున్నారని విమర్శించారు. సిఎం ఏం చెయ్యాలి, రాజధాని ఎక్కడుండాలనేది పక్క రాష్ట్రం నాన్ లోకల్స్ నిర్ణయిస్తారా అని ప్రశ్నించారు. ఈ ఏడుపులన్నింటినీ మరో మూడు నెలలు భరించాలని, ఎన్నికలనే ఆయుధంతో ఈ క్యాన్సర్ గడ్డను శాశ్వతంగా తొలగించాలని జగన్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పెత్తందార్లుగా మారి రాష్ట్రాన్ని దోచుకోవాలని చూస్తున్న నాన్ లోకల్ పొలిటీషియన్లను ఎన్నికల తర్వాత శాశ్వతంగా తరిమికొట్టాలని సూచించారు. తెలంగాణలో చెల్లని బర్రెలక్కకు వచ్చిన ఓట్లు కూడా ప్యాకేజీ స్టార్ రాలేదని జగన్ అపహాస్యం చేశారు. పవన్ కళ్యాణ్‌ని ఒక ప్యాకేజీ స్టార్ గాను, మ్యారేజీ స్టార్ గాను అభివర్ణించారు. శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్, మంత్రులు విడదల రజని, బూడి ముత్యాల నాయుడు, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీలు నర్తు రామారావు, వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సంజయ్‌గాంధీ జయంతి సందర్భంగా గురువారం న్యూఢిల్లీలోని ఆయన స్మారకం వద్ద నివాళులర్పిస్తున్న మేనకాగాంధీ, వరుణ్ గాంధీ

# దొంగ ఓట్లు చేర్పుతున్న బాబు

>> ఎన్నికల కమిషన్‌తో సవివరంగా చర్చించారు. వన్ సిటిజన్ వన్ ఓట్ అనే మా పార్టీ సిద్ధాంతాన్ని తెలియపరిచాం ప్రధానంగా ఓటర్ల జాబితాలో కులాల వివరాలను సేకరణ, పొలిటికల్ పార్టీ ప్రయార్టీపై టిడిపి చేస్తున్న డేటా సేకరణను ఆధారాలతో సహా సిఇసికి చెప్పాం వాటన్నింటిపై కమిషన్ అధికారులు పాజిటివ్‌గా స్పందించారు. మైపార్టీ డ్యాష్‌బోర్డు డాట్‌కామ్‌తో మాల్ ప్రాక్టీస్ ఎన్నికల కమిషన్ డ్యాష్‌బోర్డులో ఉన్న డేటాను ఆధారంగా చేసుకుని తెలుగుదేశం పార్టీ రూపొందించిన మై పార్టీ డ్యాష్‌బోర్డ్ డాట్‌కామ్‌లో ఓటరు పేరు, ఊరు చిరునామా జెండర్ వయసు, కులంతోపాటు అతను సపోర్ట్ చేసే పొలిటికల్ పార్టీ, మొబైల్ నెంబర్ వంటి వివరాలున్నాయి. అంటే, రాజకీయ పార్టీల వారీగా ఓటర్లను వేరు చేయడమనేది చట్టవిరుద్ధ చర్యగా మేము ఎన్నికల కమిషన్ దృష్టికి తెచ్చాం. టీడీపీ సేకరించిన ఈ ఓటర్ డేటా మొత్తాన్ని అమెరికాలోని న్యూయార్క్‌లో ఒక సర్వర్ పాయింట్ వద్ద స్టోర్ చేస్తున్నారు. ఇప్పుడు మైపార్టీ డ్యాష్‌బోర్డ్ డాట్ కామ్ ద్వారా టిడిపి చేపట్టిన చట్ట విరుద్ధమైన కార్యక్రమంపై చర్యలు తీసుకోవాలని ప్రధాన ఎన్నికల సంఘాన్ని కోరుతున్నాం. టీడీపీ మ్యానిఫెస్టో డాట్‌కామ్‌తో మరో కుట్ర ఓటరు అంగీకారంతో సంబంధంలేకుండా ఓట్లను ఉంచాలా తొలగించాలా అనే నయాదారం కోసం టిడిపి మరో వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసుకుంది. మైపార్టీ డ్యాష్‌బోర్డ్ డాట్‌కామ్ ద్వారా సేకరించిన డేటా మొత్తం న్యూయార్క్ సర్వర్‌లో దాస్తుంటే టిడిపి మ్యానిఫెస్టో డాట్ వెబ్‌సైట్ డేటా మొత్తాన్ని లండన్‌లోని మరో సర్వర్‌లో స్టోర్ చేస్తూ ఉన్నారు. తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయిలో ఓటర్ల నుంచి చట్టవిరుద్ధంగా సమాచారాన్ని సేకరించడం ఆ పార్టీ మాల్‌ప్రాక్టీస్‌లో ఒక భాగమైతే 2024నుంచి రాబోయే ఐదేళ్లలో తెలుగుదేశం పార్టీ పథకాల ద్వారా ఓటరు ఎంత మేలు పొందుతాననేది లెక్కలేసి బాబు ష్యూరిటీ... భవిష్యత్తుకు గ్యారెంటీ అనే ప్రమాణపత్రంతో కూడిన కార్డుల్ని పంపిణీ చేస్తున్నారు.

**తెలంగాణలో ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరాలు**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయినందున ...అక్కడున్న ఏపీ సెటిలర్స్ రేపటి ఆంధ్రా ఎన్నికల్లో పాల్గొనేందుకు టిడిపి ప్రయత్నాలున్నాయి. అందులోభాగంగా ప్రత్యేకంగా తెలంగాణలో ఓటరు నమోదు శిబిరాలను ఏర్పాటు చేసి ఆన్‌లైన్‌లో ఓట్లను చేర్చడం జరుగుతున్నాయి తెలుగుదేశం పార్టీ అనుకూల సామాజిక వర్గ ఓటర్లను తెలంగాణ జాబితాలో తొలగించకుండానే ఏపీలోనికి ఓటు హక్కు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. చట్టవ్యతిరేక చర్యలను పాల్పడే వ్యక్తుల్ని ప్రోత్సహించారు. తెలుగుదేశం పార్టీ ఎలక్షన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ అయిన కోనేరు సురేష్ అనే వ్యక్తి డూప్లికేటింగ్ డబుల్ ఎంట్రీ నాన్ లోకల్ కింద ఏపీలో మొత్తం 10లక్షల ఓట్లు ఉన్నట్లు వాటిపై ఎంక్వైరీ చేయాలని గతంలో సిఇసికి ఫిర్యాదు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషన్ కమిషనర్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు అక్కడి నుంచి జిల్లా కలెక్టర్‌కు ఆ ఫిర్యాదుపై ఎంక్వైరీలు చేయాలని ఆదేశాలిచ్చాయి. అయితే సదరు ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్‌లు చాలా సమయాన్ని వెచ్చించి పరిశీలిస్తే ఫిర్యాదులో నిజం లేదనితేలింది దీనినిబట్టి కోనేరు సురేష్ అనే వ్యక్తి ఎన్నికల సంఘం సమయాన్ని ఎంతగా వృధా చేశాడో అర్థం చేసుకోవాలి దీనిపై వైఎస్సార్సీపీ తరపున మా తరుపున మా ఓట్లు ఒరిజినల్ బోగస్‌వా వెరిఫై చేయడని కోరగలరా? అని అడుగుతున్నాము.

# అభిప్రాయం మేరకే కేటాయింపు

>> విఫలమైందన్నారు. గోదావరిలో వరద ముందే ప్రారంభమై, పోలవరం ప్రాజెక్టుకు ముందుగానే నీళ్లు వస్తాయని, పైన ఉండే ప్రాజెక్టులన్నీ నిండాక, కృష్ణానదికి చివరిగా నీళ్లు వస్తాయన్నారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో రాష్ట్రంపై తుఫాన్లప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. ఇవన్నీ గమనించే పట్టిసీమ పూర్తిచేశామన్నారు. అలాంటి పట్టిసీమను ఈ సిఎం నాలుగేళ్లపాటు నిరుపయోగంగా మార్చారన్నారు. నేను పూర్తిచేశాననే ఉద్దేశ్యంతోనే నాలుగేళ్లు దాన్ని ఆపరేట్ చేయలేదన్నారు. విధిలేని పరిస్థితుల్లో ప్రజలు తంతారనే ఈ ఏడాది పట్టిసీమను ఆపరేట్ చేశారని తెలిపారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిందన్నారు. ఈ ప్రభుత్వం ఇరిగేషన్‌పై శీతకన్ను వేసిందన్నారు. తుఫాన్ కారణంగా 15 జిల్లాల్లో దాదాపు 22 లక్షల ఎకరాల్లో పంటలు మునిగిపోయాయన్నారు. మొత్తం రూ.3,711 కోట్ల నష్టం జరిగిందని నివేదకలు ఇస్తున్నారని, దాంట్లో రూ2,641 కోట్లు ఆర్అండ్‌బి రోడ్లకు, రూ.703 కోట్ల పంటనష్ట జరిగిందని చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ సిఎంకు కరువు, తుఫాన్లు వస్తే ఏం చేయాలో తెలియదని అన్నారు. రైతులకు పంటల బీమా అనేది చాలా ముఖ్యమని,కానీ ఈ ప్రభుత్వం నాలుగేళ్లుగా పంటలబీమా సొమ్ముకట్టలేదన్నారు. ఎపిలోజరిగిన నష్టాన్ని గుర్తించి జాతీయవిపత్తుగా పరిగణించి ఆదుకోవాలని పార్లమెంట్‌లో మా పార్టీ ఎంపిలు కోరారని, 22 మంది వైఎస్సార్సీ ఎంపిలు ఏం పైరవీలు చేసుకుంటున్నారో వాళ్లకే తెలియదన్నారు. రైతులు వీటన్నింటినీ గుర్తించాలన్నారు. ఈ సిఎంకు ఓటమి భయంపట్టుకుందని, మొన్నటివరకు 175కు 175 స్థానాలు గెలుస్తామన్నారని, ఇపుడు ఏకంగా ఒకేసారి 11మందిని మార్చారన్నారు. రాజకీయ నాయకుల్ని ట్రాన్స్‌ఫర్ చేయటం ఇక్కడే చూస్తున్నామన్నారు. నాలుగున్నరేళ్లుగా వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు ఆంబోతుల్లా వ్యవహరించారని, ఏం అనుకుంటే అది చేశారన్నారు. ఇపుడు ప్రజలు తిరగబడతారని వారిని ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారన్నారు.. బిసిలు, దళితుల్లే ఎక్కువగా ట్రాన్స్‌ఫర్ చేశారన్నారు. 11 మందిలో 5గురు దళితులు, ముగ్గురు బిసిలే అన్నారు. అయిదుగురు దళితుల్లో ముగ్గురు మంత్రులే అని అన్నారు. 150 మందిని మార్చిన ఆయనగెలవడని అన్నారు. ప్రజలను అన్నీ గమనించాలని కోరుతున్నానని అన్నారు.

**అందరి అభిప్రాయాలు తీసుకునే అభ్యర్థుల ఎంపిక:**

రానున్న ఎన్నికలకు సంబంధించి ప్రజలందరి అభిప్రాయాలు తీసుకుంటామని, సరైన అభ్యర్థుల్ని ఎంపిక చేస్తానని చంద్రబాబు తెలిపారు. అఖరికి కుప్పంలో కూడ ప్రజాభిప్రాయ సేకరణ చేస్తానన్నారు. అయితే అధికారపార్టీవాళ్ల ఎంపిక అంతా తాడేపల్లి ప్యాలెస్‌లోనే జరుగుతుందన్నారు. మా ఎంపిక అంతా ప్రజా మోదంతో జరుగుతుందని అన్నారు.

నూతన విధానంతో నాకు తప్ప, ఎవరికీ తెలియకుండా అభ్యర్థుల చరిత్రను తెలుసుకుని ఎంపిక చేస్తానన్నారు. ఈసారి వేరే ప్రభుత్వం రాకపోతే తాము రాష్ట్రాన్ని వదిలేస్తాని చాలామంది బహిరంగంగానే చెబుతున్నారని అన్నారు. ప్రజాబలాన్ని సమకూర్చాలిసన బాధ్యత ఈరాష్ట్రంలో పుట్టిన ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవటంకోసం ప్రజలుకూడా తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.

# దద్దరిల్లిన పార్లమెంటు

>> తలెత్తాయి. సందర్శకుల గ్యాలరీనుంచి ఇద్దరు ఆగంతకులు సభలోకి దూకి గ్యాస్ క్యాన్‌లను విసిరి గందరగోళం సృష్టించారు. ఆసమయంలో ప్రధాని పార్లమెంటులోలేరు. బిజెపి రెండురాష్ట్రాల ముఖ్యమంత్రుల ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్నారు. ఈసంఘటనపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తంచేసాయి. బిజెపి ఎంపి ప్రతాప్‌సింహా వైఖరిపై దర్యాప్తు జరిపించాలని, సందర్శకుల పాస్‌లను ఆయన కార్యాలయంనుంచే చొరబాటుదారులకు జారీ అయ్యాయని, సింహా కార్యాలయంనుంచి విజ్ఞప్తి వచ్చినందువల్లనే పాస్‌లు ఇచ్చారని ఆరోపించారు. పాతపార్లమెటు భవనంపై ఉగ్రదాడి జరిగిన 22 ఏళ్లు కావడం సరిగ్గా ఇదేరోజున పార్లమెంటుపై లష్కరే తాయిబా, జైషేముహ్మద్‌లు ఉగ్రదాడికి పూనుకోవడం జరిగాయి.ఆరోజు దాడిలో తొమ్మిది మంది చనిపోయారు. వారిలో ఎనిమిది మంది సెక్యూరిటీ సిబ్బందే ఉన్నారు. మళ్లీ తిరిగి అదేరోజు లోక్‌సభలోకి ఆగంతకులు ప్రవేశించడంకూడా పలు అనుమానాలకు తావిచ్చింది.

**రాజ్యసభ టిఎంసి ఎంపి డెరెక్ సస్పెన్షన్**

రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్‌ను శీతాకాల సమావేశాలుముగిసేంతవరకూ సస్పెండ్‌చేస్తున్నట్లు సభాపతి జగదీప్‌ధన్‌కడ్ ప్రకటించారు. సభాకార్యక్రమాలకు విఘాతం కలిగించారని, సభా సాంప్రదాయాలు ఉల్లంఘించినందుకుగాను ఆయన్ను సస్పెండ్‌చేస్తున్నట్లు ప్రకటించారు. ఛైర్మన్ మార్గదర్శకాలు కూడా పాటించడంలేదని సభా నాయకుడు పియూష్‌గోయల్ ఆయన్ను సస్పెండ్‌చేయాలని ప్రతిపాదనను తెచ్చారు. మూజువాణి ఓటుతో ఆమోదించిన ఛైరనమన్ ఒబ్రెయిన్‌ను శీతకాలసమావేశాలు ముగిసేంతవరకూ ససెనపండ్‌చేస్తున్నట్లుప్రకటించారు. దీనితో పార్లమెంటు ఆవరణలో ఒబ్రెయిన్ ప్లకార్డు చేతబట్టి మౌన ప్రదర్శన చేసారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:14/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 127243
2nd Prize Rs.7000/- 06056
3rd Prize Rs.3500/-
10019 42792 64191 64626 65173
71661 82624 87419 89709 99723
4th Prize Rs.200/-
0238 0639 0689 2744 3124 4068 7573
7726 8659 9502
5th Prize Rs.100/-
2427 2500 3554 4746 4899 7807 8471
8510 8749 9773
6th Prize Rs.50/-
0060 1523 3659 4689 5958 7666 9360
0102 1726 3757 4714 5968 7832 9453
0223 2078 3867 4822 6049 7942 9488
0330 2105 3926 4852 6278 7979 9614
0428 2196 4082 4859 6467 8038 9759
0569 2337 4100 4891 6497 8419 9844
0790 2477 4194 4897 6574 8525 9852
0945 2669 4289 5104 6592 8567 9867
0998 2711 4334 5294 6987 8661 9923
1251 3023 4345 5476 7020 8903 9927
1281 3249 4346 5480 7112 9017
1283 3282 4363 5709 7499 9027
1290 3301 4379 5736 7535 9034
1338 3326 4486 5823 7542 9035
1366 3578 4629 5941 7652 9139

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 331826
2nd Prize Rs.7000/- 91752
3rd Prize Rs.3500/-
03151 12149 28309 30119 61114
65380 77429 80952 83183 87267
4th Prize Rs.200/-
2744 3574 4120 6042 6989 7395 8056
8100 8581 8780
5th Prize Rs.100/-
0716 1818 3253 3643 3676 4522 4808
7705 8318 9446
6th Prize Rs.50/-
0162 1486 2965 3991 4974 6159 8062
0205 1498 3083 4104 5189 6405 8334
0279 1507 3186 4206 5206 6451 8475
0377 1647 3281 4210 5230 6509 8770
0451 1796 3401 4322 5344 6663 8917
0548 1821 3454 4373 5440 6689 8929
0647 1917 3478 4419 5601 6752 9217
0678 1958 3484 4455 5669 6806 9395
0729 1960 3635 4502 5774 6924 9518
0922 2093 3660 4584 5824 7565 9569
1054 2255 3670 4620 5852 7569
1232 2472 3681 4732 5894 7719
1316 2776 3691 4760 6065 7799
1336 2792 3710 4805 6118 8010
1445 2933 3869 4964 6153 8041

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:14/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 984699
2nd Prize Rs.7000/- 24362
3rd Prize Rs.3500/-
05637 09589 26563 27670 29193
35052 52910 87636 94043 94580
4th Prize Rs.200/-
0857 2108 2222 4912 5695 6341 6746
8270 9108 9812
5th Prize Rs.100/-
1383 3202 5507 6753 6866 7235 8425
8695 9090 9438
6th Prize Rs.50/-
0074 1200 3193 4607 6057 7635 9234
0087 1791 3308 4665 6155 7755 9325
0160 2118 3403 4746 6226 7838 9386
0232 2148 3429 4793 6435 8101 9444
0281 2197 3634 4830 6452 8323 9468
0349 2247 3699 4902 6509 8357 9590
0398 2282 3715 4993 6636 8464 9593
0446 2412 3724 5344 6776 8556 9848
0470 2643 3838 5423 6794 8918 9852
0480 2653 3842 5468 6795 8956 9865
0573 2725 3936 5596 6816 8960
0632 2749 3950 5611 6871 9060
0726 2831 3973 5734 6963 9077
0807 2986 4204 5800 7096 9115
0956 3056 4463 5803 7455 9206

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 265994
2nd Prize Rs.7000/- 76307
3rd Prize Rs.3500/-
07318 11025 18456 48877 51193
52357 57277 59614 80091 89283
4th Prize Rs.200/-
1078 1439 1737 4279 4918 7198 8138
8731 9297 9534
5th Prize Rs.100/-
0390 0888 1496 2355 3457 5475 5529
6762 7288 9386
6th Prize Rs.50/-
0053 1977 2907 4380 6330 7193 8737
0068 2027 2967 4456 6385 7307 8933
0188 2159 3000 4771 6449 7696 8993
0272 2309 3108 5196 6484 7740 9142
0411 2406 3260 5326 6509 7742 9150
0461 2439 3270 5344 6523 7915 9235
0515 2456 3367 5381 6525 7982 9441
0776 2457 3417 5445 6530 8038 9606
0872 2538 3456 5669 6606 8074 9624
1269 2582 3466 5784 6647 8298 9931
1449 2586 3894 5801 6674 8388
1481 2689 3895 5805 6864 8443
1550 2773 3980 5887 6881 8497
1564 2858 4097 6210 6933 8554
1644 2886 4300 6266 7106 8639

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:14/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 457153
2nd Prize Rs.7000/- 70614
3rd Prize Rs.3500/-
03296 08347 12556 15374 24229
49357 59648 72012 72565 87560
4th Prize Rs.200/-
0174 1502 2002 6731 7484 7547 8127
8167 8376 8436
5th Prize Rs.100/-
1006 1521 2479 3506 3827 5080 6866
7241 8905 9436
6th Prize Rs.50/-
0065 1471 3349 4731 6061 6996 8205
0472 1725 3361 4849 6178 7154 8248
0514 1867 3461 5141 6260 7215 8396
0516 1868 3645 5280 6388 7229 8697
0538 1903 3695 5311 6403 7288 8931
0720 2016 3748 5385 6457 7493 9220
0730 2216 3857 5413 6497 7518 9540
0737 2297 3885 5418 6567 7556 9686
0794 2428 4048 5448 6772 7604 9872
1056 2516 4283 5516 6841 7610 9896
1061 2520 4284 5767 6863 7704
1093 2711 4428 5869 6900 7865
1209 2835 4461 5877 6906 7891
1384 3099 4515 5949 6977 8122
1455 3178 4617 6050 6987 8136

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 742159
2nd Prize Rs.7000/- 24339
3rd Prize Rs.3500/-
07718 18993 30550 36480 65121
69750 73555 81503 81946 83323
4th Prize Rs.200/-
0136 0196 0336 3031 3976 4710 5166
6653 7406 9577
5th Prize Rs.100/-
1220 1487 1726 3883 4366 5306 5730
8342 8345 9643
6th Prize Rs.50/-
0132 1214 2079 3734 5458 6700 7861
0195 1306 2094 3933 5556 6738 7890
0450 1314 2368 3954 5691 6814 8721
0496 1357 2665 4075 5708 6821 9040
0521 1362 2737 4440 5813 6907 9068
0737 1394 2798 4492 5859 7017 9106
0803 1545 3265 4579 5940 7141 9167
0871 1573 3283 4756 6083 7186 9751
0910 1737 3298 4935 6119 7211 9888
1001 1744 3386 4940 6244 7401 9990
1019 1803 3458 5032 6361 7574
1036 1843 3522 5138 6455 7583
1118 1917 3721 5197 6510 7592
1173 1980 3729 5259 6599 7722
1177 2060 3733 5419 6609 7788

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:14/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 598225
2nd Prize Rs.7000/- 15646
3rd Prize Rs.3500/-
42850 58124 64568 71901 72855
77237 86475 94669 95153 97137
4th Prize Rs.200/-
1024 1118 1217 2006 2780 3325 4816
8932 9146 9440
5th Prize Rs.100/-
1207 1505 2831 4445 6005 6829 7175
8876 9064 9358
6th Prize Rs.50/-
0068 1447 3783 4486 6494 8056 8809
0091 1611 3870 4626 6516 8154 8867
0232 1976 3906 4766 6522 8197 8905
0317 2044 4018 5189 6689 8210 9025
0499 2252 4107 5204 6714 8277 9057
0567 2294 4185 5299 7034 8297 9560
0595 2306 4199 5316 7166 8345 9661
0634 2433 4202 5577 7363 8366 9664
0636 2551 4204 5780 7425 8380 9695
0752 2673 4256 5806 7511 8415 9777
0788 2786 4260 5807 7656 8428
0953 2832 4284 6015 7674 8479
0981 2973 4293 6049 7857 8513
1021 3006 4369 6339 7950 8567
1360 3489 4475 6351 8014 8600

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 697249
2nd Prize Rs.7000/- 78933
3rd Prize Rs.3500/-
05145 15663 24591 31324 35374
41596 45495 57500 67435 70866
4th Prize Rs.200/-
0074 0311 2966 3559 5815 6055 7031
9063 9307 9546
5th Prize Rs.100/-
0055 0681 2462 2508 4411 4592 6434
6883 7531 9599
6th Prize Rs.50/-
0047 2034 3399 5549 6495 7684 9031
0177 2229 3627 5689 6553 7718 9112
0253 2251 3749 5834 6608 7750 9118
0440 2356 3917 5862 6681 7973 9211
0446 2397 4347 5893 6702 8036 9268
0549 2464 4511 5902 6759 8056 9373
0619 2605 4532 5965 6806 8115 9382
0668 2819 4677 5995 6916 8139 9486
0744 2938 4682 6025 7180 8361 9758
0782 2973 4736 6029 7324 8507 9848
0895 3058 4753 6073 7399 8526
1021 3177 4897 6229 7408 8670
1516 3185 4981 6257 7409 8703
1771 3325 5005 6259 7535 8720
1810 3389 5167 6261 7538 8789

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:14/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 877865
2nd Prize Rs.7000/- 74204
3rd Prize Rs.3500/-
12573 16194 16293 22499 33648
41083 49500 76287 79169 85300
4th Prize Rs.200/-
0031 1118 2560 4415 4637 6037 6229
8418 9227 9535
5th Prize Rs.100/-
0629 1296 1710 2052 3001 3393 6418
7923 8345 9705
6th Prize Rs.50/-
0149 1201 3241 4708 6144 7971 9101
0203 1275 3281 4741 6250 8000 9153
0232 1315 3395 4844 6347 8216 9283
0273 1527 3437 4860 6365 8248 9446
0571 1671 3456 4938 6429 8377 9738
0621 1780 3630 5171 6568 8408 9741
0645 1921 3928 5254 6600 8415 9759
0683 2070 4028 5257 6818 8416 9800
0737 2158 4106 5350 6994 8434 9908
0746 2521 4107 5545 7047 8469 9942
0769 2608 4217 5568 7059 8596
0811 2675 4337 5615 7188 8841
0817 2688 4376 5678 7257 8856
0925 2791 4581 5681 7760 8885
1062 2940 4674 5875 7900 9085

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 168987
2nd Prize Rs.7000/- 53953
3rd Prize Rs.3500/-
04228 15157 15181 39484 42062
55565 62293 78568 82284 83883
4th Prize Rs.200/-
1568 2808 4615 4851 5152 5596 6605
7759 9637 9839
5th Prize Rs.100/-
0209 1609 2014 2822 2897 3965 4411
4662 9231 9802
6th Prize Rs.50/-
0269 1306 2433 4853 5842 7403 9146
0310 1335 2626 4855 6206 7544 9311
0448 1407 2640 4879 6225 7570 9321
0527 1427 2641 4886 6237 7589 9403
0533 1449 2645 4935 6238 7855 9523
0644 1629 2874 4946 6276 7858 9636
0673 1828 3209 5135 6277 8177 9831
0692 1833 3324 5246 6284 8243 9845
0702 1872 3465 5459 6485 8500 9889
0795 1934 3565 5481 6628 8509 9902
0833 1936 4011 5486 6640 8589
0912 2023 4209 5617 6847 8771
1071 2041 4500 5690 6931 8839
1153 2135 4704 5818 6933 8952
1180 2187 4720 5827 7357 8960

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:14/12/23

SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 843146
2nd Prize Rs.7000/- 65491
3rd Prize Rs.3500/-
19489 21533 32207 32832 43979
54810 76231 76634 87109 98492
4th Prize Rs.200/-
1398 2402 2904 5209 6101 6144 6845
7797 8432 9316
5th Prize Rs.100/-
0364 0955 1219 1222 1441 3344 3739
4407 4532 9262
6th Prize Rs.50/-
0054 1664 3296 4421 6216 7432 8876
0305 1699 3330 4551 6358 7462 8972
0625 1821 3480 5109 6476 7657 9023
0719 1870 3490 5156 6532 7699 9034
1088 1894 3540 5241 6576 7789 9261
1142 2016 3541 5354 6635 7968 9280
1148 2203 3555 5413 6660 8251 9556
1199 2209 3673 5439 6707 8252 9618
1293 2291 3680 5476 6715 8309 9715
1302 2371 3706 5485 6852 8610 9985
1445 2507 3727 5680 6932 8632
1527 2642 3865 6045 7325 8694
1554 3096 4128 6048 7334 8747
1585 3104 4198 6139 7338 8754
1614 3285 4368 6171 7423 8799

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 929932
2nd Prize Rs.7000/- 75609
3rd Prize Rs.3500/-
18433 29393 31529 42477 53233
64722 75921 86303 86757 97621
4th Prize Rs.200/-
2092 2559 2819 3052 4625 4975 6276
6752 8931 9546
5th Prize Rs.100/-
0435 0790 1213 1749 2577 3975 4996
7361 7493 8350
6th Prize Rs.50/-
0292 1589 3418 5243 6799 7997 9164
0586 1824 3478 5345 6933 8040 9176
0761 2058 3678 5482 7023 8079 9303
0786 2164 3703 5772 7210 8170 9569
0906 2415 3788 5784 7391 8212 9618
0967 2535 3987 5850 7420 8332 9640
1114 2643 4005 5858 7438 8376 9783
1162 2699 4009 6108 7618 8387 9868
1176 2848 4177 6251 7728 8389 9908
1214 2862 4197 6330 7746 8452 9926
1409 2900 4237 6332 7747 8588
1507 2947 4252 6501 7790 8602
1539 3054 4608 6601 7794 8932
1546 3105 5049 6685 7804 8982
1569 3412 5171 6784 7979 9040

## ఐఆర్ఆర్ కేసు
## చంద్రబాబు బెయిలు పిటిషన్
# విచారణ 18కి వాయిదా

**విజయవాడ, డిసెంబరు14, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఇన్నర్ రింగ్‌కేసులో విపక్షనేత చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సిఐడి పక్షాన అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ వాదనలు ఈరోజు పూర్తయ్యాయి చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వాదనలు విన్పించారు. వాదనలు ఇంకా పూర్తికాకపోవడంతో ఆర్గుమెంట్స్ కొనసాగింపుకు విచారణను సోమవారాని హైకోర్టు వాయిదావేసింది మాజీ సిఎం చంద్రబాబు, ఆయన మంత్రి వర్గంలో పురపాలక శాఖా మంత్రిగా పనిచేసిన పి,నారాయణ వ్యక్తిగత ప్రయోజనాల కోసం అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో అక్రమాలకు పాల్పడ్డారని ఏపీ సిఐడి ఆరోపిస్తుంది.ఈ కేసులో చంద్రబాబు వ్యాపారవేత్త లింగమనేని రమేష్‌కు ప్రయోజనం కలిగించారని ఆరోపణ.

మాజీ మంత్రి నారాయణ తన బంధువుల పేరిట ఆస్తులు పొందారన్నది సీఐడీ అబియోగం.ఈ కేసులో చంద్రబాబు ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై నిన్న హైకోర్టు విచారణ జరిపింది. సీఐడీ తరపు న్యాయవాది ఈ కేసులో వాదనలు విన్పించేందుకు కొంత వ్యవధిని కోరారు.దాంతో న్యాయమూర్తి కేసు విచారణను నేటికి వాయిదా వేసారు. నేడు సిఐడి వాదనలను విన్పించింది.ఇంకా వాదనలు కొనసాగే అవకాశం ఉండటంతో హైకోర్టు విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది.

# 18 నుంచి టెన్త్ పరీక్షలు

>> వస్తే మార్చి 1 నుంచి 15 వరకు వీటిని నిర్వహిస్తారు.ఇంటర్ ప్రాక్టీకల్స్ ఫిబ్రవరి 5 నుంచి 25 వరకు జరుగుతాయన్నారు. థియరీ పరీక్షలు వచ్చేసి మార్చి 1 నుంచి 15 వరకు జరుగుతాయన్నారు.ఈ ఏడాది 16 లక్షల మంది టెన్త్, ఇంటరీకకు పరీక్షలు రాస్తుంటే అందులో 10లక్షల మంది ఇంటర్ విద్యార్థులన్నారు.ఇంటర్ పరీక్షలు మొదటి ఏడాది,రెండవ ఏడాది పరీక్షలు అల్టర్‌నేట్ డేస్‌లో జరుగుతాయని తెలిపారు.ఫస్ట్ ఈయర్ ఇంటర్ పరీక్షలు గమనిస్తే సెకెండ్ ల్యాంగేజీ మార్చి1న. ఇంగిష్-1పేపర్ 4వ తేది, 6వ తేదిన గణితం -10పేపరు-1ఏ,బోటాని-1,సివిక్స్-1 పేపరు,9వతేదిన గణితం-1బి.జూవాలాజీ పేపర్-1. చరిత్ర పేపరు-1 పరీక్షలు జరుగుతాయి. 12వ తేదిన ఫిజిక్స్ పేపరు-1, ఎకనామిక్ పేపరు-1 పరీక్షలు నిర్వహించారు.14వ తేదిన కెమిస్ట్రీ పేపరు-1, కామర్స్ పేపరు-1, సోషియాలాజీ పేపరు-1,ఫైనార్ట్స్,మ్యూజిక్ పేపరు-1 పరీక్షలు జరుగుతాయి. 16వ తేదిన పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-1,లాజిక్ పేపరు-1.బ్రిడ్జి కోర్సు గణితం పేపరు-1 పరీక్షలు,19వ తేదిన మెడరన్ ల్యాంగేజీ.జియోగ్రఫీ పేపరు-1 జరుగుంది.ఇంటర్ సెకండియర్‌లో మార్చి2న పార్ట్-11 సెకండ్ ల్యాంగేజీ పేపరు-2 పరీక్ష జరుగుతుంది. మార్చి5న ఇంగ్లీష్ పేపర్-11 పరీక్ష 7వ తేది మార్చిన గణితం 11ఏ,బోటనీ పేపరు-11, సివిక్స్ పేపరు-11,మార్చి11న మ్యాథ్స్-11బి. జూవాలజీ-11,చరిత్ర పేపర్-11,మార్చి13వ తేదిన ఫిజిక్స్-11,ఎకానమిక్స్ పేపరు-11, మార్చి15వ తేదిన కెమిస్ట్రీ పేపరు-11, కామర్స్ పేపరు-11, సోషియాలాజీ-11,ఫైనార్ట్స్ 18వ తేదిన పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపరు-11, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ పేపర్లు మార్చి 20వ తేదిన మోడరన్ లాంగ్వేజీ పేపరు-2,జియోగ్రఫీ-11 పరీక్షలు జరుగుతాయి.

# భగ్గుమన్న నిరసన జ్వాలలు

>> కవర్గ కార్యకర్తలు, నాయకులు అభిప్రాయం తీసుకోకుండా మంత్రి సురేష్‌ను మార్పు చేయడం పట్ల జీర్ణించుకోలేని నాయకులు, కార్యకర్తలు పార్టీకి రాజీనామ చేశారు. నియోజకవర్గంలోని మండల పార్టీ కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ విభాగాల నాయకులు తమ రాజీనామాల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. అధిష్టానం తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని పునరాలోచించాల్సిందేనని పార్టీ శ్రేణులు అల్టిమేటం జారీ చేస్తున్నారు.

పార్టీ విధేయుడిగా, నమ్మకస్తుడిగా గుర్తింపు పొందిన సురేష్‌కు అన్యాయం చేస్తే చూస్తు ఊరుకోమని కార్యకర్తలు, నాయకులు ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు నివేదికలు ఆధారంగా సురేష్ పట్ల తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించి యర్రగొండపాలెంలోనే పోటీ చేయిస్తే భారీ మెజార్టీతో గెలిపిస్తామని గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో రాజీనామాలు చేసిన పలువురు నాయకులు, కార్యకర్తలు స్పష్టం చేశారు. కాగా అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త బాచిన కృష్ణచైతన్య గురువారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. అద్దంకి అభ్యర్థిత్వం డాక్టర్ అనిమిరెడ్డికి ఖరారు చేస్తూ వైఎస్సార్సీ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం జరిగింది. కృష్ణచైతన్యతో పార్టీ అధిష్టానం చర్చించిన తరువాతనే అనిమిరెడ్డి నియామకం జరిగిందని, తీరా పార్టీ ప్రకటించిన తరువాత ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి టిక్కెట్ నాదేనంటూ కృష్ణచైతన్య స్పష్టం చేశారు. కుట్రలో భాగంగానే తనకు అన్యాయం జరిగిందంటూ కృష్ణచైతన్య చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

ఏదీ ఏమైనా ఉమ్మడి ప్రకాశం వైకాపాలో భగ్గుమన్న నిరసనలను అధిష్టానం చల్లార్చే ప్రయత్నం చేయకపోతే పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు. అటు యర్రగొండపాలెం, ఇటు అద్దంకిలో నెలకొన్న ఈ పరిణామాల పట్ల వైకాపా అధిష్టానం ఏ నిర్ణయ తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 15-12-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
తదియ రా.10.30, పూర్వాషాఢ ఉ.8.10,
వ.మ.3.35-5.04, దు.ఉ.8.42-9.26,
2) మ.12.24-1.09
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ పలుకుబడి ప్రజాసంబంధాలు లాభిస్తాయి. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**వృషభం :** నూతన పెట్టుబడులకు నేడు మీకు తగిన సహాయం అందుతుంది. కీళ్ళ నొప్పులుబాధిస్తాయి.

**మిథునం :** వృత్తి పరంగా మీరు అనుసరించే రహస్య వ్యూహం విజయవంతమవు తుంది.

**కర్కాటకం :** విదేశీ వస్తువులు అమితంగా ఆకర్షిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు అనుకూలం.

**సింహం :** పారిశ్రామిక పెట్టుబడులపై దృష్టిని సారిస్తారు. గోప్యంగా వ్యవహరిస్తారు.

**కన్య :** సంతానాన్ని క్రమశిక్షణలో ఉంచడానికి తగు ప్రయత్నాలను సాగిస్తారు. అధికంగా శ్రమిస్తారు.

**తుల :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో అధిక శ్రమ వత్తిడి కలిగి ఉంటారు. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

**వృశ్చికం :** వ్యాపార విస్తరణ కార్యక్రమాలపై దృష్టిని సారిస్తారు. వాహన యోగ సూచన.

**ధనుస్సు :** జీవిత భాగస్వామితో సంప్రదింపులు జరిపేటప్పుడు సంయమనం పాటించండి.

**మకరం :** స్థిరాస్తికి సంబంధించిన వివాదాలలో స్పష్టత ఏర్పడుతుంది. అహంభావ ధోరణిని కనబరుస్తారు.

**కుంభం :** వివాదాలలోకి మిమ్మల్ని లాగే ప్రయత్నాలు మీ శత్రువర్గం చేయడం జరుగుతుంది.

**మీనం :** తొందరపాటు తనం వల్ల ఒక సందర్భంలో తాత్కాలికంగా ఇబ్బందిపడతారు. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పార్లమెంట్‌కు రక్షణ కల్పించకలేకపోతే దేశ సరిహద్దుకు భద్రత ప్రశ్నార్థకమే?!



## భద్రతా వైఫల్యంతోనే పొగబాంబులతో చొరబాటు

## అంగన్‌వాడీల జీవితాలతో ఆటలాడొద్దు

## తిరుపతిలో పిసిసి మీడియాచైర్మన్ తులసిరెడ్డి

**తిరుపతి,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రాజధానిలో ఉన్న పార్లమెంట్ భవనానికి ఐదంచల రక్షణ కల్పించాల్సిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం దేనికి నిదర్శమని, సమావేశాలు జరుగుతున్న సమయంలోనే పార్లమెంట్‌కు రక్షణ కల్పించలేని వాళ్ళు దేశ సరిహద్దు భద్రత ఏ మేరకు పర్యవేక్షణ ఉందనేది ప్రశ్నార్థకమని కాంగ్రెస్ పార్టీ పిసిసి మీడియా కమిటీ ఛైర్మన్ ఎన్.తులసీరెడ్డి విమర్శించారు. ముందుగానే ఉగ్రవాదులు హెచ్చరికలు చేసినా డిసెంబర్ 13న బిజెపి ప్రభుత్వం నామమాత్రంగా భద్రత వ్యవస్థను ఏర్పాటుచేయడం దారుణ మన్నారు. పార్లమెంట్‌పై దాడి తీవ్ర భద్రత వైఫల్యమేనని ఆయన పేర్కొన్నారు. గురువారం ఉదయం తిరుపతికి వచ్చిన మాజీ రాజ్యసభ సభ్యుడు, పిసిసి మీడియా ఇన్‌ఛార్జి తులసీరెడ్డి మీడియాప్రతినిధులతో మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంట్ అత్యంత కీలకమని, ఆ భవనానికి రక్షణకల్పించలేని దౌర్భాగ్యంలో బిజెపి ప్రభుత్వం ఉందని విరుచుకుపడ్డారు. తీవ్రవాదులు పొగబాంబులకు బదులు నిజమైన బాంబులు తీసుకువచ్చి ఉంటే గుర్తించలేని పరిస్థితి ఉండటం ఆందోళనకరమన్నారు. గతంలో 2001లో డిసెంబర్ 13న ఇలాంటి ఘటనే జరిగిందని, లక్సరే తొయిబా జైసే ఉగ్రవాదులు అప్పట్లో 9మంది చనిపోయారన్నారు. 301మంది భద్రత సిబ్బంది ఉండాలని, అయితే 176మందితోనే భద్రత విధులు నిర్వహించడంలో ఆంతర్యమే మిటన్నారు. డిసెంబర్ 13వతేదీ లేదా ఆ లోపే పార్లమెంట్‌పై దాడిచేస్తామని ఉగ్రవాది గురు బటవంత్‌సింగ్ వీడియో విడుదల చేసినా భద్రతలో వైఫ్యలమెందుకన్నారు. బిజెపి ఎంపి జారీచేసిన పాసుతోనే భద్రత వ్యవస్థను దాటుకుని లోపలకు ఎలా వచ్చారని,పొగబాంబులు ఎలా ఉపయోగించారనేది కూలంకుషంగా దర్యాప్తు చేపట్టాలన్నారు. ఉగ్రవాదులను గుర్తించిన కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వెల్లడించాలని తులసీరెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగున్నరేళ్ళ వైసిపి ప్రభుత్వం అంగన్‌వాడీలపట్ల నిరంకుశ ధోరణితో వ్యవహరి స్తోందని, వారి జీవితాలతో ఆడుకుంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతిలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు చేస్తున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ నేత తులసీరెడ్డి పాల్గొని మద్దతు తెలిపారు. కాంగ్రెస్‌నాయకులు నవీన్ కుమార్‌రెడ్డి, ప్రమీలమ్మ, సోమశేఖర్‌రెడ్డి, వెంకట నరసింహులు, దూది రమేష్, రామచంద్రారెడ్డి, అనిల్ తదితరులు పాల్గొని అంగన్‌వాడీల సమస్య లపై ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని అన్నారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయులు,ఆయాలు పడుతున్న శ్రమకు వేతనాలు చెల్లించకుండా వాళ్ళకంట కన్నీరు పెట్టించడం రాష్ట్రప్రభుత్వానికి మంచిదికాదని హెచ్చరించారు. సిఎం జగన్ వ్యవహారం వినాశకాలే విపరీతబుద్ధి అనే రీతిలో మారిందని, తెలంగాణా రాష్ట్రంలో అహంకార పూరిత పాలనకు ప్రజలు ఏవిధంగా చరమగీతం పాడారో ఆంధ్రప్రదేశ్‌లోనూ అన్ని వర్గాల ప్రజలు మూడు నెలల్లో వైసిపిని సాగనంపుతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.




ఇంధన పొదుపులో జాతీయ అవార్డు-2023ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా స్వీకరిస్తున్న ఎపి ప్రభుత్వ ప్రత్యేక ప్రధానకార్యదర్శి విజయానంద్

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇంధన పొదుపులో జాతీయ అవార్డు-2023

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి జాతీయ ఇంధన పొదుపు అవార్డు-2023ను పొందింది. విద్యుత్తును పొదుపు చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సేట్ ఎనర్జీ ఎఫ్షియేన్సీ ఇండెక్స్(ఎస్ ఇఇ1) 2023ను అనుసరించి 8.25 పాయింట్స్‌ను సాధించింది.ఏపీ ప్రభుత్వం గత ఏడాదితో పోల్చితే గత ఏడాది 77.5శాతం పాం యింట్లు కన్నా 7శాతం పాయింట్లు సాధించింది.ఈ అద్భుతాన్ని సాధించిన ఏపీ స్టేట్ ఎనర్జీ కన్వరేవ్షన్ మిషన్(ఎపీఎస్ఈసీఎం) తరపున రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ గురువారం భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.న్యూఢిల్లీలో విజ్ఞాన్ భవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది.విద్యుత్తు వినిమయం,పొదుపు విషయంలో ఏపీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా అద్భుతాలు సాధించడం పట్ల రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఇంధనశాఖాధికారులకు అభినందనలు తెలిపారు.ఏపీ ఇంధనశాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి బిఏవీపీ కుమారరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అవార్డు స్వీకరణ అనంతరం విజయానంద్‌రెడ్డి మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి, ఏనర్జీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో అవార్డును సాధించినట్లు తెలిపారు.

# తిరుమల సమాచారం

## 2024 ఫిబ్రవరిలో సహస్రపురుషవేదస్వస్తి చతుర్వేద పారాయణం



**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో ధర్మప్రచారంలో భాగంగా నాలుగువేదా సారాన్ని ప్రజలకు అందించేందుకు 2024 ఫిబ్రవరిలో సహస్రపురుష వేదస్వస్తి చతుర్వేద పారాయణం నిర్వహిస్తున్నట్లు టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లుచేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, రిజిస్ట్రార్ రాధేశ్యామ్, సిఎఒ శేషశైలేంద్ర, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, హెచ్‌డిపిపి కార్యదర్శి సోమయాజులు,టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి చతుర్వేద పారాయణం నిర్వహణపై సమీక్షించారు. లోకక్షేమం కోసం ప్రజలందరికీ శాంతిసౌభాగ్యాలు, ఆరోగ్యం, అభ్యుదయం కలగాలని ఆకాంక్షిస్తూ ఈ పారాయణ కార్యక్రమం నిర్వహిస్తామని, టిటిడి పరిపాలన భవనం మైదానంలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పండితులను ఆహ్వానించాలని సూచించారు. మూడురోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

## శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా 3,615 ఆలయాల నిర్మాణం:టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌వ్యాప్తంగా ఎస్‌సి,ఎస్‌టి కాలనీలు కొండప్రాంతాలతోబాటు వెనుకబడిన ప్రాంతాల భక్తుల్లో భక్తిభావం పెంపొందించేలా శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మాణం చేపట్టామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇప్పటికే శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణట్రస్ట్(శ్రీవాణి)ద్వారా 3,615 ఆలయాలు నిర్మాణం, పలు ఆలయాల జీర్ణోద్ధారణ చేపట్టామని వెల్లడించారు. ప్రస్తుతం 1,500 ఆలయాలు నిర్మాణం పూర్తయిందని ,మిగిలిన ఆలయాల నిర్మాణాన్ని వచ్చే ఏడాది మార్చికి పూర్తిచేయాలని అధికారులను కోరారు. గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో ఆలయాల నిర్మాణంపై జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సమరసత సేవాఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీవిష్ణు, రాష్ట్ర కార్యదర్శి త్రినాథ్‌తో కలసి ఇఒ ధర్మారెడ్డి సమావేశమయ్యారు. 2024 మార్చికి నిర్మాణమవుతున్న ఆలయాలన్నీ పూర్తి అవుతాయన్నారు. రాష్ట్రదేవాదాయశాఖ 1,973 ఆలయాలు నిర్మించిందని, సమరసత సేవా ఫౌండేషన్ 320 ఆలయాలు నిర్మాణం చేపట్టి, 307 ఆలయాలను పూర్తిచేసిందని వెల్లడించారను. గ్రామాల్లో ప్రజలు కమిటీలుగా ఏర్పడి,దరఖాస్తు చేసుకుంటే ఆలయాల నిర్మాణానికి ఆర్థికసాయం అందిస్తున్నామని చెప్పారు. వీటితోబాటు పలు నగరాల్లో టిటిడి ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించామన్నారు. సమరసత సేవా ఫౌండేషన్‌కు మరికొన్ని ఆలయాల నిర్మాణ బాధ్యతలు అప్పగించేందుకు యోచిస్తున్నామన్నారు. సేవా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విష్ణు మాట్లాడుతూ గ్రామాల్లో విబేధాలను పక్కనపెట్టి ,ప్రజలు కలసిమెలసి ఉంటున్నారన్నారని సామాజిక తనిఖీల్లో వెల్లడైందన్నారు. ఇది ఎంతో సంతోషకరమని, ఆయా ప్రాంతాల్లో అదే వర్గానికి చెందిన వారిని అర్చకులుగా నియమించారని వెల్లడించారు. ఆలయాల్లో ధూపదీపనైవేద్యాలకు ప్రతినెలా 5వేల రూపాయలు ఆర్థికసాయం అందిస్తున్నట్లు చెప్పారు.

# స్కిల్ స్కాంపై సిబిఐ దర్యాప్తునకు అభ్యంతరం లేదు హైకోర్టుకు స్పష్టం చేసిన ప్రభుత్వం

## - హోంశాఖ ముఖ్యకార్యదర్శి హరీశ్‌కుమార్ గుప్తా హైకోర్టులో కౌంటర్ దాఖలు

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** నైపుణ్యాభివృద్ధి సంస్థ నిధుల మళ్లింపు కుంభకోణం కేసును సీబీఐకి అప్పగిస్తామంటే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని హైకోర్టులో ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ కేసులో సీఐడీ లోతయిన దర్యాప్తు చేస్తోందని,నిందితులపై ఆరోపణలకు సంబంధించి కచ్చితమైన ఆధారాలున్నాయని వివరించింది.స్కిల్ స్కామ్ కేసును సీబీఐతో పాటు మరే దర్యాప్తు సంస్థకు అప్పగించినా అభ్యంతరం లేదని హోంశాఖ ముఖ్యకార్యదర్శి హరీశ్‌కుమార్ గుప్తా హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసారు.స్కిల్ స్కామ్‌లో చంద్రబాబుపై సీఐడీ నమోదు చేసిన కేసు సమగ్ర దర్యాప్తు కోసం సీబీఐకి అప్పగించాలని పార్లమెంటు మాజీ సభ్యుడు ఉండవల్లి అరుణ్‌కుమార్ ఏపీ హైకోర్టులో పిల్ దాఖలు చేసారు.దీనిపై విచారణ సందర్భంలో పిటిషనర్ తరపు న్యాయవాది కేజీ కృష్ణమూర్తి వాది వాదిస్తూ ఇంకా ప్రతివాదులందరికి నోటీసులు అందలేదన్నారు.స్కిల్ స్కామ్ కేసులో తాము కౌంటర్ దాఖలు చేయాల్సిన అవసరం లేదని సొలిసిటర్ జనరల్ నరసింహశర్మ హైకోర్టుకు వివరించారు.ఈ క్రమంలో ఈ కేసులో విచారణ జరిపిన జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, జస్టిస్ ఎం.కిరణ్మయితో ధర్మాసనం ప్రతివాదులందరికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది.ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ కేసును సీబిఐకి అప్పగించడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదని తెల్చిచెప్పారు.

సీఐడీ తరపున వాదించిన ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ఈ కేసుకు సంబంధించిన పూర్తి నివేదికను సమర్పించడానికి అనుమతినివ్వాలని ధర్మాసనాన్ని అభ్యర్థించారు.ఈ క్రమంలో కేసు తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం ఈ నెల 27కి వాయిదా వేసింది.

# 'గెలుపు మనదే' న్యూఇయర్ డైరీని ఆవిష్కరించిన చంద్రబాబు



**అమరావతి, డిసెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి యువ నేత వల్లూరు కిరణ్ రూపొందించిన' గెలుపు మనదే-2024' నూతన సంవత్సరం డైరీని టిడిపి అధినేత చంద్రబాబు ఆవిష్కరించారు. గురువారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కార్యక్రమాల్లో వల్లూరు కిరణ్ చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతకోసం కృషిచేస్తున్నారని అభినందించారు. రచయిత కిరణ్ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయమని, అందుకుగానూ తాను రూపొందించిన డైరీకి 'గెలుపు మనదే' అని పేరుపెట్టినట్టు తెలిపారు. పొలిట్‌బ్యూరో సభ్యులు టిడి జనార్ధన్, వర్ల రామయ్య, దారపనేని నరేంద్ర, పాతర్ల రమేష్ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సిబ్బందిని పట్టించుకోని సిఎం నాణ్యమైన ఆహారం అందించలేని స్థితిలో సర్కారు

## - ప్రభుత్వాన్ని గద్దెదింపటానికి మహాశక్తుల్లా మారబోతున్న రాష్ట్ర మహిళలు

## టిడిపి అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

**అమరావతి, డిసెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అంగన్‌వాడీల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారని, కానీ ఏనాడూ జగన్‌రెడ్డి వారి ఆవేదనను పట్టించుకోలేదని టిడిపి అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత విమర్శించారు. అంగన్‌వాడీ సిబ్బంది నిరవధిక సమ్మెకు టిడిపి అంగన్‌వాడీ, ట్రైడ్‌యూనియన్ విభాగాలు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్టు ఆమె గుర్తుచేశారు. గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. అంగన్‌వాడీ సిబ్బంది ఆవేదన గ్రహించి, వారికిచ్చిన హామీలు నెరవేర్చకుంటే జగన్‌రెడ్డి మహిళాగ్రహాన్ని తప్పక చవిచూస్తారన్నారు. అధికారంలోకి రాగానే తెలంగాణలో కంటే మిన్నగా అంగన్‌వాడీ సిబ్బంది జీతాలు పెంచుతానని, రిటైర్‌మెంట్ ప్రయోజనాలతో పాటు ఇతర బెనిఫిట్స్ అన్నీ అందిస్తానని జగన్‌రెడ్డి బూటకపు హామీలిచ్చారన్నారు. కానీ , ఈనాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డిగానీ, సంబంధితశాఖ మంత్రిగానీ



ఒక్కరోజు కూడ అంగన్‌వాడీ సిబ్బందితో మాట్లాడింది లేదన్నారు. ఈ ప్రభుత్వం, సిఎం తీవ్ర అన్యాయం చేశారంటూ ఆగ్రహంతో అంగన్‌వాడీ సిబ్బంది నేడు రోడ్డెక్కారన్నారు. ప్రజల సొమ్ము తింటూ అంగన్‌వాడీ సిబ్బందిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైకాపా ఎమ్మెల్యే అప్పలనాయుడు తక్షణమే బహిరంగ క్షమాణపలు చెప్పాలన్నారు. లేకుంటే ఆయన ఇంటిని ముట్టడించి తగిన విధంగా బుద్ధిచెబుతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షా 20వేలమంది అంగన్‌వాడీ సిబ్బంది 12వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడితే, ఈ ప్రభుత్వం మంత్రులు, వైకాపా ఎమెనమ్మేలు పిచ్చికూతలు కూస్తున్నారన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది ఆవేదన గ్రహించకుండా వారి సమస్యలపై దృష్టిసారించకుండా రోడ్లెక్కారని నోరు పారేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బొబ్బిలి వైకాపా ఎమ్మెల్యే చినఅప్పలనాయుడు అంగన్‌వాడీ సిబ్బందిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజానికి మాయని మచ్చ అన్నారు. ఆయన లాంటి వైకాపా ప్రజాప్రతినిధులు, మంత్రులందరికీ అంగన్‌వాడీ సిబ్బంది తగిన బుద్ధి చెప్పితీరుతారన్నారు. అప్పలనాయుడు తక్షణమే అంగన్‌వాడీ సిబ్బందికి క్షమాపణ చెప్పకుంటే ఆయన ఇంటిని ముట్టడించి ఆయనకు అంగన్‌వాడీ విభాగం సత్తా ఏంటో చూపిస్తామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల జీతాలను చంద్రబాబు రూ.4,200 నుంచి రూ.10వేలక , రూ.2,950 నుంచి రూ.6వేలకు పెంచితే, తానేదో వారిని ఉద్ధరించినట్టు సిఎం సొంత మీడియాలో జగన్‌రెడ్డి ప్రచారం చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. సిఎం తాడేపల్లి నుంచి బయటకు వచ్చి, అంగన్‌వాడీ సిబ్బంది ఆవేదన ఎంతో తెలుసుకుంటే వారి కష్టాలు తెలుస్తాయన్నారు.

# అందరూ సంతోషంగా ఉండాలి

## - అనంతపురం డిఐజి అమ్మిరెడ్డి

**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలకు చేరుకుని సాంప్రదాయ దుస్తులు ధరించి వెంకన్న ఆశీస్సులందుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.





# ఉద్దానం కిడ్నీ బాధితుల్ని ఆదుకుంది టిడిపినే

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, డిసెంబర్ 14,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్దానం కిడ్నీ బాధితులను అన్నివిధాలా ఆదుకుంది తెలుగుదేశం పార్టీనే అని, ఏడాదిలో పూర్తికావాల్సిన ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్ 4సంవత్సరాల 7 నెలలైనా, పనులన్నీ పూర్తికాకుండానే ఎన్నికల కోసమే జగన్‌రెడ్డి ఇపుడు ప్రారంభోత్సవ నాటకం ఆడారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆరోపించారు..రూ.1,900 కోట్ల వ్యయంతో ఉద్దానంలో సురక్షిత మంచినీటి పనులకు శ్రీకారం చుట్టింది చంద్రబాబు ప్రభుత్వమే అని పేర్కొన్నారు.ఉద్దానంలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు ప్రభుత్వం భూమి కేటాయించటంతోపాటు అన్ని అనుమతులతో 2019 ఫిబ్రవరి 12న జివో నెం111ను జారీ చేసి పనుల కూడ మొదలు పెట్టిందన్నారు. ఏడాదిలో పూర్తికావాల్సిన ప్రాజెక్టు 4సంవత్సరాల 7 నెలలు దాటినా అన్ని పనులు పూర్తికాకుండానే ఎన్నికల స్టంట్ కోసం ప్రారంభోత్సవం చేశారని దుయ్యబట్టారు.. అంతా తానే పూర్తిచేసినట్టు అసత్యాలు చెబుతున్నారన్నారు. ఇచ్ఛాపురం, కవిటి, పలాస, టెకనకలి, పాలకొండ, శ్రీకాకుళంలో టిడిపి హయాంలో ఆరు డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తే వాటిని నిర్వీర్యం చేసిన చరిత్ర జగన్‌రెడ్డిది అన్నారు. సురక్షితమైన మంచినీరు ఇచ్చేందుకు టిడిపి హయాంలో 175 ప్లాంట్లను ఏర్పాటు చేస్తే, వాటిని నిర్వీర్యం చేశారన్నారు.

# టిటిడి ఉద్యోగులకు ఇళ్లస్థలాల కేటాయింపు పనులు వేగవంతం

**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇళ్ళస్థలాలు మంజూరుచేసి, వాటికి సంబంధించిన పనులు వేగవంతం అయ్యాయి. ఇప్పటికే తిరుపతి జిల్లా వడమాలపేట మండలం అరణ్యకండ్రిగ గ్రామం వద్ద 300 ఎకరాల స్థలంలో 3,518మందికి ఆన్‌లైన్ డిప్‌ద్వారా ప్లాట్ నంబర్లను కేటాయించారు. వీరికి ప్రొసీడింగ్స్ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నారు. అంతేగాక కొందరు ఉద్యోగులతోబాటు విశ్రాంత ఉద్యోగులకు, విధుల్లో ఉండి మరణించిన వారి కుటుంబసభ్యులకుమూడునెలల్లో ఇంటిస్థలాలు మంజూరుకు టిటిడి యాజమాన్యం కృషి చేస్తోందని, ఆ మేరకు స్థలం గుర్తించి ప్లాట్‌లు వేయడానికి చొరవతీసుకుందని టిటిడి ఉద్యోగుల సంఘం నాయకులు చీర్లకిరణ్, రంగనాయక్, హేమలత, సునీల్‌కుమార్, శ్రీహరి, కొప్పర్తి శివ, వంకీపురం పవన్, మణికంఠ, గంట భరత్, ధరణికుమార్, పూలహరికృష్ణ, తులసమ్మ, గంగోజమ్మ, రవి కుమార్, తేజేశ్వర్‌రెడ్డి, రవి కుమార్‌రెడ్డి అరణ్యం కండ్రిగ వద్ద ఉద్యోగులు స్థలాలను పరిశీలించారు. 1979 వసంవత్సరం నుండి 2004 జూన్ వరకు విధుల్లో చేరిన 3,518మందికి ప్రొసీడింగ్స్‌తోబాటు 2004 ఆగస్టు తరువాత విధుల్లో చేరిన దాదాపు 1,300మందికి పైగా ఉద్యోగులకు ప్రస్తుతం కేటాయించిన 300 ఎకరాల స్థలం పక్కన 132 ఎకరాల భూమిలో ఇంటి స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంకా కొందరు ఉద్యోగులకోసం మరో 50 ఎకరాలు సేకరించడానికి టిటిడి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

# మాలధారణం.. నియమాల తోరణం!

## - పెరుగుతున్న అయ్యప్ప భక్తుల సంఖ్య

**తొట్టంబేడు, డిసెంబర్ 14 ప్రభాతవార్త** కలియుగ ప్రత్యక్షదైవంగా హరిహరపుత్రుడు అయ్యప్ప వెలుగొందుతున్నాడు. ఏకభుక్తం, భూశయనం, కామక్రోధాలను వదిలి కఠిన బ్రహ్మచర్యతో 41రోజుల మండలదీక్ష చేస్తే ఆమణికంఠుని అనుగ్రహం కలుగుతుందని భక్తులనమ్మకం. ప్రతి ఏడాది కార్తీక మాసం ఆరంభంలో భక్తులు మాలధరించి కఠిన నియమాల మండలద ఈక్ష చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. 41రోజులు పాటు దీక్ష చేపట్టి ఇరుముడి కట్టుకుని శబరిగిరిపై వెలసిన అయ్యప్పస్వామి దర్శనానికి శరణుఘోష చేస్తూ వెళ్లే భక్తుల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూనే ఉంది. పవిత్ర శైవక్షేత్రంగా విరాజిల్లుతోన్న శ్రీకాళహస్తిలో కూడా శరణుఘోషలు మిన్నంటుతున్నాయి. శ్రీకాళహస్తి పట్టణం అయ్యప్ప భక్తులతో నిండిపోయింది. ప్రతి ఏటా అయ్యప్ప మాలవేసే భక్తుల సంఖ్య పెరిగిపోతోంది. ప్రతి ఏటా పట్టణంలోని ప్రధానదేవాలయంగా ఉన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్పస్వామి మాలధరించిన భక్తులు ఇక్కడ నుంచే భక్తి శ్రద్దలతో ఇరుముడిని కట్టుకుని స్వామివారి దర్శనానికి బయలుదేరుతారు. అయితే ఈఏడాది ఆలయంలో వరదరాజస్వామి ఆలయ పునఃనిర్మాణం దృష్ట్యా గణపతి ఆలయాలు, శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో వెలసిన గణపతి ఆలయాల వద్ద భక్తి శ్రద్దలతో ఇరుముడికి కట్టుకుని బయలుదేరుతున్నారు. అంతేకాకుండా శ్రీకాళహస్తి ఆలయంలో 17మెట్లతో అయ్యప్పస్వామి విగ్రహాన్ని ఏర్పాటుచేసి ప్రతిష్టించారు. ఇక ప్రతిరోజు శివయ్యదర్శనానికి వందలాదిమంది



అయ్యప్పభక్తులు శివయ్యను ముందుగా దర్శించుకుని శబరియాత్రకు బయలు దేరడం ఆనవాయితీ. ఈఏడాది ఎటులేదన్నా సుమారు 15వేల మందికి పైగా అయ్యప్ప మాలధారణ చేసినట్లు అంచనా. అయ్యప్ప భక్తులకు ఉదయసంధ్యవేళ సాన్నాలను ఆచరించడానికి జయరామారావువీధిలో ఉన్న వైష్ణవ కోనేరుకు వెళ్తుంటారు. సాయంత్రం సంధ్య సమయంలో కోనేరు భక్తులతో కిక్కిరిసి ఉంటుంది. కేరళ రాష్ట్రంలోని శబరిగిరిపై వెలసిన అయ్యప్పస్వామి ఆలయాన్ని తెరుస్తారు. ఆమేరకు తెరచి పడికట (మెట్ల) పూజను అత్యంత వేడుకగా నిర్వహిస్తారు. హరిహర పుత్రుడు అయ్యప్పకు ప్రియమైన నెయ్యాభిషేకంతో పాటు భక్తాదులకు దర్శనభాగ్యం కల్పిస్తారు. పడికట్ల పూజతో ప్రారంభమైన మండల పూజ డిసెంబర్ 27వతేదీ వరకు జరుగుతుంది. ఇదే రోజు రాత్రి ఆలయాన్ని మూసివేస్తారు. మళ్లీ 31వ తేదీన ఆలయాన్ని తెరుస్తారు. జనవరి 15వతేదీన సాయంత్రం మకరజ్యోతి దర్శనం అనంతరం 20వతేదీన వరకు ఆలయాన్ని తెరిచే ఉంటారు. ఆతర్వాత మళ్లీ ఆలయాన్ని మూసివేస్తారు. గతంలో కార్తీక మాసంలో ప్రతి ఏడాది నవంబర్ 16వతేదీ మాత్రమే ఆలయాన్ని తెరచేవారు. కానీ ఇటీవల కాలం నుంచి భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ప్రతి నెలలో ఐదు రోజులు పాటు ఆలయాన్ని తెరుస్తున్నారు.

**పెద్దపాదం మార్గంలో జ్యోతి దర్శనానికిః-**

మకరజ్యోతి దర్శనానికి వెళ్లే భక్తులు పెద్దపాదం మార్గం ద్వారా శబరిగిరికి చేరుకుంటారు. ఏరుమేలి నుంచి కారడవిలో 45కిలోమీటరు దూరం నడిచాక శబరిగిరి చేరుకుంటారు. గతంలో ప్రతి ఒక్కరు ఈమార్గం ద్వారా పంపానదికి చేరుకుని సన్నిధానికి వెళ్లేవారు. పంపానది వరకు రోడ్డు మార్గం వేయడంతో వాహనాల్లోనేరుగా పంకు, నడిచి భక్తులు సన్నిధానం చేరుకుంటున్నారు.

# వెంకన్న దర్శనంలో రేవంత్‌రెడ్డి యువసైన్యం



**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాప్రజలు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటైందని, తెలంగాణారాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు రేవంత్‌రెడ్డి యువసైన్యం తెలిపారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు, ప్రభుత్వం ఏర్పాటుకు రేయింబవళ్ళు అహర్నిశలు పనిచేసి, ప్రజల్లో కాంగ్రెస్ ఆదరణ పెరిగేలా కృషి చేశామని రేవంతన్న యువసైన్యం రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ, సభ్యులు రాంబాబునాయుడు, ఉపేంద్రవర్మ, మల్లేశ్ తదితరులు తెలిపారు. తెలంగాణారాష్ట్రంలో అన్ని వర్గాలకు సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించి దేశంలోనే నంబర్ వన్ ముఖ్యమంత్రిగా పేరుప్రఖ్యాతులు గడించాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారంటీలను రాష్ట్రం మొత్తం పర్యటించి ,ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారం నిర్వహించామన్నారు. అఖండమెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన తెలంగాణా ప్రజలకు సంక్షేమం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పాటైన శుభసందర్భంగా గురువారం ఉదయం తిరుమలకు వచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నామని బాలకృష్ణ తెలిపారు.

వార్త

ఒక్క శత్రువు కూడా లేనివాడికి ఒక్క మిత్రుడు కూడా ఉండడు.

-ఆల్ఫ్రెడ్ టెనిసన్

# తిరోగమిస్తున్న సహకారవ్యవస్థ!

రైతులు,కార్మికులు తదితర వర్గాలను వడ్డీ వ్యాపారుల దళారుల కబంధహస్తాల నుండి కాపాడి అవసరం మేరకు ఆర్థికసహాయం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతో ఏనాడో ప్రారంభించిన సహకార వ్యవస్థ రానురాను పతానవస్థకు చేరుకుంటుండడం ఆందోళన కలిగించే అంశం.ఒకనాడు రైతులకు కార్మికులకు, ఇతర వర్గాలకు కల్పతరువుగా ఉన్న సహకార రంగం మితిమీరిన రాజకీయ జోక్యంతో క్షీణదశ ప్రారంభమైందని చెప్పొచ్చు. ఎప్పటికప్పుడు సహకార రంగాన్ని మరింత పటిష్టం చేసి అన్ని వర్గాలకు ఆ సేవ విస్తరింప చేస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నారో అంతకు రెట్టింపుస్థాయిలో ఆ వ్యవస్థ దిగజారిపోతున్నది. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సహకార సంఘాలు నష్టాల ఊబిలో మునిగితేలుతున్నాయి. కొన్ని మూతపడ్డాయి. ఇదే పరిస్థితి కొనసాగితే అసలు సహకార వ్యవస్థ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని అనేక మంది సహకార ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఒకపక్క ప్రైవేట్ వడ్డీని కట్టడిచేసి మరొకపక్క సహకార వ్యవస్థ నుంచి రుణాలు పొందే అవకాశం రైతులకు దక్కకపోవడంతో వారి బాధలు వర్ణనాతీతంగా మారిపోతున్నాయి. ఇక కౌలు రైతుల గూర్చి పాలకులు ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా ఆచరణకు వచ్చేసరికి ఏమాత్రం ప్రయోజనకరంగా లేకుండాపోతున్నది. ఆత్మాహత్యలు చేసుకుంటున్న రైతుల్లో అధికశాతం కౌలు రైతులు అనే విషయం పాలకులకు స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో అడుగులు వేసి వారిని ఆ కష్టాల ఊబి నుండి బయట పడేసేందుకు ఎలాంటి ప్రయత్నాలు జరగడం లేదని చెప్పొచ్చు. మొన్న తెలంగాణ రాష్ట్రానికి జరిగిన ఎన్నికల్లో కౌలు రైతులకు కూడా రైతుబంధులాంటి సహాయం అందించి ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించింది. దీంతో లక్షలాది మంది కౌలు రైతుల్లో ఆశలు రేకెత్తుతున్నాయి. వీటన్నింటికంటే మించి సహకార రంగాన్ని ప్రతిష్టం చేయాల్సిన అవసరం ఉంది. వాస్తవంగా పూర్వీకుల నుంచి గ్రామీణ రంగంలో రైతులను ఆదుకునేందుకు అప్పులు అందించే వ్యవస్థ ఏదో ఒక రూపంలో కొనసాగుతుండేది. ఆ గ్రామంలో అవసరాలను బట్టి రైతులకు రుణసహాయం అందించేవారు. దిగజారిపో తున్న మానవ విలువలతోపాటు ఆ వ్యవస్థ కూడా లాభా పేక్ష ధ్యేయంగా మారి అధికవడ్డీలు, అపరాధ వడ్డీలంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను ఆసరాగా తీసుకొని 'నాగు'లంటూ పంట కాలానికి బస్తాకు బస్తాకు రెట్టింపు వసూలు చేసే విధానం కూడా చోటుచేసుకున్నది. ఈ నాగులు, అపరాధ వడ్డీలు చెల్లించలేక ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయి. దీని నుంచే వెట్టిచాకిరి కూడా ఆవిర్భవించింది. అప్పులతో సతమతమవుతున్న గ్రామీణ పరిస్థితులను అర్థం చేసు కున్న భారత్‌లోని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం 1904లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. 1911 మార్చి17వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో జిల్లాస్థాయి సహ కార సంఘం ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజు పట్టాభిసీతారామయ్య వంటి పెద్దలు కలిసి విజయవాడలో కో ఆపరేటివ్ బ్యాంకును స్థాపించారు. అందులో నుంచి విడిపోయిన పట్టాభి సీతా రామయ్య ఇతర భూములను తనఖా పెట్టుకొని దీర్ఘకాల రుణాలు ఇచ్చే భూ తనఖా బ్యాంకులను భారతదేశంలో మొట్టమొదటిసారిగా కృష్ణాజిల్లా గుడ్లవెల్లూరులో 1925 అక్టోబరు 31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణ రంగంలో రుణవసతులు కల్పించడంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకార చట్టం అమలులోకి వచ్చింది. రైతుల కష్టాన్ని వడ్డీ, చక్రవడ్డీ రూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులకు, పెత్తందారులకు అది ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసాదంగా పరిణమించింది. మొత్తం మీద గ్రామీణ రంగంలో సహకార పరపతి వ్యవస్థ ప్రవేశించడంతో అప్పులు, వడ్డీలు, అపరాధ వడ్డీల బాధలు తగ్గిపోయాయని రైతులు ఆనందించారు. రాష్ట్రంలో సహకార వ్యవస్థ అంచలంచెలుగా ఎదిగి వేలాది కోట్ల రూపాయలు అప్పులు ఇచ్చే స్థాయికి చేరుకున్నది. తెలంగాణ రాష్ట్రంలోని ముల్కనూరు, అంకాపూర్ తదితర సొసైటీలు రాష్ట్రంలోనేకాక దేశంలోనే గుర్తింపు పొందాయి. మనదేశంలోనేకాక ఇతర దేశాల నుంచి కూడా ముల్కనూరు సొసైటీకి అధ్యయనం కోసం ఎంతోమంది విదేశీప్రతినిధులు వచ్చివెళ్లేవారు. అవేకాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ ఎన్నో సొసైటీలు రైతులకు సేవలు అందించి ఆదర్శంగా నిలిచాయి. కానీ గత రెండుమూడు దశాబ్దాలుగా సహకార వ్యవస్థ తిరోగమనంవైపు పయనిస్తున్నదేమోననిపిస్తున్నది. రాజకీయ జోక్యం పెరగడం, అవినీతి, దళారుల చేతివాటంతో అనేక సంఘాలు, సహకార రంగంలో నడుస్తున్న బ్యాంకులు నష్టాల ఊబిలో చిక్కుకుపోయాయి. ఆదాయవ్యయాలతో సంబంధం లేకుండా ఇష్టానుసారంగా ఉద్యోగులను నియమించడం, అక్రమాలను అదుపు చేయలేకపోవడంతో పరిస్థితి చేయిదాటిపోయిందనే చెప్పొచ్చు. రైతుల పేరుతోనే వారికి తెలియకుండా వారి భూములపై అప్పులు తీసుకొని భోంచేసిన పెద్దలు కూడా లేకపోలేదు. చివరకు సహకార వ్యవస్థ నష్టాల కడలిలో మునిగితేలుతుందనే చెప్పొచ్చు. ఎంతోపవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థకు తూట్లు పొడవకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులోంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.



స్వామి వివేకానంద

స్నేహితుడైనప్పటికీ అవినీతిపరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.



చాణక్యుడు

## ప్రజావాక్కు



### ఆర్థిక అసమానతలు తొలిగేదెలా?

గ్రామ స్వరాజ్యమని,సర్వమానవ సమానత్వమని సంవత్సరాలుగా వింటూనే ఉన్నాం. పేదరికం అడుక్కునే స్థాయినుండి ఆందోళనలు చేసేస్థాయికి చేరుకున్నా సమాజంలో సమతుల్యమనేది కరవై ప్రపంచం నలుమూలల విస్తరించిపోయింది.ఒక నిరక్షరాస్యుడైన నిరుపేద, అక్షరాస్యుడైన నిరుద్యోగి,ఆరుగాలం శ్రమించే అన్నదాత, తక్కువ జీతంతో బతికే సామాన్యుడు వీరంతా సమాజంలో గౌరవంగా బతకాలంటే పాలకులు మాత్రమే ఈ పరిస్థితిని చక్కదిద్దగలరు. తుఫానులాంటి విపత్తులు ఏర్పడినప్పుడు ఈనాటికి పునరావాసాల్లో ఆహారం కోసం అర్రులు చాస్తున్నస్థితి ఆర్థిక అసమానతలను మన కళ్లకు కడుతోంది. ఎందరో ధనవంతులుగాను, మరెందరో కనీసం తిండికిలేని వారుగాను ఉండడం వాతావరణ సమతుల్యానికి మించిన విపత్తు అక్టోబరు 12, 2023, నాన్ గవర్నమెంట్ యూరోపియన్ ఆర్గనైజేషన్ 'గ్లోబల్ హంగర్ ఇండెక్స్'2023 ప్రకారంఆకలి ప్రమాదకరస్థాయిలో ఉన్న 40 దేశాల సరసన భారతదేశం కూడా చేరడం అభివృద్ధి గణాంకాలకు అంతుచిక్కని విషయం.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### గెలుపోటములు

**పాలకులు** ఎంత మంచివారయినా ప్రజలకు ఉపయోగపడే పనులు ఎన్ని చేసినా ఓడటం అనేది సహజం. ఓడిన వారు మరోసారి గెలవటమూ సహజమే. కొన్ని రాష్ట్రాల్లో ప్రతి ఐదు సంవత్సరాలకి ఇలాజరుగుతూ ఉంది.అధికార మార్పిడి అనివార్యమవుతుంది. 2018లో ఐదురాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో కనీసం ఒక్క రాష్ట్రంలోనైనా గెలవలేకపోయిన బిజెపి 2023లో అవే ఐదు రాష్ట్రాల్లో మూడింట్లో గెలిచి అధికారంలోకి రాగలిగింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### జాగ్రత్తలు తీసుకోవాలి

**బ్లూమ్‌బర్గ్** సంస్థ ప్రతి నలుగురు వయోజనుల్లో ఒకరు అధిక బరువు లేదా స్థూలకాయంతో బాధపడుతున్నారని వెల్లడించడం చాలా ఆందోళన కలిగించే విషయం. ఇకనైనా భారత్ సత్వరమే మేల్కొని పీచు, మాంసకృత్తులతో సమతుల్యమైన ఆహారం తీసుకుంటూ శారీరకశ్రమకి ప్రాధాన్యం ఇస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### పెరిగిన భారత ఖ్యాతి

నిజంగానే భారత ఖ్యాతి ఇనుమడిస్తుంది. మొన్నటికి మొన్న జి20లో ఇంటర్నేషనల్ జీవ ఇంధన కూటమితోపాటు ఇంటర్నేషనల్‌సోలార్ అలయెన్స్‌తోపాటు ఇప్పుడు నవంబర్ 30నుండి డిసెంబరు 12వరకు జరిగిన కాప్28లో భారత్‌సహా తొమ్మిది దేశాలు సమూహంగా ఇంటర్నేషనల్ రివర్ సిటీస్ అల యన్స్ ఫామ్ కావడం గొప్ప విషయం. దానికి ఇన్స్టిట్యూట్ ఫర్ అర్బన్ సిటీస్ సెక్రటరీగా పని చేయడం కూడా గొప్ప విషయం. ఇందులో ఆస్ట్రేలియా, డెన్మార్క్, నెదర్లాండ్, భూటాన్,జపాన్ లాంటి దేశాలు ఉండడం గొప్పపరిమాణం.ఈఅలయెన్స్ ఫార్మేషన్‌కి ఇన్స్పిరేషన్‌గా 'క్లీన్‌గంగ మిషన్' మిషన్ నిలవడం గమనించదగ్గ విషయం. ప్రపంచమంతా అట్లాటిక్ వదిలి పసిఫిక్ మీదపడిన నేపథ్యంలో ప్రపంచ రాజకీయాలే ఇండో పసిఫిక్‌గా మారిననేపథ్యంలోభారత్‌మరింత ముందుకుఅడుగు వేస్తున్నది.

-భారత అవినాష్, జనగామ

### ఇదో వైకుంఠపాళి ఆట

**ఎన్నికలలో** గెలిచిన వారు పొంగిపోరాదు. ఓడిన వారు కుంగిపోరాదు.గెలిచేవరకు పోరాడుతూనే ఉండాలి. వైకుంఠపాళి ఆటలో నిచ్చెన ఎక్కి పైకి వెళ్లిన వారు పామునోట్లో పడి కిందికి జారిపోతుంటారు. మళ్లీ నిచ్చెన ఎక్కి పైకి వెళుతుంటారు. ఎన్నికలలో గెలుపు ఓటములు కూడా అంతే. రాజకీయ నాయకులు వీటిని లైట్‌గా తీసుకోవాలి. గెలుచుట, ఓడుట కొరకే, ఓడుట గెలుచుట కొరకే అని తెలుసుకోవాలి.

-మిథునం, హైదరాబాద్

### ట్రాఫిక్ స్నిగల్ ఏర్పాటు చేయాలి

**హన్మకొండ** జిల్లా గోపాల్‌పూర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జంక్షన్‌లో నాలుగు బాటల మధ్య ట్రాఫిక్ స్నిగల్ లేకపోవడం చేత నిత్యం అనేక ప్రమాదాలు జరిగి అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ రోడ్డుగుండా వేలాది స్కూల్ బస్సులు నడుస్తాయి.ఎవరు ఎలా వస్తారో తెలియదు. ఎటుపోతారో తెలియదు.విపరీతమైన వేగంతో రావడం అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి అనేక మంది క్షతగాత్రులు అవుతూ ఉన్నారు. పోలీసు ట్రాఫిక్ శాఖ స్పందించి తక్షణమే ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి. కనుక అధికారులు వెంటనే స్పదించి ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలుకాపాడాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, హన్మకొండ జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నవజాత శిశువుపై అక్కసు వెలిబుచ్చడమా!

**పదేళ్ల క్రితం భౌగోళిక తెలం గాణగా ఆవిర్భవించిన మన తెలంగాణ నిరుద్యోగుల, రైతుల ఆత్మహత్యలకు తావులేని తెలంగాణగా, ఈ రాష్ట్ర ప్రజలం దరికీ ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్య, వైద్యంతోపాటు స్థాపనా సదుపాయాలను సమకూర్చే ప్రజాస్వామిక తెలంగాణగా, మహిళల హక్కులు, మానవహక్కులకు స్వర్గధామంగా మారాలని ప్రజలు కలలు గంటున్న మాట వచ్చి నిజం. అయితే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఏర్పడిన ఈ ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వంగా నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల కలలను ఏ మేరకు నెరవేరుస్తుందో రాబోయే ఐదేళ్ల కాలమే తేల్చిచెప్పాల్సి ఉంది.**



డాక్టర్ నీలం సంపత్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ముచ్చటగామూడోసారి ఎంతో ఉద్విగ్న భరితమైన వాతావరణంలో జరిగిన ఎన్నికల్లో అందరూ ఊహించిన విధంగానేపదేళ్ల కిందట ఆ రాష్ట్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కానుకగా అందించిన కాంగ్రెస్ పార్టీకే తెలంగాణ ప్రజలు పాలనా పగ్గాలను అందించి ఆశీర్వదించారు. ఎవరో ఇవ్వడమేమిటి మేమే చావు నోట్లోకి వెళ్లి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాధించుకున్నామని పదే పదే చెప్పే ఉద్యమ పార్టీని గతంలో రెండుసార్లు గెలిపించినా ఈసారి ఆ మంత్రం పారలేదు. తెలంగాణ ప్రజలు చాలా స్పష్టమైన తీర్పుతో ఉద్యమ పార్టీకి మూడోసారి రాష్ట్రపాలనా పగ్గాలు ఇవ్వడానికి నిరాకరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలిచ్చిన తీర్పుని బారాస శిరోధార్యంగా భావించక తప్పదు. 119 శాసన సభ స్థానాలు కలిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభలో రాజ్యాంగ నియమాలననుసరించి అధికారం కైవసం చేసుకోవడానికి ఏ రాజకీయ పార్టీకైనాగెలవడానికి అవసరమైన స్థానాలు 60కాగా ఆ మ్యాజిక్ ఫిగర్‌ను దాటి కాంగ్రెస్ పార్టీ 64స్థానాల్లో గెలవడంతోపాటు తన మిత్రపక్షమైన సిపిఐతో కలిపి 65మంది శాసన సభ్యులను కలిగివున్న నేపథ్యంలో ఆపార్టీ లెజిస్లేచర్ పార్టీ నాయకుడైన రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం కొలువుతీరి ఓ రోజైనా గడవకముందే చైతన్యవంతులైన తెలంగాణ రాష్ట్ర ప్రజల తీర్పుని అవహేళన చేస్తూ నిన్నటి వరకు తొమ్మిదేళ్లపాటు అధికారంలో తులతూగి మళ్లీ ఈ దఫా కూడా గెలిచిన శాసన సభ్యుడొకరు తాను గతంలో శాసన సభ్యుడిగా,మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన వైనాన్ని సైతం మర్చిపోయి నిన్నటికి నిన్న తెలంగాణ ప్రజలెన్నుకున్న ఈ ప్రజాప్రభుత్వం ఆరునెలలు సైతం కొనసాగదని అక్కసు వెళ్లగక్కడాన్ని పరోక్షంగా ఈ ప్రజా ప్రభుత్వాన్ని ఫిరాయింపుల ద్వారా కూలదోస్తామనే సంకేతాలనిస్తున్నట్లుగానే ప్రజలు భావిస్తున్నారు. ఈచర్య అనైతికమే కాదు రాజ్యాంగ విలువలను సమాధి చేసే దుశ్చర్యగా అభివర్ణించక తప్పదు. మరోవైపు జాతీయ పార్టీకి చెందిన మరో శాసన సభ్యుడు సైతం మరో అడుగు ముందుకేసి 65 మంది శాసన సభ్యులతో కొనసాగుతున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది తిరగకుండానే ఫిరాయింపులతో కూల్చివేయబడి దాని స్థానంలో కేవలం 8మంది శాసనసభ్యులతో కూడిన తమ పార్టీ తప్పక అధికారంలోకి వస్తుందని ఢంకా బజాయించడం. దానికి కేంద్ర మంత్రిగా పనిచేసిన మరో నాయకుడు వంత పాడడం ఈనాడు దేశరాజకీయాల్లో వివిధ రాష్ట్రాలలో అలాంటి తంతుకు తెరదీస్తూ వస్తున్న సదరు రాజకీయపార్టీ స్వభావాన్ని తెలంగాణ ప్రజలు సులభంగానే అర్థం చేసుకుంటారని చెప్పక తప్పదు. అధికారం శాశ్వతం కాదు. అధికారాన్ని కోల్పోయినవారు అసహనానికిగురై రాజ్యాంగ విలువలను అగౌరవపరచరాదు.నిజానికి బలమైన ప్రతిపక్షమే ప్రజాస్వామ్య వ్యవస్థను పరిపుష్టి చేస్తోంది. ఈ నేపథ్యంలో 54మంది శాసన సభ్యులతో కూడిన ఈవిపక్షపార్టీల సమూహం పూర్తి నిబద్ధతతో ప్రజలపక్షాన నిలిచి నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఐదేళ్లకాలం పాటు తమ బాధ్యతను విజయవంతంగా నెరవేర్చేక్రమంలో ప్రభుత్వంతో రాజ్యాంగ బద్ధంగా పోరాడుతూ ప్రజల మనస్సులను గెలవాలి. అంతేకాని కోట్ల రూపాయల పెట్టుబడితో హార్స్ ట్రేడింగ్ ద్వారా ఫిరాయింపులతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినపాలక పార్టీని నిట్టనిలువున చీల్చడం ద్వారా ప్రభుత్వాన్ని కూలదోస్తామనే సంకేతాలివ్వడం అంత్యంత దురదృష్టకరం. ఈ అవినీతికర పరిణామాలు ప్రజాతీర్పుని అవహేళన చేసేవే.కాబట్టిప్రజలు ఈ తరహా అప్రజాస్వామిక చర్యలను తప్పక తిప్పి కొడతారనే సత్యాన్ని గుర్తుంచుకోవాలి. మరోవైపు శాసనసభచే రూపొందించబడే అనేక అభివృద్ధి పథకాలను అమలు పరిచే క్రమంలో కార్యనిర్వాహకవ్యవస్థకు వెన్నముకలాంటి బ్యూరోక్రసీలో ముఖ్య విభాగాలైన జిల్లా పాలన రెవెన్యూ, పోలీసు శాఖలు ఆయా శాఖలకు చెందిన ప్రామాణిక మార్గదర్శకాలను త్రికరణశుద్ధిగా అమలు చేయడం ద్వారా పాలనను కొనసాగించాలే తప్ప అధికారంలో వున్న వారి అడుగులకు మడుగులొత్తరాదనేది ప్రజాభీష్టంగా గుర్తుంచుకోవాల్సిందే. రాబోయేకాలంలో ఐదారు లక్షల కోట్ల రూపాయలపైచిలుకు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమంకోసం. అభివృద్ధి కోసం అవసరమైన ప్రణాళికలను రచించబోయే క్రమంలో తెలంగాణ భౌగోళిక పరిస్థితులపై, సామాజిక, ఆర్థిక సమస్యలపై లోతైన అవగాహన కలిగిన తెలంగాణ విద్యావంతుల, బుద్ధిజీవుల,ఉద్యమకారుల, విషయ నిపుణుల సలహాలను,సూచనలను స్వీకరించాలి. మధ్యతరగతి, నిరుపేద వర్గాల ప్రజలపై పెనుభారం పడనివ్వని పన్నుల విధానాన్ని రూపొందించాలి. వనరుల సేకరణలో ప్రజారోగ్యాన్ని విషవలయంలోకి తోస్తున్న అబ్కారీశాఖపై ఆధారపడకుండా ఇతర అనేక మార్గాల ద్వారా అధిమొత్తంలో రాబడులను సేకరించుకోవాలి. వీటితోపాటు ప్రభుత్వం తన ఆదాయ, వ్యయాలకు సంబంధించి పూర్తి పారదర్శకతను పాటించాలి. ఉచితాల పెనుభారంతో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.పత్రికలూ, ప్రసార సాధనాలు రాజకీయ విశ్లేషకులు,వ్యాసకర్తలు సైతం వారికిష్టమైన రాజకీయపార్టీల,నాయకుల ప్రయోజనాల కోసం కాకుండా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధే కేంద్ర బిందువుగా తమ వృత్తి వ్యాసాంగాన్ని కొనసాగించాలి. ఎన్నికల సమరంలో గెలిచి అధికారాన్ని హస్తగతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలతో పాటు ఇతర ఎన్నికల హామీలను పూర్తిచేయడానికి వందశాతం చిత్తశుద్ధితో కృషి చేయాల్సిందే. ఉద్యోగాల కల్పన ద్వారా నిరుద్యోగ యువతను ఉత్పాదక శక్తిగా మార్చాలి. సమగ్ర వ్యవసాయ విధానాన్ని రూపొందించడం ద్వారా వ్యవసాయాన్ని ఓ అత్యంత లాభదాయకమైన ఉత్పత్తి రంగంగా మార్చి రైతులు, రైతు కూలీల సంక్షేమానికి పెద్ద పీటవేయాలి. మరీ ముఖ్యంగా ప్రభుత్వ పాలనా విధానాలను అవసరమైన ప్రతీసారీ ప్రశ్నించే ప్రజాస్వామ్య గొంతుకులకు స్వేచ్ఛను కల్పించాల్సిన బాధ్యత నిస్సందేహంగా ప్రభుత్వానిదే.తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం విద్వేషాగ్నిని రగిలించడం ద్వారా ఆ నెగళ్లలో చలికాచుకోవాలని ప్రయత్నిస్తున్న మత తత్వ రాజకీయ పార్టీపట్ల అప్రమత్తంగా వుండాలి. ఈ నేపథ్యంలో ఆరు దశాబ్దాల తెలంగాణ బిడ్డల నెరవేరని కలగా మిగిలిన నీళ్ళు,నిధులు, నియమకాల సాధన కోసం మొక్కవోని దీక్షతో ముందుకు సాగిలి.పదేళ్ల క్రితం భౌగోళిక తెలంగాణగా ఆవిర్భవించిన మన తెలంగాణ నిరుద్యోగుల,రైతుల ఆత్మహత్యలకు తావులేని తెలంగాణగా, ఈ రాష్ట్ర ప్రజలందరికీ ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్య, వైద్యంతో పాటు స్థాపనా సదుపాయాలను సమకూర్చే ప్రజాస్వామిక తెలంగాణగా, మహిళల హక్కులు, మానవహక్కులకు స్వర్గధామంగా మారాలని ప్రజలు కలలు గంటున్న మాట పచ్చి నిజం. అయితే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఏర్పడిన ఈ ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వంగా నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల కలలను ఏ మేరకు నెరవేరుస్తుందో రాబోయే ఐదేళ్ల కాలమే తేల్చిచెప్పాల్సి ఉంది.



# పోషకాహార లోపాన్ని అధిగమించలేమా?

దుంగ జయరాం

ఒక దేశం అభివృద్ధి ఆ దేశంలో ఉండే మానవ వనరులపై ఆధారపడి ఉంటుంది. అక్కడ ఉండే ప్రజలు ఆరోగ్య స్థాయి ఆ దేశం అభివృద్ధిని నిర్ణయించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. మంచి పోషకాహారం తీసుకున్న ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు.అయితే అందరూ సరైన పోషకాహారాన్ని అన్ని సమయాలలో తీసుకోలేరు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. పోషకాహారం ప్రాముఖ్యత గురించి పౌరులకు అవగాహన కల్పించడానికి ఆరోగ్యకరమైన, స్థిరమైన జీవనశైలిని అనుసరించేలా వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన శారీరక ఆరోగ్యానికి పిండి పదార్థాలు, మాంసకృతులు,కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు మొదలైనవి అత్యంత అవశ్యకం. ఇవి మానవుని శరీరంలో అవసరమైనంత స్థాయిలో లేకపోవడాన్ని పోషకాహార లోపం అనిచెప్పొచ్చు. పోషకాహార లోపం అనేది శరీరంలో అవసరమైన పోషకాల లోపాన్ని సూచిస్తుంది. అయితే అధిక పోషకాహారం అధిక పోషకాలను సూచిస్తుంది. పోషకాహార లోపంప లేదా అధిక పోషణ అనేది పెద్దలతో పోల్చితే పిల్లల్లోనే అధికంగా ఉంటుంది. పిల్లల్లో వయస్సుకు తగిన ఎత్తు లేకపోవడం,ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం, వయస్సుకు తగ్గ బరువు లేకపోవడం అనేవి పోషకాహార లోపాన్ని తెలియచేస్తాయి.ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 720 మిలియన్ల నుండి 811మిలియన్ల మంది ప్రజలు ఆకలితో బాధపడుతున్నారు.2019లో కంటే వీరు దాదాపు 161 మిలియన్లు ఎక్కువ.అలాగే 2020లో 2.4 బిలియన్ల మంది ప్రజలు అంటే ప్రపంచ జనాభాలో 30శాతం కంటే ఎక్కువ మంది, మధ్యస్థంగా లేదా తీవ్రంగా ఆహార, అసురక్షితంగా ఉన్నారు. తగిన ఆహారాన్ని సక్రమంగా పొందడంలేదు. ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలు ఉన్నప్పటికీ 2022లో ఐదు సంవత్సరాల తక్కువ వయసు ఉన్న 45 మిలియన్ల మంది పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేరని అంచనా వేయబడింది. 148 మిలియన్ల మంది వయస్సుకు తగ్గ ఎత్తులేరు.37మిలియన్ల మంది అధిక బరువు కలిగి ఉన్నారు.2030 నాటికి ఆకలి లేని ప్రపంచాన్ని సృష్టించడం అనే లక్ష్యాన్ని సాధనలో ఇవన్నీ అడ్డంకిగా నిలుస్తున్నాయి. ఇక మనదేశం పరిస్థితి చూస్తే ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపం ఉన్న పిల్లల్లో మూడింట ఒకవంతు మంది భారతీయులే ఉండటంతో, ప్రపంచంలోనే పిల్లల పోషకాహార లోపం ఉన్నవారిలో భారతదేశం ఒకటి. భారత ప్రభుత్వ జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే5 ప్రకారం ఐదేళ్లలోపు పిల్లల్లో ముప్పైఆరుశాతం మంది వయస్సుకు తగ్గ ఎత్తు, 19శాతం మంది ఎత్తుకు తగ్గ బరువు, 32 శాతం మంది వయస్సుకు తగ్గబరువు లేరని తెలిపింది. మూడుశాతం మంది అధిక బరువు కలిగి ఉన్నారు.చదువులేని తల్లులకు పుట్టిన పిల్లలు, అత్యల్ప సంపదలో ఉన్నపిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఐదు సంవత్సరాల పిల్లల్లో రక్తహీనత గలవారు 67శాతం మంది ఉన్నారు. ఈ సంఖ్య ఎన్.ఎఫ్.హెచ్.యస్ నాలుగులో 59శాతం ఉంది. 50సంవత్సరాల కంటే తక్కువ ఉన్న పురుషులలో25శాతం మంది, స్త్రీలలో 57శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. 50యేళ్లలోపు స్త్రీలలో 19 శాతం, పురుషులలో 16శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు.అయితే 24 శాతం స్త్రీలు, 23శాతం పురుషులు ఉబకాయానికి గురువుతున్నారు.అలాగే 1.38 బిలియన్ల జనాభాలో దాదాపు 40శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. మహారాష్ట్ర తర్వాత బీహార్, గుజరాత్‌లలో దేశంలోని పిల్లల్లో పోషకాహార లోపం అత్యంత దారుణంగా ఉంది. మిజోరం,సిక్కిం, మణిపూర్ వంటి అత్యల్ప పోషకాహారలోపం ఉన్న రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందిన దేశాల కంటే పోషకాహార లోపం రేట్లు చాలా ఎక్కువగా ఉన్నాయి. కారణాలలో అత్యంత ప్రధానమైనది పేదరికం.వీరిలో కొనుగోలు శక్తి తక్కువగా ఉండటం వలన సంతులిత ఆహారాన్ని తీసుకోలేకపోతున్నారు.ఒకరి సంపాదనపైనే ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తారు. ఇక కొంతమందిలో పోషకాహారం మీద తగిన చైతన్యం లేదు. అలాగే మలేరియా, అతిసారం వంటి అంటువ్యాధులు పోషకాహార లోపానికి కారణమవుతున్నాయి. గర్భంతో ఉన్నవారికి ఎక్కువ మోతాదులో పోషకాలు అవసరం.కాని వారికి సరైన అవగాహన లేక పోషకాహార లోపానికి గురవుతున్నారు. కొన్ని కుటుంబాలలో బాలురులతో పోల్చితే బాలికలు తక్కువ ఆహారాన్నితీసుకోవడం కూడా ఒక కారణం. ఇంకా అనాథ పిల్లలు, ఎవరూ లేని వృద్ధులు మొదలైనవారు ఎక్కువ శాతంలో పోషకాహారలోపానికి గురువుతున్నారు.ఇంకా గిరిజనులు, సామాజికంగా వెనుకబడినవారు. మురికివాడల్లో నివాసం ఉన్నవారు. సంచార జాతుల వారు మొదలైన వారికి తగినంత ఆర్థికపరిపుష్టి లేక సమతుల్య ఆహారాన్ని పొందలేకపోతున్నారు.ఇంకో కోణంలోచూస్తే ఎగువ మధ్యతరగతి,ఎగువ తరగతి ప్రజలలో కూడా పోషకాహార లోపం ఉంటుంది. తగినంత సంపాదన ఉన్నాకూడా వారి ఆహారపు అలవాట్లు వలన అంటే పాలిష్ చేసిన బియ్యం వాడడం, పిజ్జాలు, బర్గర్లు తినడం, పనిఒత్తిడి వలన తగిన సమయంలో ఆహారాన్ని తీసుకోలేకపోవడం మొదలైనవి కారణాలుగా చెప్పొచ్చు. దేశంలో ఈ లోపాన్ని తరిమికొట్టడానికి కేంద్ర ప్రభుత్వం చాలా పథకాలు అమలు చేస్తుంది. పోషకాహారలోపం, రక్తహీనతను తగ్గించడానికి కేంద్రం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను అమలు చేస్తుంది.

# దా'రుణ'యాప్‌లతో జీవితాలు బలి!

మోటె చిరంజీవి

రోజురోజుకు రుణయాప్‌ల అరాచకాలు పెరిగిపోతున్నాయి. తద్వారా ఎంతో మంది బాధితులు ఈ రుణయాప్‌ల మోసాలకు బలవుతున్నారు. అధిక వడ్డీలను వసూలు చేస్తున్న ఈ అక్రమ యాప్‌ల బారినపడి అనేక మంది తమ ప్రాణాలను తీసుకోవడమే కాకుండా తీవ్రఅప్పుల పాలవుతున్నారు. గడచిన ఐదేళ్లలో రుణ(లోన్)యాప్‌ల వ్యాపారం రెట్టింపు కావడంతో వాటి నిర్వాహకుల వేధింపులు కూడా పెరిగాయి. అప్పు తీసుకున్న వారి ఫోన్ నెంబర్లు, వారి ఛాయాచిత్రాలు, వారు ఎక్కడున్నారన్న సమాచారం, వారికి సంబంధించిన వీడియోలతోపాటు, తదితర వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి,వారి నెంబర్లకు పంపించి, బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. చట్టవిరుద్ధ రుణయాప్‌లు, అధికవడ్డీ రేట్లు వసూలు చేయడం, డబ్బు రికవరీ చేయడానికి బెదిరింపులకు పాల్పడడం వంటి అంశాలపై నిత్యం వివిధ మాధ్యమాల్లో చూస్తున్నాం. ఈ రుణయాప్‌లు చాలా ప్రమాదకరం. రుణయాప్ ద్వారా లోన్ ఇచ్చేముందు మనకు సంబంధించిన అన్ని వివరాలు తీసుకుంటారు. వీటికి ఎలాంటి అనుమతులు ఉండవు. ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకొని, క్షణాల్లో రుణాలు అందిస్తూనే అధిక వడ్డీలు వసూలు చేస్తున్నాయి. రుణాలు చెల్లించడంలో విఫలమైన వారిపై బెదిరింపులకు పాల్పడుతూ వారి ప్రాణాలను సైతం బలి తీసుకుంటున్నాయి.ఇలా వ్యక్తిగత సమాచారం సేకరించడం, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమే కాక భద్రతకు ప్రమాదకరమని కేంద్రం హెచ్చరిస్తున్నప్పటికీ రుణయాప్‌ల దందాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఇచ్చిన నివేదిక ప్రకారం 600కుపైగా ఫేక్ రుణయాప్‌లు అందుబాటులో ఉన్నాయని, రుణాల కోసం ఏదైనా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే ముందు యాప్ పేరు, దాని రేటింగ్, యాప్‌స్టోర్‌లో సమీక్షలు, ఇతర వివరాలను పరిశీలించాలి. భారతీయ రిజర్వుబ్యాంకు నుంచి అనుమతి పొందిన బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్ బిఎఫ్‌సి)లతో ఒప్పందం కుదుర్చుకున్న యాప్‌లు రుణాలు ఇవ్వాలి. కానీ ఇక్కడ మూతపడిన ఎన్బిఎఫ్సీలతో పొత్తు పెట్టుకుని ఆన్‌లైన్ రుణాల పేరిట అడ్డగోలుగా దందాలు చేస్తున్నాయి. బీద,మధ్యతరగతి



కుటుంబాలు.చిరు వ్యాపా రులు, యువతకు ఎలాంటి హామీ లేకుండా తక్కువ అప్పు లు ఇచ్చి,అధిక వడ్డీని వసూలు చేస్తున్నాయి.వడ్డీలు కట్టలేని పరిస్థితి ఉన్నప్పుడు వారు వారి అమూల్యమైనటువంటి ప్రాణాలను తీసుకుంటున్నారు. కానరాని లోకాలకు వెళ్త న్నారు. రుణయాపుల నిర్వాహకుల వేధింపులతో 2021లో దేశవ్యాప్తంగా 68 మంది ఆత్మహత్య చేసుకుంటే తెలంగాణలో ఈ రుణయాపుల వేధింపులతో ఐదుగురు ఆత్మహత్య చేసుకున్నారు. ఒక్క యేడాదిలోనే 2500 ఫిర్యాదులు పోలీసు స్టేషన్‌లో నమోదు కాగా ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు విచారణ చేపట్టి వీటి వెనుక కీలకపాత్ర పోషిస్తున్న చైనా జాతీయులను కూడా అరెస్టు చేసినట్లు ప్రకటించారు. పెట్టుబడుల పేరిట మోసాలకు పాల్పడుతూ రూ.903 కోట్లు కొట్టేసి అడ్డదారిలో చైనాకు పంపిన ఇద్దరిని పట్టుకున్న ఉదాంతం హైదరాబాద్‌లో వెలుగుచూసింది. ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో రుణయాప్‌ల కార్యకలాపాలు పది శాతం ఉండగా, భారత్‌లో 45శాతం,చైనాలో 28శాతం,ఫిలిప్పీన్స్, మలేషియా, థాయిలాండ్‌లో పదిశాతం ఉన్నాయి. యూట్యూబ్ వీడియోల లింకుల ద్వారా ప్లేస్టోర్‌ల ద్వారా, ఈయాప్‌లు పంపించి కొన్ని కోట్లు కొల్లగొట్టిన వారు ఉన్నారు. వారిలో అధికశాతం చైనా దేశానికి చెందినవారు. ఆన్‌లైన్ మోసాలు రుణయాప్‌ల ద్వారా సంపాదించిన డబ్బులను దొంగ పత్రాలతో ఏర్పాటుచేసిన కంపెనీల ద్వారా విదేశాలకు తరలించి, అక్కడి నుంచి చైనాకు తరలిస్తున్నారు.రుణయాపుల ద్వారా అప్పుల తీసుకున్న వారు మీ ఇంట్లో కుటుంబ సభ్యులు గాని,తల్లిదండ్రులకు గాని,భార్యబిడ్డలకు గాని తెలియచేయాలి. ఒత్తిళ్లకు తలొగ్గి అఘాయిత్యాలు చోటుచేసుకోకుండా, రుణయాప్‌ల వారు ఒత్తిడి తెస్తే పోలీసు వారిని, సైబర్ క్రైమ్ వారిని, సంప్రదించి ఫిర్యాదు చేయాలి. రుణయాప్‌ల ద్వారా అప్పులు తీసుకోవడం మాని, ఆర్బిఐ నిబంధనల ప్రకారం పనిచేసే సంస్థలవద్ద మాత్రమే అప్పు తీసుకోవాలి. ఇంత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఈ కాలంలో జాతీయ సైబర్ నేరాల ఫోరెన్సిక్ సేవలు, సైబర్ క్రైమ్ పోలీసులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఆన్‌లైన్ మోసాలను నియంత్రించడంలో పాత్రవహిస్తున్నారు.ప్రాణం ఉంటే అప్పుఈరోజు కాకపోతే రేపు కూడా తీర్చవచ్చు. కానీ ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి, అఘాయిత్యాలు చేసుకోకుండా, మనోస్థిరంతో ఉండి మీ కుటుంబానికి బాసటగా నిలవండి.

# పోలండ్ ప్రధానిగా డొనాల్డ్ టస్క్ ప్రమాణం



**వార్సా, డిసెంబరు 14:** ఎనిమిదేళ్ల కన్సర్వేటివ్‌ల పాలన తర్వాత తొలిసారిగా పోలండ్‌లో కొత్తప్రధాన మంత్రి డొనాల్డ్ టస్క్ ఆయన కేబినెట్ బుధవారం బాధ్యతలు స్వీకరించింది. అధ్యక్షుడు వీరందరిచేత ప్రమాణస్వీకారం చేయించారు. యూరోపియన్ యూనియన్ సానుకూల ప్రభుత్వంగా వచ్చిన డొనాల్డ్ టస్క్ ప్రభుత్వం ఇకపై పోలండ్ ఆర్థిక వృద్ధికి బాటలు వేస్తుందని పేరొనకంటున్నారు. తొమ్మిదేళ్లపాటు ప్రతిపక్షంలో కొనసాగిన టస్క్ ఇపుడు అధికార పగ్గాలుచేపట్టారు. ఈ సందర్భంగా అమెరికా విదేశాంగమంత్రి ఆంటోని బ్లింకెన్, జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్ వంటి యూరోపియన్ నేతలందరూ టస్క్‌ను అభినందించారు.

యూరోపియన్ యూనియన్‌లో మరోసారి పోలండ్ కీలక కేంద్రం కాగలదని పోలండ్ ఇకపై యూరోపియన్ యూనియన్‌తోపాటు పోలండ్ జర్మన్ సంబంధాలను కూడా మరింత మెరుగుపరుస్తుందని షోల్జ్ ఆశాభావం వ్యక్తంచేసారు. గత అక్టోబరు 15వ తేదీ జరిగిన ఎన్నికల్లో కొన్ని చిన్న పార్టీలు ఒకగ్రూపుగా ఏర్పడి వేరువేరు టికెట్లపై పోటీచేసి గెలిచినా టస్క్ నాయకత్వానికి మద్దతు పలికారు. దేశంలో అడుగంటిపోయిన న్యాయం, చట్టాలను మళ్లీ పునరుద్ధరించి ప్రజాస్వామ్య వ్యవస్థను కట్టుదిట్టంచేస్తామని వీరంతా పేర్కొన్నారు. ముందు రోజే టస్క్ ప్రభుత్వం విశ్వాస తీర్మానం ఆమోదం పొందింది. ఉక్రెయిన్‌కు మద్దతు ఉంటుందని, ఇతర మిత్రదేశాలతో మన సంబంధాలు మరింత ధృఢం అవుతాయని టస్క్ ఈసందర్భంగా పేర్కొన్నారు. కన్సర్వేటివ్‌ప్రభుత్వ సన్నిహితుడే అయిన దేశ అధ్యక్షుడు ఆంద్రెజ్ దుడా కేబినెట్ మొత్తంచేత ప్రమాణం చేయించారు. ఇప్పటికే ప్రభుత్వ ఏర్పాటు ఆలశ్యమయిందని చెప్పారు. యూరోపియన్ దేశాలతోసత్సంబంధాలుకొనసాగిస్తామని, అలాగేదేశంలో ప్రస్తుతం సమస్యాత్మకంగా మారిన వలసల ప్రవాహాన్ని అరికడతామని చెప్పారు. మధ్య ప్రాచ్యదేశాల నుంచి యూరోపియన్ యూనియన్‌లోకి బెలారస్, పోలండ్ తూర్పువైపు సరిహద్దునుంచి అక్రమంగా చొరబడుతున్న సంగతి తెలిసిందే. యూరోపియన్ మిత్రులు జర్మనీ, ఉక్రెయిన్‌లతోపాటు ఇతర అన్ని దేశాలతోను సత్సంబంధాలుంటాయని అన్నారు. టస్క్ కేబినెట్‌లో మాజీ విదేశాంగ మంత్రి రెడెక్ సికోర్‌స్కీ మళ్లీ అదే మంత్రిపదవికి వస్తున్నారు. న్యాయ శాఖకు అదమ్ బోద్నార్‌ను ఎంపికచేసారు. రక్షణమంత్రిగా వ్లావిస్లా కోసినియాక్ కామిష్జను నియమించారు.

నాటోలో పోలండ్ సభ్యత్వంక ఒనసాగిపుతోపాటు యూరోపియన్ యూనియన్‌తో సత్సంబంధాలను నెలకొల్పడంలో కోసినియాక్ విశేష కృషిచేసారు. సాంస్కృతిక మంత్రిగా బార్లోమిజ్ సీంకీవిక్జ నియమితులయ్యారు. మాజీ అంతర్గత వ్యవహారాల మంత్రిగా కూడా పనిచేసారు. నోబెల్ సాహిత్య బహుమతి గ్రహీత క్వొవో వాదిస్ రచయిు హెన్రీ సీంకివిక్జమనుమడే ప్రస్తుత సాంస్కృతిక మంత్రి. రాజకీయ నియంత్రణనుంచి మీడియాకు స్వేచ్ఛను కల్పించడమే తన మొదటి బాధ్యతగా పనిచేస్తానని ఆయన వెల్లడించాడు.



## లోక్‌సభ కేసు నిందితులకు ఏడురోజుల పోలీస్ కస్టడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** లోక్‌సభలోకి ప్రవేశించడం, పార్లమెంటు బయట నిరసన ప్రదర్శనలు నిర్వహించిన మొత్తం నలుగురు నిందితులను ఏడురోజులపాటు పోలీస్ కస్టడీకి అనుమతించారు. భద్రతా లోపాలను ఎత్తిచూపించిన ఈఘటనతో మొత్తం పోలీస్ విభాగం అప్రమత్తం అయింది. నిందితులందరినీ ఏడురోజులపాటు పోలీస్ కస్టడీకి కోరుతూ పోలీసులు దాఖలుచేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి అనుమతించారు. సాగర్‌శరనమ, డి.మనోరంజన్‌లను లోక్‌సభలో అదుపులోకి తీసుకోగా, నీలమ్ దేవి,అమోల్ షిండేలను పార్లమెంటు బయట అరెస్టుచేసారు. వీరిని మరింత సమగ్రంగా విచారణచేసేందుకు ఏడురోజులపాటు కస్టడీకి ఇవ్వాలని కోరారు. నలుగురినీ చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టంతోపాటు ఐపిసిలోని వివిధ సెక్షన్ల కింద అరెస్టుచేసారు. ప్రత్యేక న్యాయమూర్తి హర్‌దీప్‌కౌర్ ఎదుట నిందితులను హాజరుపరిచారు. పోలీసులు 15రోజులు కస్టడీ కోరగా న్యాయమూర్తి కేవలం వారం రోజులపాటు మాత్రమే కస్టడీకి ఆదేశించారు. నిందితులు పొగ గొట్టాలను వారి షూలలో నిక్షిప్తంచేసుకుని వచ్చారని, రెండుజతల షూలను లక్నోలో కొనుగోలు చేసి ఇక్కడకు తెచ్చారని పోలీసులు కోర్టులో నివేదిక ఇచ్చారు. పొగ గొట్టాలను ముంబయిలో కొనుగోలు చేసారని, నిందితులు కొన్ని కరపత్రాలనుకూడా తమ వెంట తెచ్చారని పోలీసులు న్యాయమూర్తికి నివేదించారు. కోర్టులో పోలీసులు తమ వాదనను వినిపిస్తూ వీరంతా కలిసి ఒక భారీ సంఘటనకు పాల్పడాలన్న ఉద్దేశ్యంతోనే లోక్‌సభలోకిప్రవేశించారని, సందర్శకుల పాస్‌లు ఇద్దరికే ఉన్నందున వారుమాత్రమే లోపలికి వచ్చారని, మిగిలిన ఇద్దరు బయటనే నిరసన తెలిపారని, వీరి అసలు ఉద్దేశ్యం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే వీరికి ఏదైనా ఉగ్రసంస్థతో లింకులు ఉన్నాయా అన్న కోణం నుంచి కూడా దర్యాప్తుచేయాల్సి ఉందని వివరించారు. పార్లమెంటుకు వచ్చేముందు వారి సన్నిహితుడు విశాల్ ఇంట్లోనే బసచేసారని, ఆతడిని కూడా గురుగ్రామ్‌లో అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ సంఘటనకు మాస్టర్‌హైండ్ లలిత్‌ఝా ప్రస్తుతం పరారీలో ఉన్నారన్నారు.

## ఓబ్రియెన్‌పై సస్పెన్షన్ వేటు

**న్యూఢిల్లీ,డిసెంబరు14:** నిన్న లోక్‌సభలో జరిగిన ఘటనపై చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టడంతో రాజ్యసభ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. దీనిలో భాగంగా తృణమూల్ ఎంపీపై ఈ సెషన్ మొత్తానికి వేటు పడింది.తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరిక్ ఒబ్రియెన్ పై రాజ్యసభలో సస్పెన్షన్ వేటు పడింది. గురువారం నుంచి ఈ శీతాలకాలం సేషన్ ముగిసేవరకు ఆయన్ను సస్పెండ్ చేస్తున్నట్లు ఎగువ సభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు.

రాజ్యసభ నిబంధనలు ఉల్లంఘించడం, వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేయడం, క్రమశిక్షణా రాహిత నయంగా వ్యవహరించడం, ఛైర్మన్‌తో వాదనకు దిగడం వంటి ప్రవర్తనే వేటుకు కారణమని జగదీప్ ధన్‌ఖడ్ పేర్కొన్నారు.నిన్న మధ్యాహ్నం ఇద్దరు వ్యక్తులు విజిటర్స్ గ్యాలరీ నుంచి లోక్‌సభలోకి దూకడంతో సభలో తీవ్ర అలజడి చెలరేగింది. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనిపై చర్చ జరగాలి గువారం సభలో ఒబ్రియెన్ డిమాండ్ చేశారు. ఇది సభలో గందరగోళానికి దారితీసింది. దీనిపై ధన్‌ఖడ్ ఆగ్రహానికి గురయ్యారు. 'డెరెక్ వెంటనే సభ నుంచి బయటకు వెళ్లిపోవాలి. సభ నిబంధనలను గౌరవించనని ఆయన చెప్పారు. ఇది తీవ్రమైన ఉల్లంఘన, ఇది సిగ్గుచేట్లు అని ఎంపీపై సస్పెన్షన్ వేటు వేస్తూ ఛైర్మన్ ప్రకటించారు.



## షాహీ ఈద్గాలో సర్వేకు అలహాబాద్ హైకోర్టు ఆదేశాలు

**అలహాబాద్,డిసెంబరు 14:** శ్రీకృష్ణ జన్మభూమి కేసులో అత్యంత కీలకమైన పరిణామం చోటు చేసుకుంది.మధురలోని షాషీ ఈద్గా కాంప్లెక్స్‌లో సర్వే నిర్వహించేందుకు అలహాబాద్ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హిందూ పక్షం 'శ్రీ కృష్ణ విరాజ్‌మాన్' తరఫున దాఖలైన పిటిషన్ పరిశీలించి కమిషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం కీలకమైన ఆదేశాలను జారీ చేసింది. ముగ్గురు న్యాయవాదాలను కమిషనర్లుగా నియమిస్తూ కోర్టునిర్ణయించింది. వివాదస్పద మసీద్ కాంప్లెక్స్‌లో సర్వే చేపట్టాలంటూ అలహాబాద్ హైకోర్టు సింగిల్ బెంచ్ జస్టిస్ మయాంక్ కుమార్ జెన్ ఆదేశాలు జారీ చేశారు. 'శ్రీకృష్ణ విరాజ్ మాన్' తరఫున దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపి ఈ ఆదేశాలు ఇచ్చారు. ఈ కేసుకు సంబంధించి మధుర డిస్ట్రిక్ కోర్టు నుంచి బదిలీ అయిన మొత్తం 18 పిటిషన్లను హైకోర్టు పరిశీలించింది. మధుర డిస్ట్రిక్ట్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న పిటిషన్లు అన్నింటినీ అందించాలని హైకోర్టు కోరింది.షాహీ ఈద్గా మజీద్ కాంప్లెక్స్‌లో అడ్వకేట్ కమిషనర్‌తో సర్వే చేయించాలంటూ తాము దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు అనుమతించినందని హిందూ పక్షం తరఫున వాదనలు వినిపించిన విష్ణు శంకర్ జైన్ చెప్పారు. సర్వేలో అనుసరించాల్సిన పద్ధతులను ఈ నె 18న ఖరారు చేయనున్నట్లు వెల్లడించారు. ఇదిలా వుండగా.. తీర్పు రానుండడం చాలామంచి విషయమని, సర్వే చాలా కీలకమవుతుందని అయోధ్య లోని శ్రీరామ్ జన్మభూమి ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ గురువారం ఉదయం వ్యాఖ్యానించారు. సర్వేలో వాస్తవాలు బయటపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## లోక్‌సభ ఘటనలో ఎనిమిది మంది సస్పెన్షన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** భద్రతా వైఫల్యం వల్లనే ముందురోజు లోక్‌సభలోకి ఇద్దరు ఆగంతకులు ప్రవేశించి పొగ గొట్టాలను వదిలారన్న అభియోగాలపై లోక్‌సభ సచివాలయం ఎనిమిది మంది సిబ్బందిని సస్పెండ్‌చేసింది. 2001లో జరిగిన ఉగ్రదాడి సరిగ్గా 22 ఏళ్ల తర్వాత అదేరోజున లోక్‌సభలో ఈసంఘటన జరగడం తీవ్ర ఆందోళనకు దారితీసిన సంగతి తెలిసిందే. సస్పెండ్ అయిన వారిలో రాంపాల్, అరవింద్, వీర్‌దాస్, గణేశ్, అనిల్, పరదీప్, విమిత్ నరేందేలు ఉన్నారు. ఢిల్లీ పోలీసులు మొత్తంగా ఆరుగురు నిందితులపై కేసునమోదుచేసింది. వీరిలో ఐదుగురిని ఇప్పటికే అదుపులోకి తీసుకుంది.

నలుగురిని కోర్టుకు హాజరుపరచగా వారిని ఏడురోజుల పోలీస్ కస్టడీకి అనుమతించారు. నిందితులందరిపైనా చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద, ఐపిసి వివిధ సెక్షన్లకింద కేసులునమోదుచేసారు. లోక్‌సభలోకి ఆగంతకుల చొరబాటు సంఘటనతో గురువారం నుంచి కఠినమైన చర్యలుచేపట్టారు. పార్లమెంటు భవనం వద్ద సమగ్ర తనిఖీలుచేస్తారు. పోలీసులు, స్టాఫ్, పార్లమెంటు సెక్యూరిటీ సమగ్ర తనిఖీల తర్వాతనే అనుమతిస్తారు.

అలాగే ఎంపిలు పాస్‌లు జారీచేయడంపైనా స్పీకర్ ఓంబిర్లా నిలిపివేత ఉత్తర్వులు జారీచేసారు. పార్లమెంటు కాంప్లెక్స్‌కు కొన్ని మీటర్ల దూరంలో ఉన్న రవాణాభవన్‌వద్దకూడా సెక్యూరిటీని ముమ్మరంచేసారు. అకనకడినుంచే బారికేడ్లు, చెకింగ్‌పాయింట్లు మొదలయ్యాయి. కృషిభవన్, ఇతర ప్రభుత్వశాఖలవద్ద కూడా ఈ బందోబస్తు ఏర్పాట్లు జరిగాయి.మంత్రిత్వశాఖల అధికారులు, మంత్రుల పిఎలు ఇతర సిబ్బందిని కూడా పార్లమెంటు ఆవరణలోని అనుమతించలేదు. ఎంపిలు మాత్రమే వచ్చే మకర్‌ద్వార్‌నుంచి వీరికి అనుమతులు నిషేధించారు. శార్దూల్‌ద్వార్‌గుండా లోపలికి రావాలని వారిని ఆదేశించారు.

## నిష్పాక్షిక దర్యాప్తు జరపాలి - సాగర్ శర్మ తల్లి ఆవేదన




**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** పార్లమెంట్ భద్రతా వైఫల్యం ఘటనపై నిందితుడు సాగర్ శర్మ తల్లి స్పందించారు. ఈ ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని ప్రధాని నరేంద్రమోడీని కోరారు. తన కుమారుడు అమాయకుడని, తప్పుదోవ పట్టించి, కుట్రలో ఇరికించారని ఆరోపించారు. సాగర్ దేశ భక్తి గల వ్యక్తిఅని చెప్పారు. 'స్నేహితున్ని కలవడానికి ఢిల్లీకి వెళుతున్నట్లు చెప్పాడు. రెండ్రోజుల్లో వస్తానని అన్నాడు. నా కొడుకుని ఎవరో కుట్రలో ఇరికించారు. ఆటో నడిపేవాడు. నాకున్నది ఒక్కగానొక్క కొడుకు. వాడే నా ఆధారం. ప్రతి రోజు దాదాపు రూ.500 వరకు సంపాదించేవాడు. చాలా అమాయకుడు. మంచి వ్యక్తిత్వం గలవాడు. దేశం పట్ల ఎప్పుడు భక్తిభావంతో ఉండేవాడు. ఇలాంటి పనులు ఎప్పుడు చేయదు. ఎవరో అతనికి ఇవన్నీ నూరిపోశారు. కుట్రలో ఇరికించారు' అని సాగర్ తల్లి రాణిశర్మ అన్నారు. కేసులో నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని సాగర్ సోదరి మహిశర్మ కోరారు. తన సోదరున్ని ఈ కేసులో ఇరికించిన వారిని కఠినంగా శిక్షించాలి అని ప్రధాని మోడీకి విన్నవించారు. నాసోదరుడు ఇంటర్ వరకు చదువుకున్నాడు. మంచి దేశ భక్తుడు. దేశ అభివృద్ధి గురించి మాట్లాడేవాడు. ఆగస్టు 15కు ఆటోపై మూడు రంగుల జెండా పెట్టుకునేవాడు అని సాగర్ సోదరి మహి శర్మ తెలిపింది. అయితే నిందితులందరూ సోషల్ మీడియా పేజీ 'భగత్ సింగ్ ఫ్యాన్ క్లబ్'తో సంబంధం కలిగి ఉన్నారని పోలీసులు తెలిపారు.

## కీలక 'కుట్రదారుడు' లలిత్ ఎక్కడ?

**న్యూఢిల్లీ,డిసెంబరు 14:** పార్లమెంట్‌లో అలజడి దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈఘటనపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. విచారణలో భాగంగా కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.18 నెలలుగా ఈ ఘటనకు ప్లాన్ చేసినట్లుసమాచారం. మొత్తంవ్యవహారంలో కోల్‌కతాకు చెందిన లలిత్ ఝాను కీలక కుట్రదారుగా అనుమానిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఘటనకు 'డిసెంబరు13 'డేట్ ఫిక్స్'చేసింది కూడా ఇతడేనని తెలుస్తోంది. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైన లలిత్ పరారీలోనే ఉన్నాడని, అతని కోసం విస్తృతంగా గాలిస్తున్నట్లు వెల్లడించాయి. రాజస్థాన్ -హరియాణా సరిహద్దులోని నిమ్రానాలో లలిత్ చివరి లోకేషన్ గుర్తించినట్లు తెలిపాయి. నిందితులకు ఉగ్ర సంస్థలతో సంబంధం ఉన్నట్లు ఇప్పటి వరకు తేలలేదని చెప్పాయి.'విప్లవ భావజాలం కలిగిన నిందితులు దేశం దృష్టిని తమవైపు ఆకర్షించేందుకుగానూ ఈ దుస్సాహసానికి పాల్పడ్డారు. తొలుత సోషల్ మీడియాలో పరిచయమైన వీరంతా .. అనంతరం ఫేస్‌బుక్‌లో ఓ ఫ్యాన్ పేజీలో చేరారు. లలిత్ సాగర్ శర్మ, మనోరంజన్‌లు గతేడాది మైసూర్‌లో కలుసుకున్నారు. అక్కడే వారు పార్లమెంటులోకి చొరబడేందుకు ప్రణాళిక రూపొందించారు. అనంతరం నీలం, అమోల్‌లను ఇందులో చేర్చుకున్నారు. లలిత్ ఝా ఈ బృందానికి నాయకత్వం వహించారు. 'జులైలో మనోరంజన్ ఢిల్లీకి వచ్చి, ఓ ఎంపీ పేరిట జారీ చేసిన విజిటల్ పాస్‌పై పార్లమెంట్ లోపలికి వెళ్లాడు అక్కడ బూట్లను తనిఖీ చేయడంలేదని గుర్తించాడు. అనంతరం డిసెంబర్ 10న ఐదుగురిని కలుసుకుని గురుగ్రామ్‌లోని విశాల్ శర్మ ఇంట్లో బసచేశారు. లలిత్, మిగతా నలుగురు కలిసి పార్లమెంటుకు వచ్చాడు. వారిలో ఇద్దరికే పాస్ లభించడంతో .. సాగర్, మనోరంజన్‌లు లోపలికి ప్రవేశించారు. నీలం, అమోల్‌లు గేటువద్ద ఉన్నారు. అంతకు ముందే నలుగురి ఫోన్‌లను లలిత్ తీసుకున్నారు. మరోవైపు ఘటనాస్థలంలో స్ప్రే చేసి రంగు డబ్బాలను అమోల్.. మహారాష్ట్రలోని కల్యాణ్ నుంచి తీసుకొచ్చాడ్ను అని చెప్పాయి. ఘటనకు సంబంధించిన వీడియోను లలిత్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## లోక్‌సభలో అలజడి ఘటన.. మాస్టర్‌మైండ్ అతడే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ప్రజాస్వామ్య దేవాలయంగా పిలిచే పార్లమెంట్‌లో బుధవారం దుండగులు సృష్టించిన అలజడి యావత్ దేశాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసింది. ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు ముమ్మర దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విచారణలో నిందితుల గురించి కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. లోక్‌సభలో పట్టుబడిన మనోరంజన్ అనే వ్యక్తే ఈ ఘటన మొత్తానికి మాస్టర్ మైండ్ అని పోలీసు వర్గాలు గురువారం వెల్లడించాయి. మనోరంజన్, సాగర్ శర్మ, నీలమ్, అమోల్ శిండె, విశాల్, లలిత్‌అనే ఆరుగురు దుండగులు ఈ ఘటనకు పాల్పడిన విషయం విదితమే. ఇందులో మనోరంజన్, సాగర్‌శర్మ లోక్‌సభలోకి చొరబడగా, నీలమ్, అమోల్ శిందే పార్లమెంట్ భవనం వెలుపల గందరగోళం సృష్టించారు. ఈ నలుగురితో పాటు వీరికి సహకరించిన విశాల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోగా లలిత్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఈ ఘటన మొత్తానికి మాస్టర్ మైండ్ మనోరంజనే అని పోలీసు వర్గాలు తాజాగా వెల్లడించాయి. కర్ణాటకలోని మైసూరుకు చెందిన మనోరంజన్, ఒక ఎంపి నుంచి పార్లమెంట్‌లో ప్రవేశానికి పాస్ తీసుకున్నాడు. సాగర్ శర్మను తన స్నేహితుడిగా పేర్కొంటూ అతడికీ పాస్ ఇప్పించాడు. అతడి పిలుపుతోనే మిగతా వారు కూడా ఈ ఆందోళనలో పాల్గొన్నారని పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. ఈ యేడాది జరిగిన బడ్జెట్ సమావేశాల సమయంలో మనోరంజన్ పార్లమెంట్ వద్ద రెక్కీ నిర్వహించినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. మనోరంజన్ తీరు నక్సల్స్ భావజాలంతో పోలి ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఈ ఘటన సమయంలో లలిత్ కూడా పార్లమెంట్ ప్రాంగణంలోనే ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పార్లమెంట్ సమీపంలో నీలమ్ అమోల్ ఆందోళన చేస్తుండగా ఆ విడియోను లలిత్ ఫోన్లో రికార్డు చేసినట్లు తెలిసింది. భద్రతా సిబ్బంది వారిని పట్టుకోగానే నిందితులందరి ఫోన్లతో లలిత్ అక్కడి నుంచి పరారైనట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ఆవిడియోను పశ్చిమబెంగాల్‌కు చెందిన ఓ ఎన్జీవో సభ్యురాలికి పంపినట్లు సమాచారం. సదరు ఎన్జీవో సభ్యురాలు ఓ మీడియాతో మాట్లాడుతూ, గతంలో లలిత్ మా ఎన్జీవోతో కలిసి పనిచేశాడు. పార్లమెంట్ వద్ద ఆందోళనలకు సంబంధించి నాకు వాట్సాప్‌లో ఓ విడియో షేర్ చేశాడు. దాన్ని వైరల్ చేయమని మెసేజ్ చేశాడు అని వెల్లడించారు.



## రూ. 7033 కోట్ల తుఫాన్ సాయం అందించండి

### కేంద్రాన్ని కోరిన తమిళ సిఎం స్టాలిన్



**చెన్నై, డిసెంబరు 14:** మిచౌంగ్ తపానుకారణంగా రాష్ట్రానికి అపారనష్టం కలిగిందని, తాత్కాలిక సాయం కింద 7033 కోట్లరూపాయలు అందించాలని, శాశ్వతప్రాతిపదికన కేంద్ర ప్రభుత్వం 12, 659 కోట్లు మంజూరుచేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కేంద్రానికి ప్రతిపాదనలు పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సాయం కింద 5060 కోట్లు అందించాలని ఇప్పటికే కోరింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రాష్ట్రంలో గతవారంలో పర్యటించి తుపానుకు దెబ్బతిన్న ప్రాంతా లను పర్యటించారు. ఆసమయంలోనే ముఖ్యమంత్రి స్టాలిన్ రాష్ట్రప్రభుత్వం మరొక సమగ్ర నివేదికనురూపొందించి పంపిస్తుందని ప్రకటించారు. పూర్తిస్థాయిలో అధ్యయనం జరిగాక సమగ్ర నివేదికలు రూపొందించి కేంద్రానికి పంపించామని, అందువల్లనే శాశ్వతసాయం కింద 12,659 కోట్లు, తాత్కాలిక తక్షణ సాయం కింద 7033 కోట్లరూపాయలు ఇవ్వాలని స్టాలిన్ విజ్ఞప్తిచేసారు. మిచౌంగ్ తుపానుతో తమిళనాడులోని సుమారు తొమ్మిదికోస్తాజిల్లాలో అతలాకుతలం అయిన సంగతి తెలిసిందే. చెన్నై మహానగరం మొత్తం వర్షపునీటమునిగిపోయింది. మోకాలిలోతు నీటిలో వాహనాలు వెళుతున్న విడియోలు సోషల్ మీడియాలో వెల్లువలా వచ్చాయి. వేలాదిమంది నిరాశ్రయులు కాగా, మొత్తం 19 మందికిపైగా చనిపోయారు. అర్హులైన వారందరికీ పరిహారాన్ని రెట్టింపుచేసిన స్టాలిన్ కేంద్రసాయం కూడా ఇతోధికంగా అందచేయాలని రాష్ట్రపర్యటనకు వచ్చిన రక్షణ మంత్రిరాజ్‌నాథ్‌సింగ్ ద్వారా కేంద్రానికి విజ్ఞప్తిచేసారు.

## 'ఆర్టికల్ 370 రద్దు' తీర్పుపై చైనా అక్కసు

**బీజింగ్, డిసెంబరు 14:** జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన 'ఆర్టికల్ 370' రద్దు రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు వెలువరించిన విషయం విదితమే. దీనిపై చైనా తన అక్కసు వెళ్లగక్కింది. అంతేకాకుండా లఢఖ్ ఏర్పాటును తాము గుర్తించట్లేదంటూ నోరు పారేసుకుంది. చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ తాజాగా మీడియా వద్ద 'ఆర్టికల్ 370' అంశాన్ని ప్రస్తావించారు. 'లఢఖ్‌ను భారత్ ఏకపక్షంగా కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేసింది. దీని మేం గుర్తించట్లేదు. ఆ తీర్పు చైనా-భారత్ సరిహద్దు పశ్చిమ భాగ వాస్తవ స్థితిని మార్చలేదు.

ఆ ప్రాంతం ఎప్పటికీ మా భూభాగమే' అంటూ ఆమె వ్యాఖ్యానించారు. అంతకుముందు కూడా చైనా ఈ విషయంపై స్పందిస్తూ పాక్ వాదనకు వంతపాడిన విషయం విదితమే. 'ఆగస్టు 5, 2019లో భారత్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలను అంతర్జాతీయ చట్టం గుర్తించలేదు. దీనికి సమర్థిస్తూ భారత సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పునకు అంతర్జాతీయంగా చట్టపరమైన విలువ లేదు' అంటూ పాక్ కారుకూతలు కూసింది. వీటిని సమర్థిస్తూ చైనా వ్యాఖ్యలు చేసింది.

'భారత్-పాక్‌ల మధ్య ఎంతో కాలంగా ఈ వివాదం కొనసాగుతోంది. ఇరు దేశాలు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలు, ద్వైపాక్షిక ఒప్పందాల ప్రకారం శాంతియుత మార్గంలో చర్చల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలి. కశ్మీర్ విషయంలో చైనా వైఖరి స్పష్టంగా ఉంది' అంటూ చైనా తన వక్రబుద్ధిని బయటపెట్టింది.

## వెనిజులాలో హైవేపై ఘోర ప్రమాదం

### 17 వాహనాలు ఢీకొన్న ఘటనలో 16 మంది మృతి

**కారకాస్, డిసెంబర్ 14:** వెనిజులాలో హైవేపై చోటుచేసుకున్న ఘోర రోడ్డుప్రమాదం 16 మందిని బలి తీసుకుంది. జాతీయ రహదారిపై వెళుతున్న ఓ ట్రక్కు భీభత్సానికి అక్కడ హృదయవిదారక దృశ్యాలు కనిపించాయి. ఈ ఘటనలో మరికొంత మంది గాయపడగా వారిలో కొందరు తీవ్ర విషమ పరిస్థితిలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఒక ట్రక్కు కారణంగా 17వాహనాలు ఒకదానిని ఒకటి ఢీకొనడంతో భారీ ప్రమాదం జరిగింది. వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీకొట్టుకోవడంతో భారీగా మంటలు చెలరేగాయి. వెనిజులాలోని స్థానిక మీడియా తెలిపిన వివరాల ప్రకారం స్థానికంగా ఉన్న ఓ హైవేపై ఈ ప్రమాదం సంభవించింది. మొదట ఓ ట్రక్కు అతివేగంగా వెళుతూ ముందు ఉన్న బస్సును, కార్లను ఢీకొట్టింది. దీంతో ఆ హైవేపై ఒక్కసారిగా ఏం జరుగుతుందో వాహనాల్లో ఉన్న వారికి అర్థం కాలేదు. ఈ ప్రమాదంలో ఒక బస్సు, పలుకార్లు సహా మొత్తం 17 వాహనాలకు మంటలు అంటుకున్నాయి. చూస్తుండగానే వాహనాలన్నీ కాలి బూడిద అయ్యాయి. దీంతో ఆ వాహనాల్లో ఉన్న ప్రయాణికులు మృత్యువాత పడ్డారు. బయటికి రాలేక లోపల మంటల్లో చిక్కుకుని చనిపోయారు. అయితే ఇప్పటివరకు ఈ ప్రమాదంలో 16 మంది మృతిచెందారని స్థానిక అధికారులు తెలిపారు. పదుల సంఖ్యలో ప్రజలు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. అందులో మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది, వైద్య సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లలో సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం ఇతర ఆసుపత్రులకు పంపించారు. ఇక చనిపోయిన మృతదేహాలను బయటికి తీసి మార్చురీలకు తరలించారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## స్పీకర్ ఓంబిర్లాను కలిసివివరణ ఇచ్చిన ఎంపి

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** లోక్‌సభలో చొరబడిన ఆగంతకులకు పాస్‌ల మంజూరుకు సిఫారసుచేసిన బిజెపి ఎంపి ప్రతాప్‌సింహా తన వివరణ ఇచ్చేందుకు బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసారు. మైసూరు ఎంపి అయిన ప్రతాప్ నిందితుల్లో ఒకరి తండ్రి తనను పార్లమెంటు చూసేందుకు విజిటర్ పాస్ ఇప్పించాలని సంప్రదించారని వెల్లడించారు. తనకుమారుడు కొత్త పార్లమెంటు భవనం చూడాలని పదేపదే కోరుతున్నాడని, అందువల్ల పాస్ ఇప్పించాలని కోరినట్లు తెలిపాడు. కుమారుడు సాగర్‌శర్మ ఎంపి పిఎతో టచ్‌లోనే ఉంటూ తరచూ పాస్‌లకోసం కోరుతూ వచ్చాడని ఎంపి స్పీకర్‌కు వివరించారు. అప్పుడే లోక్‌సభ ఎంపిగా తాను సందర్శకుల పాస్‌లు మంజూరుచేయాలని సిఫారసులేఖ ఇచ్చానన్నారు. అంతకుమించిన వివరాలు ఏమీ తనకు తెలియదని పూర్తి వాస్తవాలను వెల్లడి స్తున్నట్లు ఎంపి ప్రతాప్‌సింహా తెలిపారు. నిందితుల్లో ఇద్దరు సాగర్‌శర్మ, మనోరంజన్ లోక్‌సభ విజిటర్స్ పాస్‌లసాయంతో గ్యాలరీలో కూర్చుని ఒక్కసారిగా సభలోకి దూకి పసుపురంగు పొగవచ్చే ఏరోసాల్ కేన్‌లను వదిలారు. ఆ తర్వాత పార్లమెంటు సభ్యులు వారిని చుట్టుముట్టి భద్రతా సిబ్బందికి అప్పగించిన సంగతి తెలిసిందే.

# సీడ్ పత్తి రైతును నట్టేట ముంచిన మీచాంగ్


## - ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేయాలి -నూజివీడులో 3 వేల ఎకరాలు పైగా సాగు



నూజివీడు, ప్రభాతవార్త: నూజివీడు పరిసర ప్రాంతంలో విత్తన పత్తిని 3 వేల ఎకరాలకు పైగా రైతులు సాగు చేశారు. మీచాంగ్ తుపాను కారణంగా పత్తి పంట నేలపై పడి విరిగిపోయింది. రైతులు ఎకరానికి 50 మందికి పైగా కూలీలను పెట్టి వారి చేత పడిపోయిన పత్తి చెట్లను నిలబెట్టి మట్టి వేయడం జరిగింది. అవి వడ బడి చచ్చిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటివరకు ఎకరానికి రూ.50 వేలు వరకు ఖర్చు చేశామన్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా పత్తి పంటకు అపార నష్టం సంభవించిందని కొంతమంది రైతులు చెబుతున్నారు. నూజివీడు మండలం రావిచెర్ల, కొత్తూరు, బోరవంచ , రామన్నగూడెం, ముకొల్లుపాడు, గొల్లపల్లి, కొర్లగుంట, కాట్రేనిపాడు, ఎలమందల, సుంకొల్లు గ్రామాల్లో ఈ పంటను అత్యధికంగా సాగు చేశారు. ఈ నెల 18వ తేదీన మరో తుఫాను వస్తుందని వాతావరణ శాఖ తెలియజేయడంతో రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు. వరుస తుపానులతో పంట నష్టాలు జరుగుతుండటంతో రైతన్న గుండె బరువెక్కుతుంది. అన్ని రకాల పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేసి ఆదుకోవాలని, అదేవిధంగా విత్తన పత్తి రైతులను కూడా ప్రభుత్వ0 ఆదుకోవాలని వారు కోరుతున్నారు. గతంలో పత్తి రైతులు అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ ప్రతి ఏడాది పత్తి పంటనే నమ్ముకుని సాగు చేస్తున్నారు. పత్తి సాగుకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు ధరలు అధికంగా పెరిగాయి. రైతుల ఆదాయం మాత్రం పెరగటం లేదని వారు వాపోతున్నారు. తుఫానుకు దెబ్బతిన్న పత్తి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పంట నష్టం మంజూరు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు. నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్ , నియోజకవర్గ టిడిపి నాయకులు, రావిచర్ల సర్పంచ్ కాపా శ్రీనివాసరావు మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో విత్తనపత్తి సాగుచేసిన రైతు సోదరులందరికీ రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం మంజూరు చేయాలని కోరారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి రైతులు పెట్టుబడులు పెట్టారని పేర్కొన్నారు. రైతుకు పండిన పంట చేతికొచ్చిన తర్వాత విక్రయించుకుని పిల్లల చదువులకు, వారి వివాహాలకు, ఇతర కుటుంబ ఖర్చులకు రైతులందరూ సర్దుబాటు చేసుకుంటారు. అదే పంట నష్టం సంభవిస్తే రైతులు ఆశలు నీటిమీద రాతలుగా మిగిలిపోతాయి అన్నారు. మీ చాంగ్ తుఫాను కారణంగా రైతుల ఆశలపై నీళ్లు చల్లినట్లు అయిందన్నారు. ఇతర పంటల మాదిరిగా పత్తి రైతులకు కూడా నష్టపరిహారం చెల్లించాలన్నారు. తాము కూడా 10 ఎకరాలలో విత్తన పత్తిని సాగు చేసామని పంట మొత్తం దెబ్బతింది అన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని ప్రతి రైతు కన్నీటి బొట్టు ను తుడవాలని అన్నారు.



పశ్చిమగోదావరి,ఏలూరు



వార్త


భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం

31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

Tele No.0891-2957045, E mail : ro2.drtvpatnam@gmail.com

ఓ.ఎ.నెం.300/2017 లోని ఆర్.పి.నెం.1236/2018

1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దిరుసుమర్రు బ్రాంచ్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా (SARB, విశాఖపట్నం ద్వారా) మరియు శ్రీ నిమ్మల వీర వెంకట సత్యనారాయణ మరియు ఇతరులు మధ్యనున్న ఓ.ఎ.నెం.300/2017 నకు సంబంధించి బ్యాంక్‌లు మరియు ఫైనాన్షియల్ సంస్థల ఋణ బకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19 యొక్క సబ్-సెక్షన్ (22)కు విభాగం పరిధిలో మహారాజశ్రీ ప్రిసీడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికేట్ తేది.07.06.2022 జారీచేయబడినది మరియు దానిని అమలుపరచు నిమిత్తం పంపటమైనది.

2. రికవరీ సర్టిఫికేట్‌లో సూచించిన రూ.13,82,924.10పై. (అక్షరాల పదమూడు లక్షల ఎనభై రెండు వేల తొమ్మిది వందల ఇరవై నాలుగు రూపాయల పది పైసలు మాత్రమే)తో పాటు వడ్డీలతో కలిపి, ఖర్చులు వగైరాలు ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ (బకాయిదారులు) నుండి వసూలు చేయుటకు ఆర్.పి.నెం.1236/2018 నందలి తీర్మాణములు అమలుపరచుటకు చర్యలు చేపట్టినారు.

(సిడి-1) శ్రీ నిమ్మల వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: నరసన్న, డి.నెం.25-9-245/19, రామలక్ష్మణ నగర్, భీమవరం-534202.

(సిడి-2) శ్రీమతి నిమ్మల జయశ్రీ, భర్త: నిమ్మల వీర వెంకట సత్యనారాయణ, డి.నెం.25-9-245/19, రామలక్ష్మణ నగర్, భీమవరం-534202.

3) తేది.30-11-2023 నాటికి రూ.37,95,730.37 పై. (అక్షరాల ముప్పై ఏడు లక్షల తొంభై ఐదు వేల ఏడు వందల ముప్పై రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే)+ తేది: 30-11-2023 నుండి నెలవారీ భవిష్య వడ్డీలతో కలిపి + రికవరీ ప్రొసిడింగ్స్‌లోని అన్ని రకాల వర్తించు ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించవలసియున్నది.

4. సర్టిఫికెట్ డెటార్స్ యొక్క షెడ్యూల్డ్ ఆస్తులను క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరిచిన వెబ్‌సైట్: https://www.bankeacutions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించటమైనది. వేలం సమయం ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజు నందు 5 నిముషాలు పొడిగింపుతో సూచించబడినది అనగా వేలం ముగిసే లోగా బిడ్‌వేసినట్లయితే ఇ-వేలం ముగింపు సమయం 5 నిమిషాలు పొడిగించబడును. ఇ-వేలం తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మరియు వేలం సమయం ప్రతి ఐటమ్/షెడ్యూలు దిగువ సూచించటమైనది.

బిడ్లు దాఖలకు ఆఖరు తేది.17-01-2024 (సా॥4.00 గం॥వరకు) ఇ-వేలం తేది.19-01-2024

| షెడ్యూల్ | రిజర్వు ధర రూ.లలో | రిజర్వు ధర రూ.లలో | బయానా రూ.లలో | బిడ్డుపెంచవలసిన మొత్తం రూ.లలో | వేలం సమయం |
|---|---|---|---|---|---|
| షెడ్యూల్ | ఎ.0.19 సెంట్లు లేదా 919.60 చ॥గ॥ల ఖాళీ స్థలం | రూ. 78,16,600/- | రూ. 7,81,660/- | 10,000/- | ఉ॥11.00 గం॥ల నుండి మ॥12.00 గం॥ల వరకు |

వేలం యొక్క సమయం: వేలం సమయం ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజు నందు 5 నిముషాలు పొడిగింపుతో సూచించబడినది అనగా వేలం ముగిసే లోగా బిడ్‌వేసినట్లయితే ఇ-వేలం ముగింపు సమయం 5 నిమిషాలు పొడిగించబడును.

5. సర్వీసు ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీసు ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంప్రదించవలసిన వ్యక్తి: పి.ధరణీకృష్ణ, మొబైల్: 99481 82222, ఇ-మెయిల్: andhra@c1india.com.

6. ఆసక్తి గల బిడ్డర్లు/పాల్గొనువారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగా తెలియజేయడమైనది మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ మొదలగు వాటి కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించవలసిందిగా సలహానీయడమైనది.

7. ఆసక్తి గల బిడ్డర్లు/పాల్గొనువారు ఇ.ఎమ్.డి సొమ్మును ఆర్.టి.జి.యస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ఇ-ఆక్షన్ కలెక్షన్ అకౌంట్ నెం.31313605026, అకౌంట్ పేరు: SARB Collection Account, బ్యాంక్ & బ్రాంచ్: State Bank of India, Stressed Assets Recovery Branch, విశాఖపట్నం, IFSC Code: SBIN0006846నకు జమ చేయవలెను మరియు బిడ్ ఫారంలను పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరుతేదీ లోపల ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను పాన్‌కార్డు, చిరునామా & ఐడి ప్రూఫ్ మరియు ఇ.ఎమ్.డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకం దారునకు రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా తేది.18-01-2024 సా॥4.00 గం॥లలోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు భాద్యత వహించబడదు. క్రింది పేర్కొన్న ఆస్తులకు విడివిడిగా బిడ్డు ఫామ్‌తో సహా ఇ.ఎం.డి జమచేసిన రసీదు సమర్పించవలెను.

8. వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల వారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్థి తనిఖీ, దస్తావేజులు మరియు ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికేట్స్ పరిశీలించుటకు, షెడ్యూల్ ఆస్థి వివరాలు తెలుసుకొనుటకు శ్రీ శ్రీకాంత్, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం. 8099444378, (బ్రాంచ్ నెం.7995198451), బ్రాంచి ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in వారిని సంప్రదించవలెను. దిగువ సంతకందారు సఫలీకృత బిడ్డరు పేరున అమ్మకం నిర్ధారణ చేసిన తరువాత సదరు విజేత అయిన బిడ్డరుకు బ్యాంకు యొక్క బ్రాంచ్ హెడ్ ఆస్తిని మరియు దానికి సంబంధించిన టైటిల్ డీడ్ డాక్యుమెంట్స్‌ను అందజేస్తారు.

షెడ్యూల్

నిమ్మల వీర వెంకట సత్యనారాయణ గారి పేరున గల ఆస్తి: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం యస్ఆర్ఓ పరిధి, భీమవరం, గణపతి రాజు నగర్, సమీప డోర్ నెం.1-3-8, ఆర్‌యస్ నెం.661/1బిలోని ఎ.019 సెంట్లు లేదా 919.6 చ॥గ॥ల ఖాళీ నివాస భూమి శ్రీ నిమ్మల వీర వెంకట సత్యనారాయణ గారి పేరున గల యావదాస్తి. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.673/2008, తేది.27-02-2008, భీమవరం యస్ఆర్ఓ ప్రకారం) : హద్దులు: తూర్పు: కొండూరి సుబ్రమణ్యం గారి భూమి, పడమర: రాయలం డ్రైన్, దక్షిణం: నిమ్మల జ్యోతి గారి భూమి, ఉత్తరం: పల్లూరి మల్లపరాజు గారి భూమి.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 04వ రోజు డిసంబర్ 2023న జారీచేయబడినది).

సం/- (బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

SALE NOTICE WITH TERMS AND CONDITIONS | C1 INDIA LINK | LOCATION OF SALE NOTICE


# సంక్షేమ బాసట... అభివృద్ధి బావుటా

## నర్సాపురం నియోజకవర్గం రామన్నపాలెం లో మంత్రి జోగి రమేష్





మొగల్తూరు డిశంబర్ 14 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధికార్యక్రమంలోబాగంగా మొగల్తూరు మండలం రామన్నపాలెం ఒక్క గ్రామంలో రూ: 7.20, కోట్లు అభివృద్ధి పనులను నిర్మించి ప్రారంభించడం జరిగిందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు గురువారం అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ధ్యేయముగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పరిపాలన అందిస్తున్నారు అని మండలంలోని రామన్నపాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ వి ప్ ముదునూరి ప్రసాదరాజు , ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. రామన్నపాలెం ఆర్అండ్ బి రహదారి నుండి లక్కుపేట వరకు 1. కోటి 15, లక్షలతో నిర్మించిన ఆర్ అండ్ బి రోడ్డు, నరసా పురం ఐస్ ఫ్యాక్టరీ నుండి (వయా పితాని వారి మెరక) సీతారాంపురం ఆర్ అండ్ బి రోడ్డు వరకు రూ:2, కోట్ల 20 లక్షలతో నిర్మించిన రోడ్డు, మరియు వంతెన, రూ:21.80 లక్షలతో నిర్మించిన రామన్నపాలెం 2, రైతు భరోసా కేంద్రం, 17.50, లక్షలతో నిర్మించిన రామన్నపాలెం 2, వైయస్సార్ హెల్త్ క్లీన్ సెంటర్, పులపర్తి వారి తోట నుండి పసలదీవి ఆర్ అండ్ బి రోడ్డు వరకు రూ :2 కోట్ల 80 లక్షలతో నిర్మించిన ఆర్ అండ్ బి రహదారి రూ:40 లక్షలతో నిర్మించిన రామన్నపాలెం 1 సచివాలయం రూ17.50 లక్షలతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్ ప్రారంభించారు అనంతరం రామన్న పాలెం1 సచివాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు 30 లక్షల ఇంటి స్థలాలు ఇచ్చి22 లక్షల మందికి ఇల్లు కట్టిస్తూ 17వేల జగనన్న నూతన కాలనీలు నిర్మాణం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్నాయని ఆయన అన్నారు ఇలా ప్రతి గ్రామంలోనూ ఇల్లు నిర్మాణం జరుగుతున్నాయన్నారు. నర్సాపురం నియోజకవర్గంలో 12,500 మంది ఇల్లు నిర్మాణం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. నిత్యం అభివృద్ధిని కోరుకునే ఎమ్మెల్యే ప్రసాద రాజు అని ఆయన అన్నారు రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలో పులివెందుల తర్వాత నరసాపురం నియోజకవర్గానికి ఎక్కువ నిధులు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యంత ప్రమాణకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఒక్క రామన్నపాలెం గ్రామంలోని రూ:26 కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలు చేయటం అంటే సామాన్యమైన విషయం కాదు అన్నారు. పట్టు వదలని విక్రమార్కుడిలా అనుకున్న పని సాధించే వరకు వదలడని దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న వశిష్ట వారిది నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టనున్నారని ఆయన అన్నారు. ఫిషింగ్ హార్బర్ ఆక్వా యూనివర్సిటీ ఇలా ఎన్నో పనులకు నిధులు తీసుకుని వచ్చి పనులు చేపడుతున్న ఘనత ఎమ్మెల్యే ప్రసాదరాజు కు దక్కుతుందనిఅన్నారు. నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి భారీ



7వ పేజీలో

# 20న పోలిపల్లి లో జరిగే టిడిపి ఎన్నికల శంఖారావం సభను విజయవంతం చేద్దాం

నిడదవోలు డిసెంబర్ 14 (ప్రభాతవార్త) : ఈనెల 20వ తేదీన నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలం పోలిపల్లిలో జరగనున్న తెలుగుదేశం పార్టీ ఎన్నికల శంఖారావ సభలో నిడదవోలు నియోజకవర్గం నుండి టిడిపి కార్యకర్తలుఅత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నిడదవోలు నియోజకవర్గ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.పట్టణంలోని పంగిడి రోడ్ లో గల నందిన ఫంక్షన్ హాల్ నందు జరిగిన నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం జరుగుచున్న బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని నియోజకవర్గ క్లస్టర్,యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్ లకు, నాయకులకు మరియు కార్యకర్తలకు తగు సూచనలు చేసిన బూరుగుపల్లి శేషారావు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న నిడదవోలు జన సేన పార్టీ నాయకులు శ్రీ పోలిరెడ్డి వెంకట రత్నం , శ్రీ రంగా రమేష్ శ్రీ కాకర్ల నాని , శ్రీ వీరమల్ల బాలాజీ , మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ వెలగన సూర్యారావు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ కొమ్మిన వెంకటేశ్వరరావు రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి శ్రీ బుగ్గే శివ రామకృష్ణ నిడదవోలు నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు నల్లూరి పుష్పవతి , ఉండ్రాజవరం మండల అధ్యక్షులు శ్రీ సింహాద్రి రామకృష్ణ ,పెరవలి మండలం అధ్యక్షులు శ్రీ అతికాల రామకృష్ణమ్మ (శ్రీను)



నిడదవోలు నియోజకవర్గ క్లస్టర్,యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్ లు , నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# రేషన్ పొందని కార్డు దారులుకు ప్రతి నెల 17వ తేదీన పొందే సదుపాయం కల్పించాం : జెసి



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో ఏదైనా అనివార్య కారణాలు వల్ల రేషన్ తీసుకొని కార్డుదారుల సౌకర్యార్థం ప్రతి నెల 17వ తేదిన మధాహ్నం నుండి యండియు వాహనాన్ని సంబంధిత సచివాలయం వద్ద ఉంచి సదరు కార్డుదారులకు సరుకులు పంపిణీ చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి స్పష్టం చేశారు. ఏలూరు జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 6,30,233 కార్డుదారులందరికీ ఉచితముగా బియ్యం మరియు సబ్సిడీ ధరలపై చక్కెర, కందిపప్పు, మరియు గోధుమపిండిని ప్రతి నెల యండియు వాహనాల ద్వారా ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఇంటి వద్దనే నిత్యావసరాల పంపిణీలో భాగంగా, అధికారులు ముందుగా నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం నిత్యావసర సరుకులను లబ్ధిదారుల ఇంటి వద్ద సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇలా పంపిణీ జరుగు సమయంలో ఏదైనా అనివార్య కారణము వలన రేషన్ తీసుకొని కార్డుదారుల సౌకర్యార్థం ప్రతి నెల 17వ తేదిన మధాహ్నం నుండి యండియు వాహనాన్ని సంబంధిత సచివాలయం వద్ద ఉంచి సదరు కార్డుదారులకు సరుకులు పంపిణీ చేస్తామని తెలిపారు. డిసెంబర్ నెలకు సంబంధించి ఈ నెల రేషన్ తీసుకొని వారు 17వ తేదీన మధ్యాహ్నం నుండి సంబంధిత సచివాలయం వద్ద యండియు వాహనం ద్వారా మీ సరుకులను పొందవచ్చని, ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్న యెడల 1967 టోల్ ఫ్రీ నెంబరుకు మరియు జిల్లా పౌర సరఫరాల అధికారికి తెలపాలని జెసి లావణ్య సూచించారు.



నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ జయరాజు జన్మదిన వేడుకలు భారీగా నిర్వహించారు. వైసిపి నాయకులు స్నేహితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు పట్టణంలో కూడా చిన్న మామిడిపల్లి నుండి పడవల రేవు వరకు ఫేక్సీలు కట్టారు. ప్రభాతవార్త నరసాపురం

# సి. ఎం. సభ ఏర్పాట్లు - పొరపాట్లకు తావులేకుండావుండాలి

## - విప్ గ్రంధి శ్రీనివాస్, కలెక్టర్ పి. ప్రశాంతి

భీమవరం డిసెంబరు 14ప్రభాతవార్త : భీమవరంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లులో పొరపాట్లకు తావులేకుండా అత్యంత పగడ్బందీగా పూర్తి చెయాలని ప్రభుత్వ విఫ్, శాసనసభ్యుల గ్రంధి శ్రీనివాస్ సంబంధిత అధికార్లను కోరారు. ఈ నెల 19 వ తేదీ మంగళవారం సి .యం భీమవరం పర్యటన నేపథ్యంలో గురువారం సాయంత్రం స్థానిక బైపాస్ రోడ్ లోని గ్రంధి వెంకటేశ్వర రావు ప్రభుత్వ జూనియర్ కాలేజీ వెనుక లేఔట్ లో స్థావేదికను, లూథరన్ హైస్కూలు హెలిప్యాడ్ ను జకలెక్టరు పి.ప్రశాంతి, ఎస్పీ యు. రవి ప్రకాష్, జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి లతో కలసి గ్రంధిశ్రీనివాస్ పరిశీలించారు. సభాస్థలి సంబంధించిన మ్యాప్ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ముఖ్యమంత్రి సభాస్థలి డయాస్, ముఖ్యమంత్రి బస్, కాన్వాయ్, మంత్రులు, శాసన సభ్యులు వాహనాలు రాక, తిరిగి పార్కింగ్ చేయుడం, తదితర వాటిని ఈబృందం వారుక్షుణంగా అధ్యయనం చేశారు.ఈసందర్భంగాగ్రంధిమాట్లాడుతూ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి విద్యాదీవెన కార్యక్రమం కార్యక్రమంభీమవరంలోజరగనున్నదని తెలిపారు. పర్యటన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ గ్రౌండింగు, సభాస్థలి ఏర్పాట్లు, వాహనాలు పార్కింగు, బారికేట్లు, తదితర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చెయ్యా లన్నారు. హెలిప్యాడ్ నుండి సభాస్థలి వరకు సుందరీకరణ చెయ్యాలని, ఎక్కడ ఎటునటి లోటుపాట్లు లేకుండా ముఖ్య మంత్రి కార్యక్రమం విజయవంతం చెయ్యాలనీ కోరారు. జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మాట్లాడుతూముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలన్నారు. ఎక్కడ ఏటువంటి లోటుపాట్లు జరగకుండా అధికారులు సమన్వ యంతో, సమర్థవంతంగా పని చేయాలన్నారు. శాఖల వారిగా కేటాయించిన విధులను అధికారులు అత్యంత బాధ్యతతో నిర్వహించి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలన్నారు. సభాస్థలిలో హైడ్రోజన్ బెలూన్ ఏర్పాటు చేయాలని అందరికీ సభా ప్రాంతం తెలుస్తుందని ఆమె సూచించారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా నేరుగా మాట్లాడాలని ఆయా సమస్యలను పరిష్కరించి, ఏర్పాట్ల పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.



# చింతలపూడిలైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొనకళ్ళ రమాదేవి కంటి చూపు వైద్యం నిమిత్తం 80 వేల రూపాయలు ఆర్థిక సహాయం.

... చింతలపూడి ప్రభాత వార్త డిసెంబర్ 14.... చింతలపూడి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందరి సహాయంతో చింతలపూడి కి చెందిన కొనకల రమాదేవి అనే మహిళ కంటిచూపు కోల్పోయి ఆపరేషన్ కోసం 80,000 ఖర్చు అవుతుంది అని తెలుపగా లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 15 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమం నందు లైన్స్ క్లబ్ అధ్యక్షులు గడ్డమడుగు రాజేష్ నాయుడు, సెక్రటరీ కొత్తపూడి శేషగిరిరావు, హీరో హొూండా ఖాజా, వాసిరెడ్డి శ్రీనివాస్, చిల్లపల్లి మోహన్ రావు, అబ్బాయి, పవన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



# అంగన్వాడీ ఉద్యోగులకు సంఘీభావం

ప్రభాతవార్త నరసాపురం : నరసాపురంలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అండ్ వర్కర్స్ వారి సమస్యలు తీర్చమని చేస్తున్న 3వ రోజు ధర్నాలో వారిని కలిసి వారి సమస్యలు తెలుసుకుని ఆ సమస్యల్ని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లి వాటిని పరిష్కరించే విధంగా ముందుకు తీసుకువెళ్తాము అని వారికి హామీ ఇచ్చిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు మరియు మాజీ శాసన మండలి చైర్మన్ ఎం.ఏ షరీఫ్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



## అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు



లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 14: డీల సమ్మెకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్న్ వాడి వర్కర్లు, హెల్పర్స్ కు కనీసం వేతనం 26వేలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ డిమాండ్ చేశారు.మంగళవారం నాడు చాట్రాయి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే సమ్మెకు మద్దత్తు పలికి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ, మాట్లాడుతూ ఈ సమ్మెకు కార్మిక సంఘాలు, లబ్ధిదారులు, ప్రజాసంఘాలు, రాజకీయపార్టీలు, అభ్యుదయ ప్రజాస్వామ్య వాదుల మద్దతుతూ తెలపాలని కోరారు. బిజెపి ప్రభుత్వం పేదరికం, పోషకాహారలోపం ఆకలి సమస్యను పూర్తిగా నిర్లక్ష్యంచేసి ఐసిడిఎస్కి నామమాత్రంగా నిధులు కేటాయించిందన్నారు. పెరుగుతున్న ధరలతో ఇది ఏ మాత్రం సరిపోని నిధులతో సెంటర్స్ ఎలా నడపాలి అని ప్రశ్నించారు. ఆకలి మరణాల సూచిలో భారతదేశం 107 వ స్థానంలో ఉంది. దీని నుండి బయటపడటానికి లబ్దిదారులకి మెరుగైన ఆహారం అందించే దిశలో బడ్జెట్ కేటాయించలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ లక్ష్యానికి విరుద్ధంగా సెంటర్లు కుదించటానికి నూతన విద్యావిధానాన్ని తీసుకువచ్చి సెంటర్లను మెర్జ్ చేస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులను కుదించటానికి పోషణ ట్రాక్ యాప్ను తీసుకు వచ్చిందన్నారు. గత 48 సంఎఎల నుంచి గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు అనేక సేవలందిస్తున్న అంగన్ వాడిలకు కనీసం ఉద్యోగ భద్రత లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగలేదని,సంక్షేమ పథకాలు అమలు చెయ్యటంలేదని విమర్శలు చేశారు. , రకరకాల యాప్స్ తెచ్చి అంగన్వాడీలకు పనిభారం పెంచారని మండిపడ్డారు. సెంటర్లను బలోపేతం చెయ్యడానికి సరిపోను నిధులు కేటాయించకుండా లబ్దిదారులకి నాశిరకం సరుకులను సరఫరా చేస్తున్నారని తెలిపారు . కొత్తగా గర్భిణీలు, బాలింతలకు ఫేస్ యాప్ తీసుకొచ్చారన్నారు. ఫోన్లు పనిచేయకపోయినా, నెట్ సిగ్నల్ లేకపోయినా అమలు చెయ్యాలని అధికారులు అంగన్వాడీలను మానసిక వేదింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఈఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి. దాస్, జ్యోతి, అంగన్వాడీ సంఘం నాయకులు బీజేఎన్ కుమారి, ఈశ్వరి, మేరీ మార్తామ్మ, తదితరులు పాల్గొన్నారు.

వార్త

## విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...
ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...
భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577

## రామన్నపాలెం గ్రామంలో

స్థాయిలో రోడ్లను వేసి ప్రధాన రహదారులకు అనుసంధానం చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఎన్నో వాగ్దానాలు చేసి ఒక్క పథకం కూడా అమలు చేసిన దాఖలు లేవని అన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలు కాలంలో గత ప్రభుత్వంలో ఏమి చేశారు ఈ ప్రభుత్వంలో మన కుటుంబాలకి ఏమి మంచి జరిగింది వ్యత్యాసమును గమనించాలని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వంలో మీకు మంచి జరిగిందనుకుంటే మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో మనసుపెట్టి పని చేసే వ్యక్తి ముదునూరి ప్రసాదరాజు అని మరల ఆయన ఈ నియోజకవర్గంలో ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ మీరు ఆశించిన ప్రభుత్వం మీ ముందుకు వచ్చింది ఈ ఐదు సంవత్సరాల్లో ఏమైతే మాట ఇచ్చేమో అవి అమలు జరిగాయ లేవా అని ఆలోచించాలి అన్నారు. ఎన్నికల్లో ఎంతోమంది వాగ్దానాలు ఇస్తుంటారని ఆయన అన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటినుండి ఎంతోమంది ముఖ్య మంత్రులు పరిపాలించారని కాని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఒక వినూత్నమైన పరిపాలన అందిస్తున్నారని ఆయన అన్నారు. కులాలు మతాలు పార్టీలు తారతమ్యాలు లేకుండా ప్రజలకు ఏది అవసరమో ప్రజలు ఎక్కడ ఇబ్బందులు పడుతున్నారో అవి గుర్తించి ఐదు సంవత్సరాలు కాలంలో అందించే ప్రభుత్వం ఇది అని ఆయన అన్నారు .గ్రామాల్లో సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుని నిర్మించిన రోడ్లలో నడవడం గర్వంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జిల్లా పరిషత్ చైర్పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ రామన్నపాలెం స్కూల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని ఆమె అన్నారు. పేద పిల్లలు చదువుకు ఇబ్బందులు పడకూడదని తొమ్మిది రకముల వస్తువులతో కిట్స్ అందించడం జరుగుతుందని అన్నారు. మహిళలకు అమ్మ ఒడి చేయూత సున్నా వడ్డీ తదితర పథకాలు అందించి ఆర్థిక పరిస్థితులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో మెరుగు పరుస్తున్నరు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ పెంద్ర వీరన్న, ఆర్డీవో అచ్యుత అంబరీష్ జెడ్పిటిసి తిరుమని బాబ్జి, గ్రామ సర్పంచ్ బందిల ఎలీషా, ఎంపీటీసీ అయితం ధనలక్ష్మి, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, కర్రీ ఏసుబాబు, గృహ నిర్మాణ శాఖ ఈ ఈ బి వి రమణ, పంచాయతీరాజ్ ఈ ఈ కె రమాకాంత రావు,పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## చంద్రన్నపాలెంలో శ్రీకా కొల్లు సుదీప్ బౌ తికాయానికి నివాళులర్పించిన సొంగా రోషన్ కుమార్.



లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 14.... లింగపాలెం మండలం మఠంగూడెం గ్రామ పంచాయతీ చంద్రన్నపాలెం గ్రామంలో ఆకస్మాత్తుగా చనిపోయిన శ్రీకాకొల్లు సుదీప్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన చింతలపూడి నియోజకవర్గ టీడీపీ నాయకులు సొంగ రోషన్ కుమార్ గారు . వారితో పాటు నివాళులు అర్పించిన గ్రామ పార్టీ అధ్యక్షులు జాస్తి శ్రీనివాసరావు గారు,కిషోర్ గారు,తాళం సోంబాబు గారు, పండు గారు, పల్లి శ్రీనివాసరావు గారు, జాస్తి లక్ష్మీనారాయణ గారు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రారంభమైన ద్వారకాతిరుమల పాదయాత్ర



పెనుమంట్ర, డిసెంబర్-14, ప్రభాతవార్త: పెనుమంట్ర పరిసర గ్రామాల నుండి తేతలి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారుగా 200మంది భక్తులు మహా పాదయాత్ర లో భాగంగా ద్వారకాతిరుమలకు గురువారం బయలుదేరారు. సుమారుగా 75 కిలోమీటర్లు ఈ పాదయాత్ర సాగి స్వామివారిని దర్శించుకుంటం జరుగుతుందని సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ పాదయాత్రలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ పాదయాత్రలో పాల్గొనే భక్తులకు గురువారం ఉదయం ముదునూరుపాడు దగర ఎమ్మెల్యే, మాజీ మంత్రి, చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు భక్తులను కలసి మహా పాదయాత్రకు సంఘీభావం తెలిపారు, భక్తులతో ముచ్చటిచి జాగ్రత్తలు సూచనలు చేశారు. మధ్యాహ్నం భోజనఏర్పాట్లు ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు చేసారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నందుకు సుధీర్ రెడ్డిని శ్రీ రంగనాథరాజు అభినందించారు.

## అంగన్వాడీల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడాలి



పెనుమంట్ర, డిసెంబర్-14, ప్రభాతవార్త: అంగనవాడిల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడనాడి ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని పొ లమూరు సర్పంచ్ కాకర రాజేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా గురువారం పెనుమంట్రలో అంగన్వాడీల చేపట్టిన సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో పిల్లలకు పోషకాహారం ప్రీస్కూల్ విద్య గర్భిణీ స్త్రీలకు రక్తహీనత బాలింతల ఆరోగ్యానికి పథకం అద్భుతమైన మేలు చేస్తుందని కొనియాడారు. ఐసిడిఎస్ ఏర్పడిన తర్వాత మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గించడంలో విశేష కృషి చేసిందని దేశంలో వెనకబడిన ప్రాంతాల్లో పిల్లలకు విద్యను అందించడంలో ఎంతో మార్పు వచ్చిందని చెబుతున్న ప్రభుత్వాలు మాటలకే పరిమితమయ్యే తప్ప పనులకి దూరంగా ఉన్నాయని అన్నారు. కేంద్రం ప్రభుత్వం ఐదు కోట్ల డాలర్ ఆర్థిక వ్యవస్థను సాధిస్తామని బేటి బచావో బేటి పడావో అనే నినాదంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని అన్నారు. ఈ దేశంలో ఐదేళ్ల లోపు పిల్లలకు 75 శాతం మందికి పౌష్టికాహార లోపం ఉందని రిపోర్టు తెలుపు తున్నాయని తెలియజేశారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ప్రతి సంవత్సరం 17 లక్షల మంది పిల్లలు ప్రాణాలు కోల్పో ఉన్నారని అన్నారు. నిరంతరం పనిచేస్తున్న అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ప్రభుత్వం ప్రోత్సహించాల్సింది పోయి కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారుల లిస్టును తగ్గించడానికి పోషణ ట్కకార్ యాప్ ని తీసుకువచ్చి వచ్చిందని అన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె సుబ్బరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవసరం లేని రకరకాల యాప్ తెచ్చి అంగన్వాడీలకు పని ప్రారంభించిందని గర్భిణీలకు బాలింతలకు ఇచ్చే సరుకులు దూరం చేయడానికే పేస్ యాప్ ను తీసుకువచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హామలి కార్మికులు, జి ఆంజనేయులు, అప్పారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బల్ల చిన్న వీరభద్రరావు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల విజయ కుమార్, సిఐటియు మండల కార్యదర్శి కోడి శ్రీనివాస్ ప్రసాద్, పెనుమంట్ర మండలం అంగన్వాడి సంఘం మండల కమిటీ సభ్యులు భవాని సాయి మహాలక్ష్మి, మౌనిక, సరస్వతి ర కమిటీ సభ్యులు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిడదవోలులో డిమాండ్ల సాధనకై అంగన్వాడీల సమ్మె



నిడదవోలు డిసెంబర్ 14 (ప్రభాతవార్త) : ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ డిమాండ్లను వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ (సిఐటియు) పిలుపుమేరకు నిడదవోలు మండలంలోని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 12వ తేదీ నుండి అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం సామూహిక నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు జువ్వాల రాంబాబు మాట్లాడుతూ అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనం ఇస్తామన్న జగన్ హామీని అమలు చేయాలని లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బీమా సౌకర్యం కల్పించాలని హెల్పర్ ప్రమోషన్ వయసు 50 కి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే సూర్యకాంతం బి విక్టోరియా రత్నకుమారి జి మమత జి మాధవి యు ధనలక్ష్మి కే బోడెమ్మ తదితరులు నాయకత్వం వహించారు ఈ దీక్షా శిబిరంలో పెద్ద సంఖ్యలో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

**సంఘీభావం తెలిపిన బూరుగుపల్లి శేషారావు**

గ్రామీణ స్థాయిలో చిన్నారులకు విశేష సేవలు అందిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బూరుగుపల్లి శేషారావు జనసేన నాయకులు రంగ రమేష్ భుత్యాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీల నిరసన శిబిరాన్ని వారు సందర్శించి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ మందిరంలో భోజనశాల పనులకు శంకుస్థాపన చేసిన తపన చౌదరి



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు తూర్పువీధిలో ఓం నమశ్శివాయ శ్రీ రామ మందిరం వద్ద నూతనంగా నిర్మించనున్న భోజనశాల పనులకు తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి గురువారం శంకుస్థాపన చేశారు. కోదండరాముని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివయ్య గుడి సందు అభివృద్ధి కమిటీ ఘనంగా సత్కరించింది. 110 సంవత్సరాల క్రితం నిర్మితమైన ఈ ఆలయాన్ని దినదిన అభివృద్ధి చేస్తున్నామని, భోజనశాల నిర్మాణానికి సహకరించిన గారపాటి చౌదరికి ప్రత్యేక కృతజ్ఞతలు అని మద్దుల సత్య కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాడ సుబ్బారావు,కనిగొల్ల రాజేష్, ఓబిలి శెట్టి శ్రావణ్ కుమార్, ముద్దుల వంశీకృష్ణ, బడుపల్లి రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బధిర విద్యార్థులకు అన్నదానం నిర్వహించిన ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ అసోసియేషన్ సంస్థ సభ్యులు ఏలూరు శనివారపుపేటలోని పరివర్తన్ బధిరుల పాఠశాలకు చెందిన విద్యార్థులకు గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధి ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ నెల వృద్ధాశ్రమం, అనాధ పిల్లలు, తదితరులకు భోజన సౌకర్యం, దుస్తులు, దుప్పట్లు పంపిణీ, నిరుపేదలైన విద్యార్థులకు ఆర్థిక సహాయం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇందుకు సహకారం అందిస్తున్న తమ సంస్థ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సాయి అరవింద్ రెడ్డి మరియు పార్థసారధి రెడ్డి, ప్రభృతులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల్లో దారి దోపిడీలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్ : డిఎస్పి అశోక్ కుమార్ వెల్లడి



ప్రభాతవార్త-ఏలూరు : జాతీయ రహదారుల్లో దాడి దోపిడీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లాల నేరస్థుల ముఠాను ఎంతో చాకచక్యంగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించి గురువారం రాత్రి ఏలూరులోని పెదవేగి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెదవేగి సిఐ కే.శ్రీనివాస్ కుమార్ తో కలిసి నూజివీడు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ వివరాలు వెల్లడించారు. కృష్ణాజిల్లా విజయవాడ నగరంలోని చిట్టి బజార్ కు చెందిన గద్దల గోపి, వాగు సెంటర్కు చెందిన ముప్పిడి ఉమా మహేశ్వరరావు, కెవిఎస్ కళాశాల అడ్డ రోడ్డు ప్రాంతానికి చెందిన రామలింగం అనిల్ కుమార్, జక్కంపూడి ప్రాంతానికి చెందిన దేవాదిగా రోహిత్, వాగు సెంటర్ ప్రాంతానికి చెందిన ముప్పిడి మోహనకృష్ణతో పాటు మరో ఇరువురు బాల నేరస్తులు చెడు వ్యసనాలకు బానిసై ఒక ముఠాగా ఏర్పడ్డారు. సులువైన పద్ధతుల్లో డబ్బు సంపాదించాలనే తప్పుడు ఉద్దేశంతో ఏలూరు రూరల్, పెదపాడు, ఆత్కూరు, భవానీపురం, వీరవల్లి పోలీస్ స్టేషన్లో పరిధిలో గల జాతీయ రహదారుల్లో లారీలను అడ్డగించి లారీ డ్రైవర్లను బ్లేడుతో చంపుతామని బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి వారి వద్ద ఉన్న నగదు, సెల్ఫోన్లను అపహరించి పరారయ్యేవారు. ఈ నేపథ్యంలో ఈ నెల 10వ తేదీన పెదపాడు మండలం కలపరు ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీద లారీని అడ్డగించి డ్రైవర్ని బెదిరించి అతని వద్ద ఉన్న 3500 నగదు సెల్ ఫోన్లు తీసుకొని అక్కడి నుండి పరారయ్యారు. ఈ తరుణంలో తరచూ జాతీయ రహదారుల్లో జరుగుతున్న దారి దోపిడీలపై ప్రత్యేక దృష్టి సారించి నిందితులను అరెస్ట్ చేయాలని జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశించడంతో డిఎస్పి అశోక్ కుమార్ పర్యవేక్షణలో పెదవేగి సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెదపాడు పోలీసులు కేసు నమోదు చేసి మూడు ప్రత్యేక బృందాలను రంగంలో దింపి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టి గురువారం అమ్మపాలెం గ్రామంలో నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు వివరించారు. వద్దనుండి 7 సెల్ ఫోన్లు, 2 ఆటోలు, 1 ద్విచక్ర వాహనంతో పాటు రెండు బ్లేడ్లను, రూ.2100 నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. దాడుల్లో పాల్గొన్న ఎస్సై చల్లా కృష్ణ, హెడ్ కానిస్టేబుల్స్ పి.శ్రీనివాసరావు, కమలాకర్, కానిస్టేబుల్ నరేష్ కిషోర్ అశోక్ ప్రదీప్ సూర్యనారాయణ సుదర్శన్ లను డిఎస్పి అశోక్ కుమార్ అభినందించారు.

## అధికారులు ఫోన్ లిఫ్ట్ చేసి పుణ్యం కట్టుకోండి

### - మండల పరిషత్ సమావేశంలో ఎంపీపీ ఆగ్రహం - అధికారులు తీరు మార్చుకోవాలి

చాట్రాయి, డిసెంబర్ 14, ప్రభాతవార్త : ఫోన్ చేస్తే అధికారులు ఎత్తకపోవడం బాధాకరమని స్వయంగా తానే ఫోన్ చేసినా ఎత్తుకపోవటం పై మండల పరిషత్ అధ్యక్షురాలు లంకా నిర్మల ఆగ్రహ వ్యక్తం చేశారు. గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించగా అధికారుల తీరుపై ఆమె ధ్వజమెత్తారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు ఎంతో సేవ చేయాలని ఆలోచనతో రాజకీయాల్లో కొచ్చామని ప్రజలు తమను నమ్మి ఓట్లు వేశారని వారికి కొంచెం కూడా ఉపయోగపడకపోతే ప్రయోజనం ఏమిటి అని ప్రశ్నించారు. అన్ని శాఖల అధికారులు తీరు ఇదేవిధంగా ఉందని తీరు మార్చుకోవాలంటూ విరుచుకుపడ్డారు. దీనిపై సహచర ఎంపీటీసీ సర్పంచులు కూడా గళం కలిపి మా ఫోన్లు కూడా ఎత్తటం లేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అధికారులు చేసే పనులకు పొంతన లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బూరుగుగూడెంలో ఇల్లు కట్టిన వారికి కూడా బిల్లులు ఇవ్వకుండా తిప్పుతున్నారని ఈ విషయమై ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోను లిఫ్ట్ చేయలేదని హౌసింగ్ అధికారులపై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని ఇంచార్జ్ హౌసింగ్ ఏఈని నిలదీశారు. దీనిపై ఏఈ సమాధానం చెబుతూ వెంటనే బిల్లులు ఏర్పాటు చేస్తానని జరిగిన తప్పుకు చింతిస్తున్నట్లు చెప్పారు. జనార్దనవరం ఎంపీటీసీ పోతిరెడ్డిపల్లి కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం పారదర్శకంగా రీసర్వే నిర్వహించాలని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటే గ్రామస్థాయిలో సచివాలయ జనార్దనవరం సర్వేయర్ ఆమ్యామ్యాలు అడుగుతున్నారని ఆరోపించారు. తప్పుడు కొలతలు కొలిచి సరి చేయాలంటే ఎకరానికి 10000 ఇవ్వాలని సచివాలయ సర్వేయర్ దుర్గారావు డిమాండ్ చేస్తున్నారని మండల పరిషత్ సమావేశంలో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తానే స్వయంగా సచివాలయానికి వెళ్లి అడిగానని నీకు సమాధానం చెప్పాల్సిన పనిలేదని నన్ను ప్రశ్నించే హక్కు నీకు లేదని హేళనగా మాట్లాడాడని దీనికి మండల రెవెన్యూ అధికారులు సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. అయితే తాహసిల్దార్ సమావేశానికి రాకపోవడంతో అతనిపై చర్యలు తీసుకోవాల్సిందిగా లేఖ రాయాలని ఎండిఓ ను ఎంపీపీ ఆదేశించారు. లంచాలు లేకుండా పాలన సాగించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి పని చేస్తుంటే సచివాలయాల్లో చెయ్యి తడిపితేనే పనులవుతున్నాయని సచివాలయ ముఖ్య సిబ్బందిని కూడా ఈసారి నుండి సమావేశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. వ్యవసాయ అధికారి శివశంకర్ మాట్లాడుతూ మండలంలో పంట నష్టం అంచనా వేసి నమోదు కార్యక్రమం జరుగుతోందని చెప్పారు. దీనిపై కృష్ణారావు పాలెం ఎంపీటీసీ చింతకుంట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మా ప్రాంతంలో నమోదు సరిగ్గా జరగట్లేదు అని చెప్పగా వ్యవసాయ శాఖ సిబ్బందిని బిఎల్వోలుగా ఉండటంవల్ల కొంత జాప్యం జరిగిందని ప్రస్తుతం నమోదు కార్యక్రమం జరుగుతోందని చెప్పారు. నరసింహారావుపాలెం చనుబండ గ్రామాలలో 1980 ఎకరాలు పంట నష్టం జరిగినట్టు చెప్పారు. మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మచారి మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమం కింద పాఠశాలల అభివృద్ధి ముమ్మరంగా జరుగుతోందని ఇప్పటివరకు 1.47 కోట్లు నిధులు ఖర్చు చేశామని మరో 10 లక్షలు మంజూరు అయితే పూర్తిస్థాయిలో పనులు ముగుస్తాయని చెప్పారు. ప్రభుత్వం విద్య పట్ల తీసుకుంటున్న శ్రద్ధ గురించి సభ్యులకు సవివరంగా తెలియచెప్పారు.




## వికసితభారత్ సంకల్ప యాత్ర సద్వినియోగం చేసుకోండి. నియోజకవర్గ కన్వీనర్ జి ఆర్ కే రంగారావు



ఆగిరిపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త : ఆత్మ నిర్భర్ భారత్ స్వావలంబన భారతం సాధనలో అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే క్రమంలో అంత్యోదయ అట్టడుగు వారికి ముందుగా అందాలనే ఉద్దేశంతో అర్హులైన వారందరికీ ప్రధాన మోడీ ప్రవేశపెట్టిన పథకాలన్నీ అందేలా చూడటమే వికసిత భారతి సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశమని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ జి ఆర్ కె రంగారావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ యాత్రలో భాగంగా ఈనెల 15న నూజివీడు నియోజకవర్గంలో ప్రజా ప్రవేశించి గ్రామాల్లో తిరుగుతుందని అన్నారు. ఆ సమయంలో అధికారులు ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన వివిధ పథకాలను పనితీరును వివరిస్తారని తెలిపారు. వివక్షతో గాని మరో విధమైన కారణంతో అయినా లబ్ధి పొందని వారు అక్కడికక్కడే అర్జీలు దాఖలు చేసుకుని ప్రయోజనం పొందవచ్చు అన్నారు. అన్ని వర్గాల వారికి మోడీ అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు వివరాలు తెలుసుకొని లబ్ధి పొందాలని ఆయన కోరారు.


## హెూమియో వైద్యశాల ఆధునీకరణ



ఆగిరిపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త.: స్థానిక హెూమియో వైద్యశాలను ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ సెంటర్ గా ఆధునికరించడానికి ఆయుష్ శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ బి రాజేంద్ర కుమార్ లింగం శెట్టి గురువారం పరిశీలించారు . నేషనల్ ఆయుష్ మిషన్ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణలో మన రాష్ట్రంలో 110 ఆయుష్ డిస్పెన్సరీస్ ను ఆధునీకరణ చేయడంలో భాగంగా స్థానిక హెూమియో వైద్యశాలకు 370000 మంజూరు చేశారు. ఆ పనులు పూర్తి అవ్వడంతో నేడు అయిన వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదే ప్రాంగణంలో శిథిలావస్థలో ఉన్న భవనాన్ని పరిశీలించిన ఆయన ఆ భవనాన్ని ఆధునికరణ చేసి ఆయుర్వేద పంచకర్మ డిస్పెన్సరీగా మంజూరు చేస్తానన్నారు. ఈ భవన ఆధునీకరణకు ఐదు లక్షలు మంజూరు చేశారు. పంచకర్మ డాక్టర్ను సిబ్బందిని కావలసిన ఆయిల్స్ మందులను ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ యోగా గురువును నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు తమ వంతు సహకారం అందించాలని భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ రజిత కాంపౌండర్ ఎన్ బ్రహ్మజ్యోతి సర్పంచ్ లక్ష్మి విక్టర్ బాబు వై ప్రణీత్ పలువురు గ్రామ ప్రముఖులు అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతన్నకు ప్రభుత్వం తక్షణమే సాయం అందించాలి

### మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు



ముదినేపల్లి డిసెంబర్ 14 (ప్రభాతవార్త). రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా వరి పంటలో నష్టపోయిన రైతులకు వెంటనే ఆర్థిక సాయం అందించాలని బిజెపి మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు తెలియజేశారు. గురువారం మండలం లోని పలు గ్రామాల్లో పర్యటించి వర్షం కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు నష్టపోయిన రైతులతో మాట్లాడి ఎంత మేరకు నష్టపోయారు అన్న వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నూటికి నూరు శాతం పంట నష్టం భర్తీ చేయాలని నేను తెలియజేశారు. అనంతరం గత రెండు రోజులుగా మదనపల్లి మండల కేంద్రం వద్ద అంగన్వాడి కార్యకర్తలు చేస్తున్న సమ్మెలో వారి యొక్క డిమాండ్లను అడిగి తెలుసుకున్నారు గత ప్రభుత్వాలు రెండుసార్లుగా అంగన్వాడి కార్యకర్తలు జీతాలు పెంపుదల చేసామని ఇప్పుడు ఈ ప్రభుత్వం కనీసం వేతనాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు శోభనాద్రి చౌదరి, బిజెపి నాయకులు పైడిపాటి శివశంకర్, భసినశెట్టి కిషోర్, జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో పలు గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర.



ముదినేపల్లి డిసెంబర్ 14( ప్రభాతవార్త). కేంద్ర ప్రభుత్వం నిధులతో నడిచే పథకాలు గురించి గ్రామస్తులుకు వివరించడం జరిగింది.మోడీ పరిపాలనలో పథకాలు అమలు తీరు పై హర్షం వ్యక్తం చేసిన స్థానికులు.. జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ ద్వారా 5లక్షలు ఆరోగ్య భీమా,మరియు ఉచిత రేషన్,జలజీవన్ మిషన్ ద్వారా ఉచిత నీటి కుళాయిలకు పెయ్యేరు పంచాయితీకి 98 లక్షలు నిధులు కేంద్రం ఇచ్చిందని తెలిపారు. ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందనీ,ఉచిత రేషన్,పీఎం కిసాన్ ద్వారా రైతులు కి 6000/- రూ ఇవ్వటం జరుగతుందని,అలాగే విశ్వ కర్మ యోజన పథకం అమలులో ఉంది కావున అర్హులైన చేతి వృత్తులు వారు నమోదు చేసుకుని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న లబ్ధి పొందాలని,కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాల గురించి సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ , గ్రామ సర్పంచ్ జయమ్మ , జాస్తి చంటి బాబు,గండి రామారావు,ఎంపీటీసీ సభ్యులు,మండల అధ్యక్షులు శ్రీమతి సత్యవోలునాగలక్ష్మి మండల ప్రధాన కార్యదర్శి కొల్లిపర నాగరాజు,ఫణి మరియు మండల వివిద అధికారులు,హౌసింగ్ అధికారులు, వైద్యాధికారులు,వ్యవసాయ అధికారులు,తదితరులు పాల్గొన్నారు...

## టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం.67/2023 — తేది. 14.12.2023

ఏలూరు మార్కెట్ కమిటీ, ఏలూరు మార్కెట్ యార్డు నందు లైసెన్సు పొంది పని చేయుచున్న హమాలీలకు 2023-24 సంవత్సరమునకు ఒక్కొక్కరికి రెండు జతల యూనిఫారం నిమిత్తం టెర్రీకాట్ ఖాకీ క్లాత్ మరియు ఎర్రటి టెర్రీకాట్ హాఫ్ హ్యాండ్స్ మరియు పచ్చ షర్టులు కొరకు క్లాత్ మరియు రెండు జతలు కుట్టించి ఇవ్వడానికి ఆసక్తి గల వస్త్ర దుకాణదారుల నుండి సీలు వేసిన టెండర్లు ది.22.12.2023 మధ్యాహ్నం గం.3.00ల వరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం గం.4.00 లకు హాజరైన టెండరు దార్ల సమక్షంలో ఛైర్మన్ వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు తెరువబడునని తెలియపర్చుడమైనది. టెండరు నిబంధనలు మరియు షెడ్యూలు కొరకు కార్యాలయం పని వేళల యందు సంప్రదించగలరు.

ఛైర్మన్,
నెరుసు చిరంజీవులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఏలూరు

# అంగన్ వాడిల సమ్మెకు తెదేపా సంఘీభావం



భీమవరం డిసెంబర్ 14 ప్రభాతవార్త : భీమవరం పట్టణంలో అంగన్ వాడి ఉద్యోగుల వేతనాలు పెంచాలని నిర్వహిస్తున్న సమ్మెకు భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ మహిళ నాయకులు సంఘీభావం వ్యక్తం చేశారు.సమ్మె ప్రాంగణం వద్ద అంగన్ వాడి ఉద్యోగులను ఉద్దేశించి టిడిపి ద్వాక్రా అంగన్ వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ అంగన్ వాడి ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చని వైసీపీ ప్రభుత్వం నిరసనలు సమ్మెలు చేస్తే ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరించడం జగన్ అధికారమదానికి నిదర్శనం మన్నారు. ప్రతిపక్షనేతగా జగన్ తాను అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీలను గాలికి వదిలి అంగన్ వాడి ఉద్యోగులను మోసం చేశారని విమర్శించారు.అంగన్ వాడి ఉద్యోగులకు వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని మినీ సెంటర్స్ లను మెయిన్ సెంటర్ లుగా మార్చాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలకు పెంచి వేతనంలో 50% పెన్షన్ ఇవ్వాలని హెల్పర్స్ ప్రమోషన్ నిబంధనలు రూపొందించి 50 సంవత్సరాలు పెంచాలన్న డిమాండ్లను జగన్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.తెదేపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అంగన్ వాడి ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారానికి చంద్రబాబు దృష్టికి తీసుకువెళతామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో తెదేపా మహిళ విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ నర్సాపురం పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు సయ్యద్ నశిమాబేగం భీమవరం పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎండి షబీనా గంధం రాధ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ప్రజావ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్–2022ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అచ్యుత శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజావ్యతిరేక చట్టాలు న్యాయవ్యవస్థను నిర్వీర్యం చేసేలా ఉన్నాయని, ఇటువంటి రాజ్యాంగ విరుద్ధమైన చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జంగారెడ్డిగూడెం తహసీల్దార్ స్లీవ జోజి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తల్లాడి అశోక్‌కుమార్, ఏవీవీ.భువనేశ్వరి, మానికల సూరిబాబు, విత్తనాల రత్నరాజు, జీవీవీఆర్.శేఖర్, మాడా రామ్మోహన్‌రావు, కోటేశ్వరరావు, మాంద్రు మోహనరావు, క్రాంతి కుమార్, బాషా, శ్యామ్‌బాబు, వింజమూరి కిషోర్, దగ్గు కృష్ణ, బల్లే సాయికుమారి, కట్టా రాజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన మాదక ద్రవ్యాల రవాణా

### - డీఐజీ అశోక్‌కుమార్



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం డీఎస్పీ కార్యాలయంలో గురువారం ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించారు. ఏలూరు రేంజ్ మాదక ద్రవ్యాల రవాణా గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం బాగా తగ్గాయని మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. పండుగలను పురస్కరించుకుని అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. డీఐజీ అశోక్‌కుమార్‌తో పాటు జిల్లా ఎస్పీ దాసరి మేరీ ప్రశాంతి ఉన్నారు.









నరసాపురంలో న్యాయవాదులు గురువారం మార్కెట్ సెంటర్ లో పెద్ద ఎత్తున భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు అధ్యక్షుడు చల్ల దానయ్య నాయుడు కార్యదర్శి ఆర్ జి కుమార్ కొత్తపల్లి రమేష్ పూరెళ్ళ శ్రీనివాస్ సిపిఎం నాయకులు మహిళా అడ్వకేట్స్ పాల్గొన్నారు. చీకటి చట్టాలను జగన్ ఇప్పటికైనా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాతవార్త నరసాపురం

## 17 నుంచి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి వేడుకలు



భీమవరం డిసెంబర్ 14 ప్రభాతవార్త : ఈనెల 17వ తేదీ నుంచి 21వరకు శ్రీరాంపురంలోని శ్రీరామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం సుబ్బారాయుడు గుడిలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి కళ్యాణ మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో దండు వెంకట కృష్ణంరాజు తెలిపారు. 17న స్వామివారికి అభిషేకాలు, ధ్వజారోహణ, 18న తెల్లవారుజామున 1.30నిమిషాల నుంచి స్వామివారి దర్శనం, అభిషేకాలు, 19న తెల్లవారుజామున 4 గంటలకు స్వామివార్ల కళ్యాణం, సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చేతుల మీదుగా రధోత్సవం, 20న రాత్రి 7 గంటలకు తెప్పోత్సవం, 21న స్వామివార్లకు త్రిశూల స్నానోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని, భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులందరూ పాల్గొని స్వామి వారిని దర్శించుకోవాలని కోరారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి...

### -విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం డిసెంబర్ 14 ప్రభాతవార్త :ఈనెల 19వ తేదీన భీమవరంలో జరిగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో భీమవరం మండల పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన జరగవలసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన వర్షాల కారణంగా రద్దయిందని, అందుకే 19వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భీమవరం వస్తున్న నేపథ్యంలో ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలకడానికి ఎదురుచూస్తున్నారని ఆయన వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికలలో ఇచ్చిన హామీల న్నింటిని కూడా పూర్తిస్థాయిలో అమలు చేస్తూ ప్రజా బలాన్ని దక్కించుకున్నారని అన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా వచ్చే నెల నుండి పెన్షన్ ను పెంచుతున్నారని అన్నారు. విద్యార్థులను, రైతులను, మహిళలను ఆదుకోవడంతో పాటుగా అన్ని రంగాల వారికి కూడా మేలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని ఆయన స్పష్టం చేశారు.



## ఇంటింటికి రాంబాబు కార్యక్రమం



కాళ్ల డిసెంబర్ 14, (ప్రభాతవార్త) : రాబోయే ఎన్నికల్లో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమని..రాష్ట్ర భవిష్యత్ కాపాడుకుందాం.. బాబుతో నేను.. ఇంటింటికి రాంబాబు.. కార్యక్రమానికి స్పందన బాగుందని ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. మండలంలోని ఏలూరుపాడులో ఇంటింటికి రాంబాబు నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కాపాడాలంటే చంద్రబాబునాయుడు వల్లే అవుతుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చేస్తున్న విధి విధానాలను ప్రజలు తెలుసుకుంటున్నారని, ప్రజలంతా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆంజనేయరాజు, గుండా బత్తుల నాగేశ్వరరావు, తోట ఫణిబాబు, హరిబాబు, సత్యనారాయణ, వెంకన్న బాబు , యాళ్ల రవి, చిన్నం సురేష్, దాట్ల శ్రీనివాస్ వర్మ, సుదాబత్తుల వంశీ, నాగేశ్వరరావు, చిట్టిబాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్లలో న్యాయపోరాటం




కామవరపుకోట,డిసెంబర్14, ప్రభాతవార్త : కామవరపుకోట మండలం తాడిచెర్ల గ్రామంలో తమ భూమిని ఆక్రమించటమే గాక, తోటలోకి వెళితే తమపై దౌర్జన్యానికి పాల్పడుతుండటంతో న్యాయపోరాటానికి దిగినట్లు బాధితులు తెలుపుతున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తాడిచర్ల గ్రామానికి చెందిన ఇమ్మడి శృతికి చెందిన 3.95 ఎకరాల పామోయిల్ తోటను బాబాయ్ అయిన ఇమ్మడి రాంబాబు , వారి కుమారులు తమ పామాయిల్ తోటలోకి ప్రవేశించి దౌర్జన్యం చేస్తూ మమ్మల్ని తోటలోకి వెళ్లనివ్వకుండ చేస్తున్నట్లు తెలుపుతున్నారు.
దీనికి సంబందించి పలుమార్లు అధికారులను కలిసినప్పటికీ రాజకీయ వత్తిడి వలన తమకు ఎటువంటి న్యాయం చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇమ్మడి రాంబాబు వారి కుమారుల నుండి రక్షణ కల్పించి తమ భూమిని తమకు ఇప్పించాలని తాడిచర్ల గ్రామంలో న్యాయ పోరాట దీక్షకు పూనుకొన్నట్లు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు తెలుపుతున్నారు.

## పేద మహిళకు ఆర్థిక సాయం




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని కేతవరం గ్రామానికి చెందిన మందపాటి రామలక్ష్మి ఆర్థిక పరిస్థితిని గమనించి గురువారం కాపు సేవా సమితి ఆధ్వర్యంలో కేజీ గ్రూపు సభ్యులందరూ రూ.28వేలు, బియ్యం, ఆరు చీరలను మెట్ట ప్రాంత కాపు పెద్దలు కరాటం రాంబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడటం గొప్ప విషయమని, కేజీ గ్రూపు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాఘవరాజు ఆదివిష్ణు, దాకారపు కృష్ణ, గౌతు సత్యేంద్ర, చినమునసబు, శీలం కృష్ణంరాజు, ఆకుల రాకేష్, మోహన్, పిండి సుబ్రహ్మణ్యం, పారేపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సక్షమ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన గారపాటి



ప్రభాతవార్త–ఏలూరు : దివ్యాంగుల కోసం పనిచేస్తున్న అఖిలభారత సంస్థ సక్షమ్ 2024 క్యాలెండర్ ను తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఆవిష్కరించారు. గురువారం ఏలూరు లోని శ్రీరామ్ నగర్ లోని తపన ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన సక్షమ్ 2024 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సక్షమ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శరత్ బాబు, రాష్ట్ర సక్షమ్ సంఘటన కార్యదర్శి కృష్ణ మోహన్, ఏలూరు జిల్లా కార్యదర్శి పి సునీల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గారపాటి చౌదరి మాట్లాడుతూ ప్రతి జిల్లాలో దివ్యాంగుల సేవా కేంద్రాల ద్వారా దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు అందిస్తూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్న సక్షమ్ సేవలను కొనియాడారు.

## మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు, కేంద్ర బృందం



కాళ్ల డిసెంబర్ 14, (ప్రభాతవార్త) : మండలంలో 3878 ఎకరాల వరి పంట సాగు చేశారని తుఫాను వల్ల సుమారు1600 ఎకరాలపైగా పంట నష్టం జరిగిందని వ్యవసాయశాఖాధికారిని జయ వాసుకి తెలిపారు. నీట మునిగి మొలకెత్తిన ధాన్యాన్ని అంచనా వేసి ఇన్పుట్ సబ్సిడీ గురించి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, కేంద్ర బృందం మండలంలోని బొండాడ, బొండాడ పేట, కాళ్ళ గ్రామాల్లో పర్యటించిందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి జయవాసుకి మాట్లాడుతూసెంట్రల్ బృందం తుఫాను వల్ల నష్టపోయిన వరి పొలాలు, మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించారు. వారితో పాటు వ్యవసాయ శాఖ జేడీఏ డిస్ట్రిక్ట్ జేడీఏ జెడ్ వెంకటేశ్వరరావు భీమవరం ఏ డి ఏ శ్రీనివాస్ , డి ఎం సివిల్ సప్లైస్ టీబి శివరామకృష్ణ బొండాడ, బొండాడ పేట, కాళ్ల తిరిగి అక్కడ రైతులతో చర్చించి, శాంపిల్స్ కూడా ఏవైతే స్ప్రౌట్స్ ఉన్నాయో బాగా తడిసిపోయిన ధాన్యాన్ని శాంపుల్స్ కలెక్ట్ చేసుకోవడం జరిగిందన్నారు. సెంట్రల్ టీము డ్యామేజీ ఎంత ఎన్ని ఎకరాలు డ్యామేజ్ ఉందన్నది నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. బృందం పరిశీలించిన వివరాలు జిల్లా కలెక్టరుకు అందజేసి ప్రభుత్వం ద్వారా రైతులకు ఇన్పుట్ సబ్సిడీ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు.

## ఉమ్మడి ప్రభుత్వంలో అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తాం...!



నిడమర్రు, డిసెంబరు 14, ప్రభాతవార్త : జనసేన– టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం వచ్చాక ఖచ్చితంగా అంగన్‌వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరిస్తామని జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు భరోసానిచ్చారు. గురువారం గణపవరం మండలం సరిపల్లె, ఉంగుటూరు, నిడమర్రు, భీమడోలు గ్రామాల్లో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు ధర్మరాజు మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోవిడ్ వంటి కష్టకాలంలో అత్యంత అవసరమైన సేవలు చేసిన అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్ల న్యాయమైన కోర్కెలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి హక్కుల పరిరక్షణకై పోరాడుతున్న అంగన్‌వాడీ వర్కర్లను అరెస్టు చేస్తుందని మండిపడ్డారు, అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, మండల నాయకులు, టీడీపీ నాయకులు, జనసైనికులు, మహిళలు పాల్గొన్నారు.

## మూడవ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె




నిడమర్రు, డిసెంబరు 14, ప్రభాతవార్త : నిడమర్రులో అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె మూడవ రోజు గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా వీరి సమ్మెకు జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.హరికుమార్ రాజు సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బంది పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు నారపల్లి రమణారావు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఓగిరాల విమల, ఆర్.రామలక్ష్మి, ఎస్.నాగేశ్వరి, ఎ.నాగమణి, బి.కుమారి తదితరులు నాయకత్వం వహించారు.

## సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

భీమవరం డిసెంబర్ 14 ప్రభాతవార్త సామాజికంగా, విద్యాపరంగా ఆర్థికంగా బలహీన,వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు నగదు ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం అందించడం కోసం ప్రభుత్వం "జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం" అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి నదనిజిల్లా సాంఘిక సంక్షేమం సాధికారత అధికారి కే. శోభారాణి ఒక ప్రకటనలోతెలిపారు. యూపీఎస్సీ మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన వారికి రూ.50,వెలు నగదు ప్రోత్సాహకమ్ అందించ దానికి ఈ ఏడాది నిర్వహించినయూపీఎస్సీ మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన అర్హులైన అభ్యర్థుల నుండిదరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ఈఙ్ఞానభూమి ఏపీ జీవోవి.ఇన్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తును నమోదు చేసుకోవాలని తెలిపారు.పోర్టల్లో దరఖాస్తులను ఈనెల19లోగా నమోదు చేసుకోవాలని తెలిపారు.

## అంగన్ వాడి టీచర్లు, ఆయాల ను డిమాండ్ లు అమలు పరచాలి : ఎమ్మెల్యే నిమ్మల



పోడూరు, డిసెంబర్ 14, ప్రభాత వార్త : సేవా భావంతో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు కనీస వేతన చట్టం ప్రకారం ప్రభుత్వం జీతాలు పెంచడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో తమ న్యాయమైన కోర్కెల సాధనకై మూడు రోజులుగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా రిలే నిరాహార దీక్ష శిబిరం ను టిడిపి, జనసేననాయకులతో కలిసి ఆయన సందర్శించి సంఘీభావం వ్యక్తం చేశారు. ఆందోళనకారులతో పాటు కళ్ళకు నల్లటి రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తం చేయడంతో పాటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ న్యాయమైన కోరికల సాధనకై తలపెట్టిన పోరాటానికి టిడిపి, జనసేన కూటమి అండగా ఉంటుందని ఎమ్మెల్యే రామానాయుడు హామీ ఇచ్చారు. . వీరికి అమ్మ ఒడి, చేయూత వంటి కనీస సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. మీ న్యాయమైన కోరికలు తీరేవరకు జరిపే పోరాటానికి అండగా ఉంటామని, అప్పటికి అమలు చేయకపోతే రాబోయేది ప్రజా ప్రభుత్వమేనన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగేలా బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే రామానాయుడు హామీ ఇచ్చారు. ఆందోళన కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన ఖర్చులు తానే భరిస్తానంటూ తొలిగా రూ పదివేలును అందజేశారు. ఈ కార్యక్రమంలో పోడూరు మండల టిడిపి అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మేడిశెట్టి బుజ్జి, గుడాల ప్రసాద్, జనసేన నాయకులూ పీతాని వెంకట్, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన గెజిటెడ్ హెచ్‌ఎంలు, ఎంఈఓలకు

### డివైఈవో పదోన్నతి కల్పించాలి : డిపిఆర్టియు డిమాండ్




ప్రభాతవార్త–ఏలూరు : ఏపీ హైకోర్టు తీర్పును అనుసరించి రాష్ట్రంలో అర్హత కలిగిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులకు ఉప విద్యాశాఖ అధికారులుగా (డివైఈవో) పదోన్నతులు కల్పించాలని డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీను మాట్లాడుతూ గతంలో ఈ పదోన్నతులకు సంబంధించి విధివిధానాలు సక్రమంగా లేకపోవడం వలన ఏళ్ల తరబడి పదోన్నతులు నిలిచిపోయాయన్నారు. ప్రస్తుత హైకోర్టు తీర్పును అనుసరించి విద్యాశాఖలో పనిచేసే బోధనా అనుభవం కలిగిన సీనియర్ ప్రధానోపాధ్యాయులకు, ఎంఈఓలకు మాత్రమే డివైఈఓ పదోన్నతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధంగా చేయడం వలన విద్యా ప్రమాణాలు పెంపుదలకు ఎక్కువ అవకాశం ఉంటుందని చెప్పారు. డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలన్నారు. పాఠశాల నిర్వహణ గ్రాంట్లను వెంటనే విడుదల చేయాలన్నారు. పాఠశాలల్లో పేరుకుపోయిన కరెంటు బిల్లుల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఆర్సి డిఏ బకాయిలు, పిఎఫ్ లోన్లు, ఏపీజిఎల్ఐ లోన్లు, ఫైనల్ పేమెంట్లు ఉద్యోగ ఉపాధ్యాయ ఖాతాలకు తక్షణం జమ చేయాలన్నారు. డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర సలహాదారులు డాక్టర్ మరడాని అచ్యుతరావు మాట్లాడుతూ లోపభూయిష్టంగా ఉన్న పరీక్ష విధానంలో సమూలంగా మార్పులు చేయాలన్నారు. విద్యాశాఖ కార్యదర్శి, కమిషనర్ లు ఉపాధ్యాయులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అన్ని కేడర్లలో అర్హులైన ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతులు కల్పించాలన్నారు. సబ్జెక్ట్ టీచర్ల కొరత ఉన్న హైస్కూళ్ళలో అర్హత కలిగిన ఎస్జీటీలను సర్దుబాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధరరావు, ఉదయభాస్కర్, అజాద్, రాంబాబు, నాగేంద్ర సింగ్, ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ నూతన ఆలయ శంకుస్థాపన కార్యక్రమం



ప్రభాతవార్త కొయ్యలగూడెం : గ్రామంలో వేచియున్న ఆది పరాశక్తి శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది .కొయ్యలగూడెం లో కన్నాపురం వెళ్లే రోడ్డు పక్కన ఉన్న గ్రామ దేవత శ్రీ కనకదుర్గ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి గురువారం వ్యవసాయ పరపతి సంఘం సొసైటీ చైర్మన్ ,వైయస్సార్సీపి నాయకులు, మంతెన సోమరాజు దంపతుల చేతుల మీద శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది .సోమరాజు మాట్లాడుతూ శంకుస్థాపన కార్యక్రమం మా దంపతుల చేతులు మీదగా జరగడం ఎన్నో జన్మల అదృష్టమని ఆయన అన్నారు.

## బాధితులకు ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటాం- ఎంపీపీ గజమాల రామారావు



ప్రభాతవార్త కొయ్యలగూడెం : అగ్నికి పూర్తిగా దగ్ధమైన తాటా కు ఇల్లు బాధితులైన మాణికల వెంకటలక్ష్మి భర్త నాగేశ్వరరావు అనువారిని ,గురువారం సంఘటన స్థలం వద్ద మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గంజి మాల రామారావు ,మరియు వ్యవసాయ పరపతి సంఘం సొసైటీ చైర్మన్ మంతెన సోమరాజు ,వైఎస్ఆర్సిపి నాయకు లు దాసరి విష్ణు ,మట్ట సత్తిపండు బాధితులను కలిసి జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు .గ్రామ సర్పంచ్ మందపాటి నాగమణి ఆధ్వర్యంలో 7 వేలు విలువ గల వంట సామాగ్రి ,దుస్తులు , వంటివి అందజేసి. దినచర్యకు అవసరమైన నిత్యవసరాల కు 9,000 రూపాయల నగదును వెంకటలక్ష్మి చేతికి అందజేశారు. ఈ సందర్భంగా గంజి మల్ల రామారావు మాట్లాడుతూ అగ్నికి తాటాకిల్లు పూర్తిగా కాలిపోవడంతో సర్వము కోల్పోయి నిరాశరాలైన మానికల వెంకటలక్ష్మి నాగేశ్వరరావు కుటుంబానికి వైయస్సార్ సిపి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు. అచ్యుతాపురం గ్రామ సర్పంచ్ మద్ద పా టీ నాగమణ మాట్లాడుతూ బాధితులకు మనోధైర్యాన్ని నింపి ప్రభుత్వం తరపున తగ్గిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మందపాటి కుమారి ,వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ముమ్మడి రాంబాబు, వైయస్సార్ మండల అధ్యక్షులు గొట్టాడి నాగేశ్వరరావు, సోషల్ మీడియా కన్వీనర్ చిక్కాల దుర్గారావు, గుడి చుట్టూ సత్యనారాయణ, ముమ్మడి గోపి ,వైయస్సార్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




పాలకొల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఏపీ భూ హక్కుల చట్టానికి వ్యతిరేకంగా అర్ధనగ్న ప్రదర్శన జరిపారు. ఈ చట్టం పూర్తిగా చీకటి చట్టమని అటు న్యాయ వ్యవస్థను ఇటు రైతాంగ వ్యవస్థను కూడా దెబ్బతిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవాదుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాయకత్వం వహించారు. పాలకొల్లు ప్రభాతవార్త

# పిల్లల్ని విహారయాత్రకు పంపుతున్నారా?



డిసెంబరు నెల వచ్చిందంటే చాలు.. పాఠశాల చిన్నారులకు విహార, విజ్ఞాన యాత్రలు మొదలవుతాయి. వీటికి వెళ్తామని పిల్లలు మారాం చేస్తారు. తల్లిదండ్రులేమో అక్కడెలా ఉంటారో, అనుకోని ప్రమాదాలేమైనా చుట్టుముడతాయేమో అన్న సందేహాలతో కాదనదేస్తారు. దీంతో నొచ్చుకోవడమే కాదు.. భవిష్యత్తులో సొంత నిర్ణయాలు తీసుకోవడానికీ వెనకాడతారు. అలా కాకూడదంటే ఈ జాగ్రత్తలు చెప్పి పంపించండి. భద్రంగా తిరిగి వస్తారు. పిల్లల్ని ఏ ప్రాంతాలకు తీసుకెళ్తున్నారో? అక్కడ సౌకర్యాలు ఎలా ఉంటాయో అన్నీ ముందే తెలుసుకోండి. వారు వెళ్లే చోట ఉండేఅత్యవసర నంబర్లూ, దగ్గర్లో ఉండే మీ సన్నిహితుల వివరాలూ వంటివి అందుబాటులో ఉంచుకోండి. ఇవన్నీ మిమ్మల్ని కుదుట పరుస్తాయి.

- ఇక, చిన్నారుల విషయానికి వస్తే.. వారికి కొత్త ప్రదేశంలో ఎలా ఉండాలి? నలుగురితో ఎలా వ్యవహరించాలి? ఆపత్కాలంలో ఎలా స్పందించాలి. వంటివన్నీ ముందే తెలియజేయండి. ఇలా చేస్తే అక్కడికెళ్లాక ఇబ్బందిపడకుండా ఉంటారు.
- సాధారణంగా పిల్లలు చిన్న చిన్న బహుమతులకూ తినుబండారాలకూ ఆకర్షితులవుతారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వాటిని తీసుకోవద్దనీ, ఇతరులు చెప్పే మాటల్ని నమ్మొద్దనీ.. ఏమున్నా ఉపాధ్యాయులతో పంచుకోవాలనీ చెప్పండి. ఇలాంటి పరిస్థితులు తలెత్తితే అప్రమత్తంగా ఉంటారు.
- కొత్త ప్రదేశాలకు వెళ్లినప్పుడు..ఎక్కడో ఒకచోట సరదాగా సమయం గడుపుతుంటారు. అలా అక్కడే ఉండిపోవద్దనీ, ఒంటరిగా ఎక్కడికీ వెళ్లొద్దనీ చెప్పండి. వారు ఏం చేసినా సమూహంలోనే చేయాలనే విషయాన్నీ, లేదంటే ముంచుకొచ్చే ప్రమాదాలనూ వివరించండి. అర్థం చేసుకుంటారు.
- బయటకు వెళ్లినప్పుడు అక్కడి వాతావరణం, పరిసరాలు శుభ్రంగా ఉండకపోవచ్చు. ప్రాథమిక ఆరోగ్య సూత్రాలను చెప్పి వాటిని పాటించమనండి. ఈ రోజుల్లో పిల్లలు ఫోనుల్లో నంబర్లు సేవ్ చేసుకుంటారు. తప్ప అడిగితే చెప్పలేరు. వీలైతే వారికి అత్యవసరంగా చేయాల్సిన నాలుగు నంబర్లను చిన్న పుస్తకంలో రాసివ్వండి. రెండింటిని గుర్తుండిపోయేలా బట్టీపట్టించండి. అత్యవసర సమయంలో ఉపయోగపడతాయి. ❑

# 'ఆదివానం' నుంచి అధికార మార్గం..

**గత ముప్పై ఐదేళ్ల క్రితం ఆదివాసుల సమస్యలను ఎదిరించడానికి అడవిబాట పట్టిన 'ఆమె' నేడు అధికార పక్షంలో ఒక ముఖ్యమైన పాలనాదీశురాలు. తెలంగాణ రాజకీయ చరిత్రలో ఆమె మకుటం లేని మహారాణిగా నిలిచింది. నేటి ప్రజా ప్రభుత్వంలో ఆమె తెలంగాణ కేబినెట్ మంత్రి. ఆమె పేరే ధనసరి ఆనసూయ అలియాస్ సీతక్క. డిసెంబర్ 7న మూడో శాసన సభలో కొలువుదీరిన ఆమె. ఎల్‌బి స్టేడియంలో హర్షద్వానాల మధ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ శాసనసభలోనే ఇప్పటివరకు సీతక్క తొలిఆదివాసీ మంత్రి కావడం విశేషం.**



ములుగు ప్రజలకేకాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సీతక్కగా సుపరిచితమైన డాక్టర్ ధనసరి అనసూయ రాజకీయ రంగంలో అంచెలు అంచెలుగా ఎదుగుతూ ఇప్పుడు అధికార కాంగ్రెస్ ప్రభుత్వంలో పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రిగా కొలువుదీరారు. డాక్టర్ అనసూయ నిరుపేద గిరిజన కుటుంబంలో పుట్టింది. ఆదివాసీ కోయతెగకు చెందిన ఆమె ఉమ్మడి వరంగల్ జిల్లా ములుగు దగ్గరలోని జగ్గన్నగూడెంలో ధనసరి సమ్మక్క, సమ్మయ్య దంపతులకు 1971, జులై 9న జన్మించింది. బాల్యం నుంచి బాగా చదుకోవాలని పట్టుదలతో బడికి వెళుతున్న సందర్భంలో ఆమెకు కొన్ని ఆటంకాలు వెంబడించాయి. తన 14 ఏళ్ళ వయసులోనే అన్నయ్య సాంబయ్యను పోలీసులు అకారణంగా ఎన్ కౌంటర్ చేశారు. ఈ సంఘటనతో కలత చెందిన ఆమె ప్రజా వ్యతిరేక శక్తులను ఎదిరించడానికి 1988లో అన్నల బాట (అడవిదారి) పట్టింది. అప్పుడే ఆమె అడవిలో 'సీతక్క'గా మారిది. కొన్నాళ్ళ తర్వాత పోలీసుల చేతికి చిక్కి కొద్ది రోజులు జైలు జీవితం గడిపింది.

జైలు నుండి విడుదలయ్యాక ఇంటర్, డిగ్రీ దూరవిద్య ద్వారా పూర్తి చేసుకొని అప్పటి పరిస్థితులను బట్టి మళ్ళీ బుల్లెట్ పట్టింది. వార్ ఉద్యమంలో కమాండర్ స్థాయికి ఎదిగింది. తన సహచరుడు అయిన కొత్తగూడ మండలం మోకాళ్లపల్లికి చెందిన కుంజా రామును పెళ్లి చేసుకుంది. కుమారుడు సూర్య జన్మించాక అమ్మమ్మ ఇంట్లోనే పెట్టి ఉద్యమాన్ని, కుటుంబాన్ని వేరుగా చూసింది. 2001లో బుల్లెట్‌ను వీడి ప్రజా జీవితంలోకి ప్రవేశించింది. తన కుటుంబాన్ని చూసుకుంటూనే ప్రజా సమస్యల పరిష్కారానికి బ్యాలట్ వైపు మొగ్గు చూపింది. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ములుగు (ఎస్టీ) టికెట్‌ను సీతక్కకు కేటాయించారు. రాజకీయ అనుభవంలేని కారణంగా తిలిసారిగా (2004) ఓడిపోయింది. 2009లో మహా కూటమి నుండి తన నియోజకవర్గంలోని ప్రజలందరికి చేరువై ఎమ్మెల్యేగా గెలిచి ప్రతిపక్షంలోనూ ప్రజా పోరాటాన్ని కొనసాగించింది. తెలంగాణ అసెంబ్లీలో ఆదివాసీల తరపున అటవీ హక్కులు, గూడేం అభివృద్ధి గురించి ప్రశ్నించే గొంతుకగా మారింది. మరోవైపు ఎల్ఎల్‌బి చదువు పూర్తి చేసుకుంది. 2017 కాంగ్రెస్ పార్టీలో చేరిన సీతక్కకు ఎఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ ఎఐసిసి కమిటీలో కార్యదర్శిగా నియమించారు. తను రాజకీయ జీవితాన్ని అనుభవిస్తూ న్యాయశాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (ఎల్ఎల్ఎం) చదువుకున్నారు. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచినా ప్రతిపక్ష పాత్ర పోషించాల్సి వచ్చింది. మొక్కవోని దీక్షలాగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ మరోపక్క ఉస్మానియా యూనివర్సిటీ నుండి పొలిటికల్ సైన్స్‌లో 'తెలంగాణకు గొత్తి కోయలు వలస రావడానికి గల సామాజిక అంతరాలు' అనే అంశం మీద పి.హెచ్.డి పట్టా పొందినారు. ఎమ్మెల్యేగా ఉంటూ డాక్టరేట్ పొందిన తొలి ఆదివాసీ మహిళ మరియు డాక్టర్ సీతక్కగా రికార్డ్ సొంతం చేసుకున్నారు. 2019-20 మధ్య కరోనా మహమ్మారికి అకాలవికలమైన ఆదివాసరులు మంగపేట, వెంకటాపురం పరిధిలోని అడవిలో నిరాశ్రయులుగా మిగిలారు. బంధాలు బంధుత్వాలు తెగిపోయిన పరిస్థితుల్లోనూ 'నేనున్నా' నంటూ కాలినడక నడుస్తూ గొత్తికోయలను ఆదుకున్నది ఈ సీతమ్మ. ఈ ఏడాది ఆగస్టులో భారీ వర్షాలకు ములుగు నియోజవర్గంలోని ఏటూరునాగారం మండలం మల్యాల, కొండాయి, దొడ్ల తదితర ఆదివాసీ గ్రామాలు నీట మునిగినవి. అలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రతిపక్ష నాయకురాలి హోదాలోనూ పునరావాస సేవలు స్వశక్తితో అందించారు. ప్రభుత్వం నుండి ఆదివాసులకు ఎలాంటి సహాయం అందలేదు. తన నియోజక పరిధిలోని కొన్ని ఏజెన్సీ గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్,స్టడీ మెటీరియల్, ఎగ్జామ్స్ మెటీరియల్ పంచి పెట్టారు. అక్కడి జనాలని కదిలిస్తే మా తరంలో కాకతీయుల ఆరాచకాలపై తిరగబడ్డ వీరవనితలు సమ్మక్క సారక్కలను చూడలేదు కాని ప్రజా సమస్యలపై వీరోచితంగా పోరాడుతూ నేడు తెలంగాణ సేవకురాలిగా నిలిచిన సీతక్కను చూడటం తమ అదృష్టంగా భావిస్తున్నామ'ని ఆదివాసులు, గిరిజనేతరులు సైతం పేర్కొనటం విశేషం. 'తెలంగాణ మంత్రిమండలిలో ఇటీవల సీతక్క పంచాయతీ రాజ్, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి విధులు స్వీకరించారు. భవిష్యత్తులోనూ మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో యావత్తు తెలంగాణ ప్రజలకు సేవ చేస్తారని ప్రత్యేకించి గిరిజనలు హక్కులకు భరోసా కల్పిస్తారని ఆశిద్దాం.




**- గుమ్మడి లక్ష్మీనారాయణ**

# బీరపొట్టు కారప్పొడి



**కావల్సినవి:** బీరపొట్టు - రెండు కప్పులు సెనగపప్పు-మినపప్పు, నువ్వులు - పావుకప్పు చొప్పున ఇంగువ- చిటికెడు, ఎండుమిర్చి - ఐదారు (కావాలనుకుంటే ఇంకొన్ని వేసుకోవచ్చు.) చింతపండు- కొద్దిగా, వెల్లుల్లి రెబ్బలు - ఐదారు, కరివేపాకు - పది ఆకులు, నూనె - పావుకప్పు, ఉప్పు, తగినంత.

**తయారీ విధానం:** బాణలిలో రెండు చెంచాల నూనె వేడిచేసి బీరపొట్టును పచ్చివాసన, నీరు పోయేంత వరకూ వేయించుకోవాలి. ఇప్పుడు నువ్వుల్ని నూనె లేకుండా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. అదే బాణలిలో మిగిలిన నూనె వేడిచేసి సెనగపప్పు, మినపప్పు, ఇంగువా, ఎండుమిర్చి వెల్లుల్లి రెబ్బలు, చింత పండు, కరివేపాకు వేయించుకుని పొయ్యి కట్టేయాలి. ముందుగా బీర పొట్టును మిక్సీలో మెత్తని పొడిలా చేసుకోవాలి. తరవుకు సెనపప్పు, మినపప్పు, ఎండుమిర్చీ, వెల్లుల్లీ, కరివేపాకు, ఇంతపండు, తగినంత ఉప్పు మిక్సీలో వేసు కుని పొడిలా చేసుకోవాలి. ఈ కారాన్ని చేసిపెట్టుకున్న బీర పొట్టు పొడిలో వేసి కలిపితే సరి పోతుం ది. ఈ పొడిని వేడి వేడి అన్నం, నెయ్యి తో కలిపి తింటే రుచిగా ఉంటుంది. ఇది వారం వరకూ నిల్వ ఉం టుంది. ❑

# అతిగా పంచుకుంటున్నామా !

**ఈ డిజిటల్ యుగంలో గోప్యత పాటించడం కష్టమవుతోంది. కొంతమంది వారి వ్యక్తిగత విషయాలు, భాగస్వామితో వాళ్ల అనుబంధాన్ని సోషల్‌మీడియాలో అతిగా పంచుకుంటున్నారు. ఇలాంటి అలవాట్లు భవిష్యత్తులో ప్రమాదకర పరిస్థితులకు కారణమవుతూయంటున్నారు నిపుణులు..**



- కొందరు తరచూ వారికి సంబంధించిన విషయాలను సోషల్ మీడియాలో పోస్టు చేసి, లైక్స్, కామెంట్లు ఎన్ని వచ్చాయో, ఎవరేమంటున్నారోనని మాటిమాటికీ చెక్ చేసుకుంటుంటారు. ఇలాంటి వారు ఎదుటి వారి అభిప్రాయాలను బట్టి వాళ్ల బంధాన్ని అంచనా వేసుకుంటుంటారు. ఈ ఆలోచనా తీరు చక్కని బంధం బీటలు వారడానికి కారణం అవుతోంది.
- ఇలాంటి సంస్కృతి ఇతరులతో ఒక రకమైన పోలిక, పోటీతత్వ వాతావరణాన్ని ఏర్పరుస్తుంది. తమ బంధాన్ని అందరికీ ఒక పర్‌ఫెక్ట్, సంతోషకరమైన జంటగా చూపించాలనే తాపత్రయం ఉంటుంది. కొందరు తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపు ఉండాలనీ ఇటువంటివి చేస్తున్నారు. మరికొందరైతే తమ బంధంలోని ఎత్తుపల్లాలను ముక్కూమొహం తెలియనివారికి చెప్పి.. వాళ్ల నుంచి సలహాలు, సానుభూతి ఆశిస్తున్నారు. ఇది ఏమాత్రం మంచి మార్పుకాదు. వ్యక్తిగత విషయాలు పోస్ట్ చేయటానికి ఎటువంటి హద్దులూ పెట్టుకోకుండా ఇలా చేయడం వల్ల సంతోషంగా ఉన్న బంధాన్ని చేజేతులా విచ్ఛిన్నంచేసుకున్నవారు అవుతారు.
- కొందరు తమ పాత స్నేహితులకు.. ప్రస్తుత వీరి జీవితం ఎలా ఉందో తెలియజేయాలనే ఉద్దేశంతో కూడా ఇలా అతిగా పంచుకుంటుంటారు. ఇవన్నీ తమ వ్యక్తిగత విషయాలని తెలియనివారికి తెలియచెప్పి కోరి కష్టాలు తెచ్చుకున్నట్టు అవుతుంది. అందుకే సోషల్ మీడియాలో వ్యక్తిగత జీవితం గురించి పంచుకునేటప్పుడు కచ్చితమైన హద్దులు నిర్మించుకోండి. ❑

# ఉల్లిపొట్టుతో ఆరోగ్యం..




**ఇంట్లో వంటచేసేటప్పుడు కచ్చితంగా ఉల్లిపాయ వేయాల్సిందే. తర్వాత వాటి పొట్టుని పారేస్తాం. కానీ దాంతో ఇతరత్రా ఆరోగ్య ప్రయోనాలూ ఉన్నాయి. అవేంటో చూసేద్దాం.**

- కొన్ని సార్లు అలర్జీల కారణంగా పాదాలు దురద పెడుతుంటాయి. అలాంటప్పుడు ఉల్లి, వెల్లుల్లి పొట్టును గోరువెచ్చని నీటిలో వేసి పాదాలను ఆ నీటిలో ఉంచితే చాలు. దీనిలోని యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తాయి.
- చాలామందిలో నిద్రలేమి సమస్య ఉంటుంది. దాన్ని తగ్గించడానికి ఉల్లిపొట్టు ఉపయోగపడుతుంది. దీనిలోనూ పోషకాలూ, ఖనిజాలూ నిండుగా ఉంటాయి. ఒక కప్పు నీటిని వేడి చేసి అందులో ఉల్లిపొట్టు వేసి మూడు నిమిషాలు మరగనివ్వాలి. అందులో కాస్త నిమ్మకాయరసం, తేనె జోడించి ఆరోగ్యకరమైన టీని ఆస్వాదించవచ్చు.ఇది ఇంద్రియాలను శాంతపరిచి, కమ్మని నిద్రని అందిస్తుంది. ఆ. పొట్టు మరిగించిన నీళ్ల క్రిమిసంహారకంగా పనిచేస్తాయి. గొంతులో నొప్పి, మంటను తొలగిస్తాయి. శ్వాసకోశ సమస్యలు రాకుండా ఉంటాయి. గొంతు ఇన్‌ఫెక్షన్లు రావు. ❑

## చెలి చిట్కా

ఇడ్లీలకి మినపప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి.❑

# ముగ్గులకు ఆహ్వానం



ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడు తున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది... **సూచనలు**

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:**
**ఎడిటర్, వార్త (చెలిడెస్క్),**
**396, డిబిఆర్ మిల్స్‌రోడ్,**
**లోయర్‌ట్యాంక్‌బండ్,**
**హైదరాబాద్- 500080.**
**మెయిల్ :**
**cheli@vaartha.com**

# సనాతన ధర్మం ఉత్తమ మార్గం !

**అన్ని ధర్మములు కంటే సనాతన ధర్మం గొప్పది మానవ జీవితం విలువలు గురించి ప్రభోదించే ప్రధాన సందేశం ఈ సనాతన ధర్మం ఈ నడవడికను అనుసరించడంతో ఉత్తమ సుగుణాలు అలవర్చుకోవాలి. అందుకే మానవుడు అందరూ మసలుకోవాలి. అప్పుడే ఈ జీవితానికి సార్థకత అని గ్రహించాలి. విలువైన మానవ జీవితం యొక్క విలువలు తెలుసుకోవాలి. ఈ లోకంలో ఏదీ శాశ్వతం కాదు. అని అందరూ గ్రహించాలి. శాశ్వతం కాని ఈ దేహంపై మోహం ఎందులకు ఇతరుల**



నాతన ధర్మం పాటించాలి దైనందిక జీవనంలో మానవుడు సత్య, ధర్మ, శాంతి, ప్రేమలతో ప్రతి నిత్యం మసలుకోవాలి. సానతన ధర్మంతో ప్రతి నిత్యం ఉండడం మానవుడు అలవాటు చేసుకోవాలి. ఇతరుల క్షేమం కోరుకోవాలి. దయా గుణం, ధర్మ గుణం, దానగుణం కలిగి ఉండాలి. ఇతరులు క్షేమం కోరుకోవాలి. దయా గుణం, ధర్మ గుణం, దాన గుణం కలిగి ఉండాలి. అట్టివారు విశ్వ వ్యాప్తంగా కీర్తింపబడతారు. మహనీయులు చరిత్ర సనాతన ధర్మంతో ముడిపడి వున్నది. మనిషిని ఉన్నత స్థానంలో నిలబెడుతుంది. మానవత్వంతో సేవ కోసం మనం కొంత సమయం కేటాయించాలి. తన స్వార్థం, తన వారు, తన అనేది వదులుకోవాలి అన్న నగ్న సత్యం సనాతన ధర్మం మనకు ప్రభోదిస్తుంది. మహనీయులు స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంస బోధనలలో మనకు ఇవే కనిపిస్తాయి. వినిపిస్తాయి. సర్వ ధర్మములలో సనాతన ధర్మం ఒకటి. ధర్మరాజు సనాతన ధర్మం పాటించి లోకానికి ధర్మరాజు అయ్యాడు. సత్యం పాటించిన వారందరూ సానతన ధర్మం విశిష్టత తెలుసుకోగాలిగారు. అట్టి సనాతన ధర్మం మనం కాపాడాలి. హిదూ సంస్కృతికి నిదర్శనం సనాతన ధర్మం.

**- ఎల్ ప్రఫుల్ల చంద్ర**

ఆధ్యాత్మికం

# ముఖాన్ని మెరిపించే సబ్జా గింజలు



**సబ్జాగింజలు ఆరోగ్యాన్నే కాదు.. అందాన్నీ పరిరక్షిస్తాయి. ఒమెగా ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉండే ఈ గింజలు ముఖాన్ని మెరుపులీనేలా చేస్తాయి.**

రెండు చెంచాల పాలల్లో కాసిని సబ్జా గింజలను వేసి అరగంట నాననివ్వాలి. తర్వాత వాటికి చెంచా తేనె కలిపి మెత్తగా అయ్యేలా మిక్సీ పట్టుకోవాలి. ముఖాన్ని శుభ్రపరిచి ఈ మిశ్రాన్ని రాయాలి. పది నిమిషాలు ఆరనిచ్చి గోరువెచ్చని నీటితో కడగాలి. వీటిలో ఉండే విటమిన్ ఇ, పాలీఫినాల్స్, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు ముఖంపై మచ్చలు, కంటి కింద నల్లని వల యాలను తగ్గస్తాయి. చర్మాన్ని పొడిబారకుండా కాపాడతాయి. వారానికొకసారి వేసే ఆ మాస్క్ ముఖాన్ని మెరిసేలా చేస్తుంది. ఈ మాస్క్‌తో మృతకణాలు తొలగుతాయి. యాంటీ బ్యాక్టీరియల్ గుణాలున్న తేనె చర్మాన్ని ఆరోగ్యంగా మృదువుగా మారిస్తే, కలబంద

**కలబందతో...** రెండు చెంచాల సబ్జా గింజలను పావుకప్పు గోరువెచ్చని పాలల్లో అరగంట నాననివ్వాలి. ఇందులో చెంచా చొప్పున తేనె, కలబంద గుజ్జు, నిమ్మరసం కలిపి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. ఇప్పుడు ముఖాన్ని శుభ్రం చేసి.. బ్రష్‌తో ఈ మిశ్రాన్ని రాయాలి. ఆపై 20 నిమిషాలాగి మర్దనా చేస్తూ, గోరువెచ్చని నీటితో కడిగేయాలి. మచ్చలను దూరం చేసి ముఖానిక అద్దంలాంటి మెరుపునిస్తుంది. నిమ్మరసంలోని సి విటమిన్ చర్మానికి మెరుపుతో పాటు స్కిన్‌టోన్‌నూ మెరుగుపరుస్తుంది.యాంటీబయాటిక్‌గా పనిచేసి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ❑



## కెరీర్ చివరి టెస్ట్‌మ్యాచ్‌లో

# వార్నర్ టాప్ రికార్డ్

**పెర్త్:** మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లోభాగంగా పెర్త్ వేదికగా పాకిస్థాన్ జట్టుతో జరిగిన తొలి టెస్ట్‌లో ఆతిథ్య ఆసీస్ జట్టు పైచేయి సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆసీస్ డేవిడ్ వార్నర్ 26వ టెస్ట్ శతకంతో విజృంభించింది. 211 బంతుల్లో 164 పరుగులుచేసి వార్నర్ రికార్డు సృష్టించాడు. వీటిలో 16 ఫోర్లు, నాలుగు సిక్స్‌లు కూడా ఉన్నాయి. తొలిరోజు ఆటముగిసే సమయానికి 85 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 346 పరుగులుచేసింది. వార్నర్‌శతకానికి ఉస్మాన్ క్వాజా 41, స్టీవ్‌స్మిత్ 31, ట్రావిస్ హెడ్ 40పరుగులతో ఓమోస్తరు ఇన్నింగ్స్ తోడయ్యాయి. ఆసీస్ తొలిరోజే భారీ స్కోరుచేసింది. ఆటముగిసే సమయానికి మిచెల్ మార్ష్ 15, అలెక్స్ కానయరీ 14 క్రీజ్‌లో ఉన్నారు. పాక్ బౌలర్లలో అమీర్‌జమాల్ రెండువికెట్లు, షాహీన్ అఫ్రిది, ఖుర్రమ్ షెహజాద్, ఫహీఫ్ అస్రాఫ్‌లు తలో వికెట్‌తీసారు. తన కెరీర్ చివరిదశలో డేవిడ్ వార్నర్ శతకంతో రికార్డు సృష్టించాడు. డబుల్ సెంచరీదిశగా వెళ్లిన వార్నర్ ఇమామ్ ఉల్‌హక్‌కు క్యాచ్ ఇచ్చి 164 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలుచేసిన క్రికెటర్‌గా మొదటిస్థానంలో నిలిచాడు. డేవిడ్ వార్నర్ 49, సచిన్ టెండూల్కర్ 45, క్రిస్‌గేల్ 42, సనత్‌జయసూర్య41, మాథ్యూ హేడెన్ 40, రోహిత్‌శర్మ 40 సెంచరీలుచేసారు. ఇక ఆసీస్ తరపున టెస్టుల్లో అత్యధిక పరుగులుచేసిన ఆటగాళ్ల జాబితాలో రికీపాంటింగ్ 13,378, అలెన్‌బోర్డర్ 11174, స్టీవ్‌వా 10,927, స్టీవ్‌స్మిత్ 9351, డేవిడ్ వార్నర్ 8651, మైఖేల్ క్లార్క్ 8643 పరుగులుచేసిన రికార్డు ఉంది.

# ఇంగ్లండ్ మహిళల జట్టుపై భారత్ ఆధిపత్యం




## తొలిరోజు ఏడు వికెట్ల నష్టానికి 410 పరుగులు

**ముంబయి:** మహిళల టెస్టుక్రికెట్‌లో భారత అమ్మాయిలు అదరగొడుతున్నారు. మహిళల టెస్టు క్రికెట్ చరిత్రలో రెండో జట్టుగా భారత అమ్మాయిల జట్టు నిలిచింది. ఇంగ్లండ్‌పై తొలిరోజే 410/7 పరుగులుచేసింది. తొలిరోజు జరిగిన మ్యాచ్‌లో నలుగురు బానయటర్లు అర్థసెంచరీలు సాధించి శెహభాష్ అనిపించారు. దీనితో భారత్ 400 పరుగుల మార్క్‌ను దాటేసింది. ఓపెనింగ్‌లో కొంత ఇబ్బందులు పడినా ఇతర బ్యాటర్లు పుంజుకుని మరీ దూకుడుగా ఆడారు. మహిళల టెస్ట్ క్రికెట్‌లో ఒకేరోజు 400కిపైగా పరుగులుసాధించడం ఇది రెండోసారి మాత్రమే. అంతకుముందు 1935లో కివీస్‌పై ఇంగ్లండ్ 431/4 స్కోరుచేసింది. ఇంగ్లండ్ వందో టెస్ట్‌మానయచ్‌లో తొలిరోజు భారత్ ఆధిపత్యం చూపించింది. తొలిరోజు ఆటముగిసేసమయానికి టీమిండియా ఏడు వికెట్లనష్టానికి 410 పరుగులుచేసింది. క్రీజ్‌లో దీప్తిశర్మ 60, పూజావస్త్రాకర్ నలుగు పరుగులతో ఉన్నారు. ఓపెనర్లలో స్మృతి మంధాన 17పరుగులుచేసి దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించింది. షెఫాలి వర్మ 19 పరుగులుచేసి క్రీజులో సర్దుకుంది. అయితే ఇంగ్లండ్ బౌలర్లు స్వల్ప వ్యవధిలోనే ఓపెనర్లను పెవిలియన్‌కు చేర్చారు. ఆ తర్వాత వచ్చిన అరంగేట్ర బానయటర్ శుభా సతీష్ 69 పరుగులుచేసింది. జెమీమా రోడ్రిగ్స్ 68 పరుగులతో కలిసి మూడో వికెట్‌కు 115 పరుగులుజోడించింది. శుభతోపాటు జెమీమా కూడా కొద్ది వ్యవధిలోనే ఔట్ అయ్యారు. టాప్‌ఆర్డర్‌లో ఇదనదరు బానయటర్లు రాణించడంతో 38 ఓవర్లకు భారత్ 190/4 స్కోరును సాధించింది. జెమీమా శుభ ఇద్దరూ ఔట్ కావడంతో ఇన్నింగ్స్‌ను పునర్మించే బాద్యతను కెప్టెన్ హార్మన్‌ప్రీత్‌కౌర్ చేపట్టింది. 49 పరుగులుచేసింది. యస్తికాభాటియా 66పరుగులతో ఐదో వికెట్‌కు 116 పరుగులుజోడించారు. ఈ నరకమంలో హర్మన్ అనవసరమైన పరుగులకోసంయత్నించి రనౌట్ అయింది. ఇకలోయర్ ఆర్డర్‌లో దీప్తిశర్మ 60 పరుగులుచేసి అర్థసెంచరీ పూరినతచేసింది. ఆమెకు స్నేహ్‌రాణా 30 పరుగులు చేసి అండగా నిలిచింది. ఇంగ్లండ్ బౌలర్లలో లారెన్ బెల్ రెండు, కేట్‌నరకాస్, చార్లెట్‌డీన్, సోఫీ ఎక్లెస్టోన్‌లు తలో వికెట్‌తీసారు.



## రాహుల్‌కంటే వందరెట్లు బాధపడ్డా.. మామ సునీల్‌శెట్టి

**ముంబయి:** ఫామ్‌కోల్పోయి ఇబ్బందులపడుతూ విమర్శలెదురయినపుడు రాహుల్‌కంటే తానే ఎక్కువ బాధపడ్డానని, రాహుల్‌కంటే వందరెట్లు ఎక్కువ బాధపడినట్లు కెఎల్‌రాహుల్ మామ బాలివుడ్ నటుడు సునీల్‌శెట్టి పేరొనకన్నారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన అల్లుడితో ఉన్న అనుబంధం గురించి సునీల్‌శెట్టి పంచుకున్నారు. మా మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. ఆతడిపై ట్రోలింగ్ నన్ను చాలా బాధించింది. ఆసమయంలో రాహుల్, అతియాకంటే 100 రెట్లు ఎక్కువ బాధపడ్డానని తల్లితండ్రులుగా పిల్లలు అనుభవించే బాధకంటే మనం ఎక్కువ అనుభవిస్తాం కదా. అయితేఆ నెగిటివిటీకి స్పందించవద్దని అల్లుడు చెప్పాడు. వాటికి తన బ్యాటే సమాధానం చెపుతుందని అన్నాడు. అన్నట్లుగానే బ్యాట్‌తోనే విమర్శలకు చెక్‌పెట్టాడని సునీల్‌శెట్టి అల్లుడు రాహుల్‌పై ప్రశంసలు కురిపించాడు. రాహుల్ ఆట అంటే తనకు ఎంతో ఇష్టమని ఆతడి ఆటను తాను అమితంగా ఆరాధిస్తానని, సునీల్ అన్నాడు. రాహుల్‌కు అతిపెదనద చీర్ లీడర్‌ని నేనేనని, ఆతడి ఆటను చూడటానికిఎంతగానోప్రేమిసానతనని ఆతడు నాకు అల్లుడే కావొచ్చు. కానీ నేను మాత్రం ఆతడికి అభిమానినే అని సునీల్‌శెట్టి అన్నాడు.

## శ్రీలంక క్రికెట్ కన్సల్టెంట్‌గా సనత్ జయసూర్య

**కొలంబో:** శ్రీలంక క్రికెట్‌బోర్డు ఆదేశ దిగ్గజ ఆటగాడు సనత్‌జయసూర్యకు కీలక బాధ్యతలు అప్పగించింది. ఎస్‌ఎల్‌సీ జయసూర్యను ఒక సంవత్సరం పాటు పూర్తిస్థాయి క్రికెట్ కన్సల్టెంట్‌గా నియమించింది. జయసూర్య ఎంపిక తక్షణమే అమలుకువస్తుందని లంక బోర్డు ప్రకటించింది. 54 ఏళ్ల జయసూర్య 1991-2011 మధ్యలో లంక క్రికెట్ జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు. 1996 ప్రపంచకప్ తర్వాత జయసూర్య కెరీర్ ఒకరేంజ్‌లో సాగింది. జయసూర్య సహచరుడు కలువితరణతో కలిసి ప్రపంచ క్రికెట్‌కు విధ్వంసకర బ్యాటింగ్‌నుపరిచయం చేసాడు. కాగా వన్డే వరల్డ్‌కప్ 2023లో పేలవ ప్రదర్శన అనంతరం లంక క్రికెట్ వివిధ కారణాలచేత వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ఈజట్టుపై ఐసిసి తాత్కాలిక నిషేధం కూడా విధించింది. తాజాగా ఆదేశ క్రీడా వ్యవహారాలమంత్రి హారీన్ ఫెర్నాండో ఐదుగురు సభునయలతో కూడిన కొత్త సెలక్షన్ కమిటీని నియమించారు. ఈ కమిటీకి మాజీ కెప్టెన్ ఉపుల్ తరంగఛైర్మన్‌గా ఎంపికకాగా అజంతా మెండిస్ ఇండికా డిసారమ్, తరంగ పరణవితన, దిల్రువాన్ పెరీరాలు సభ్యులుగా ఉన్నారు.

## అండర్-19 యువక్రికెటర్లకు కెటిఆర్ బెస్ట్ విషెస్



**హైదరాబాద్:** దక్షిణాఫ్రికా వేదికగా వచ్చే జనవరి 19నుంచి ప్రారంభం అవుతున్న అండర్-19 క్రికెట్‌జట్టుకు ఇద్దరు తెలంగాణ యువకులు ఎంపిక కావడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన అరవెల్లి అవనీశ్ ట్రైసిరీస్‌కు ఎంపికయ్యాడు. అలాగే హైదరాబాద్‌కు చెందిన అభిషేక్‌సైతం ఈ ప్రపంచకప్ జట్టులో సభ్యుడిగా ఎంపికయ్యాడు. వీరిద్దరినీ అభినందిస్తూ మాజీ మంత్రి కెటిఆర్ ట్వీట్‌చేసారు. పోత్గల్‌గ్రామస్తుడు అరవెల్లి అవినాశ్ అండర్19 జట్టుకు ఎంపికయ్యాడు. నానియోజకవర్గ పరిదిలోని యువకుడు మరింత రాణించాలని కోరుతున్నా అని సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేసారు. హైదరాబాద్ యువకుడు మురుగన్ అశ్విన్‌కు కూడా కెటిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇద్దరు తెలుగు యువకులు అండర్19 ప్రపంచకప్ జట్టుకుఎంపికవడం ఎంతో గర్వకారణమని వారిని అభినందించారు.



## హాల్‌ఆఫ్ ఫేమ్‌లో ఇద్దరు టెన్నిస్ లెజెండ్‌లు

**న్యూఢిల్లీ:** టెన్నిస్‌కు సంబంధించి ప్రతిష్టాత్మకమైన హాల్‌ఆఫ్ ఫేమ్ జాబితాలోకి ఇదనదరు భారత దిగ్గజాలుప్రవేశించారు. భారత టెన్నిస్‌కు విశ్వవ్యాప్తంగా గుర్తింపుతెచ్చిన లియాండర్‌పేస్, విజయ్ అమృత్‌రాజ్ టెన్నిస్‌క్రీడకు సంబంధించి అత్యున్నత గౌరవాన్ని దక్కించుకున్నారు. ఆసియానుంచి హాల్‌ఆఫ్ ఫేమ్‌కు ఎంపికైన తొలి పురుష టెన్నిస్‌క్రీడాకారులుగా పేస్, అమృత్‌రాజ్‌లు నిలిచారు. వీరితోపాటే ప్రముఖ పాత్రికేయుడు రచయిత రిచర్డ్ ఎవాన్స్ కూడా టెన్నిస్‌లో అత్యున్నత గౌరవం పొందాడు. ఈజాబితాలో ప్రాతినిధ్యం పొందిన 28వ దేశంగా భారత్ రికార్డులకెకినకంది. 50 ఏళ్ల లియాండర్‌పేస్ పురుషుల డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో మాజీ నంబర్‌వన్‌గా చెలామణి అయ్యాడు. 90వ దశకంలో పేస్ కెరీర్ పీక్స్‌లో ఉంది. పేస్‌తన కెరీర్‌లో డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో 18 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు సాధించాడు. పేస్ 1996 ఒలింపిక్స్‌లో పురుషుల సింగిల్స్ విభాగంలో కాంస్యపతకం కూడా సాధించాడు. ఓవరాల్‌గా పేస్ 1990-2020 మధ్యలో 54 డబుల్స్ టైటిళ్లు సాధించాడు. విజయ్ అమృత్‌రాజ్‌పరంగాచూస్తే 709 ఏళ్ల భారత టెన్నిస్ లెజెండ్ 70,80 దశకాల్లో భారత్‌కు విశ్వవ్యాప్త గుర్తింపు తెచ్చాడు. కెరీర్‌లో ఓవరాల్‌గా 15 టైటిళ్లు సాధించిన అమృత్‌రాజ్ తర్వాత టెన్నిస్‌ప్రమోటర్, వ్యాఖానయతగా కూడా మంచి గుర్తింపు సాధించాడు.

# వాణిజ్యం

## ఫోర్బ్స్ బిలియనీర్స్ జాబితాలో లలిత్ ఖైతాన్

**ముంబై, డిసెంబర్ 14:** ఫోర్బ్స్ తాజా జాబితాలో కొత్తగా బిలియనీర్ 80 యేళ్ల వ్యాపారవేత్త లలిత్ ఖైతాన్ ప్రస్తుతం వార్తల్లో నిలిచారు. మద్యం విక్రయాల విషయంలో ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో భారత్ ఒకటిగా నిలిచింది. దీంతో రాడికో ఖైతాన్ కంపెనీ చైర్మన్ 80 యేళ్ల వయస్సులో దేశంలోని సరికొత్త బిలియనీర్‌గా మారారు. కంపెనీ ఆదాయం రూ.3,168 కోట్లుగా నిలిచింది. రాడికో ఖైతాన్ 8పిఎం విస్కీ, ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ, మ్యాజిక్ మూమెంట్స్ వోడ్కా, హిమాలయ పర్వత ప్రాంతాల్లో డిస్టిల్ చేయ బడిన రాంపూర్ సింగిల్ మాల్ట్ ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందాయి. వాస్తవానికి పెరుగుతున్న అమ్మకాలు, హ్యాపీనెస్ ఇన్ ఎ బాటిల్ జిన్‌తో సహా కొత్త ఉత్పత్తుల పరిచయం ఫలితంగా ఈ యేడాది కంపెనీ షేర్లు దాదాపు 50శాతం కంటే ఎక్కువ లాభపడ్డాయి. కంపెనీలో దాదాపు 40శాతం వాటా కలిగి ఉన్న లలిత్ ఖైతాన్ నికర విలువ ఒక బిలియన్ డాలర్లకు చేరుకుంది. దీంతో ఆయన సరికొత్త బిలియనీర్‌గా జాబితాలో అడుగుపెట్టారు. కోల్‌కత్తాకు చెందిన లలిత్ ఖైతాన్ అజ్మీర్‌లోని మాయో కాలేజ్, కోల్‌కతాలోని సెయింట్ జేవియర్స్ కాలేజీలో విద్యను అభ్యసించారు. అతను 1972-73లో రాడికో ఖైతాన్‌ను స్వాధీనం చేసుకున్నాడు. ఇది



చాలా బాధ్యతలతో కూడిన సంస్థ దానిని కొత్త శిఖరాలకు నడిపించింది. అతను తన నిర్వహణ శైలితో నైతిక, పారదర్శ కమైన కంపెనీ సంస్కృతిని పెంపొందించుకుంటూ కార్పొరేట్ గవర్నెన్స్ అత్యున్నత ప్రమాణాలను అవలంబించారు. రాడికో ఖైతార్ బాట్లింగ్ ప్లాంట్‌గా ప్రారంభమైంది. అయితే 1997లో లలిత్ కుమారుడు అభిషేక్ కంపెనీలో చేరిన తర్వాత బ్రాండెడ్ పానీయాల ఉత్పత్తిని ప్రారంభించాలని నిర్ణయించుకునే ముందు పెద్ద మొత్తంలో మద్యం ఉత్పత్తి చేసింది.

## ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

### రూ.4లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద

**ముంబై, డిసెంబరు 14:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరాయి. నిఫ్టీ తొలిసారి 21,100 మార్కును అందుకుంది. వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయం వెలువడటం సూచీల పరుగుకు కారణమైంది. ద్రవ్యోల్బణం కట్టడికి ఇన్నాళ్లు కీలక రేట్లు పెంచుతూ వచ్చిన ఫెడ్, తాజాగా రేట్లలో ఎలాంటి మార్పులూ చేయలేదు. పైగా 2024లో రేట్ల తగ్గింపు ఉంటుందని ప్రకటించింది.



గురువారం ఉదయం ఓపెన్ అయిన ఆసియా-పసిఫిక్ మార్కెట్లతో పాటు దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ట్రేడింగ్‌ను ఆరంభించాయి. చివరికి సెన్సెక్స్ 929.60 పాయింట్లు పెరిగి 70,514.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 256.35 పాయింట్ల లాభంతో 21,182.70 పాయింట్ల వద్ద నిలిచింది. ఇన్వెస్టర్ల సంపద రూ.4లక్షల కోట్లు పెరిగి రూ.355 లక్షల కోట్లకు చేరింది. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.83.33గా ఉంది. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు ప్రధానంగా రాణించాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, నెస్లేఇండియా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మారుతి సుజుకి, టైటాన్ వంటి షేర్లు స్వల్పంగా నష్టపోయాయి. ద్రవ్యోల్బణం కట్టడికి రేట్లు పెంచుతూ వచ్చిన అమెరికా ఫెడరల్ రిజర్వ్ తాజాగా తన కీలక రేట్లలో ఎలాంటి మార్పూ చేయలేదు. రెండు రోజుల పాటు జరిగిన ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ (ఎఫ్‌ఓఎంసి) సమావేశ నిర్ణయాన్ని భారత కాలమానం ప్రకారం, బుధవారం అర్ధరాత్రి దాటాక వెలురించింది. ద్రవ్యోల్బణం ఇంకా 2శాతం లక్ష్యం కంటే ఎగువనే ఉన్నందున కఠిన వైఖరిని కొనసాగిస్తూ, విధాన రేట్లను ప్రస్తుత 5.25-5.50 శాతం శ్రేణిలోనే ఉంచుతున్నట్లు పేర్కొంది.

## 'వొడాఫోన్ టేకోవర్ చేసే ఆలోచన లేదు'

**ముంబై, డిసెంబరు 14:** నగదు కొరతతో సతమతమవుతున్న వోడాఫోన్ ఐడియాను టేకోవర్ చేసే ఎలాంటి ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదని కేంద్రం స్పష్టం చేసింది. వొడాఫోనన ఐడియాను టేకోవర్ చేసే ప్రణాళిక ప్రభుత్వానికి ఉందా అన్న ప్రశ్నకు లోక్‌సభలో కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి దేవుసిన్హ్ చౌహాన్ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ తమ శాఖ వద్ద అలాంటి ఏ ప్రతిపాదన లేదని తెలిపారు. అయితే కంపెనీని ఆర్థికంగా ఆదుకునేందుకు మాత్రమే ఆ వాటాను తీసుకున్నామనీ స్పష్టం చేశారు. ప్రస్తుతం వొడాఫోన్ ఐడియాలో కేంద్ర ప్రభుత్వానికి 33.1 శాతం వాటా ఉంది. ఆ కంపెనీ టెలికం శాఖకు చెల్లించాల్సిన ఎజిఆర్ బకాయిలను ఈయేడాది ఫిబ్రవరిలో ఈక్విటీ షేర్లుగా మార్చుకుంది. దీంతో ప్రభుత్వానికి ఆ వాటా సమకూరింది. ఇప్పుడు కంపెనీలో అతిపెద్ద వాటాదారు కేంద్ర ప్రభుత్వమే. భాగస్వామ్య సంస్థ బ్రిటన్‌కు చెందిన వొడాఫోన్‌కు 32.3 శాతం, ఆదిత్యా బిర్లా గ్రూప్‌నకు 18.1 శాతం రెండింటికీ కలిపి 50.4శాతం వాటా ఉంది. మిగిలిన వాటా రిటైల్ ఇన్వెస్టర్ల వద్ద ఉంది. వొడాఫోన్ చెల్లించాల్సిన మరో రూ.40దవేల కోట్లకు నాలుగేళ్లపాటు మారటోరియం ఉంది. అయితే ఈ మొత్తాన్ని 2026 నుంచి కంపెనీ చెల్లించాల్సి ఉంటుంది. ఆ బకాయిల్ని ప్రభుత్వం ఈక్విటీగా మార్చుకుని వాటాను 70 శాతానికి పెంచుకుంటుందన్న అంచనాలున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలోని భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్)పై అడిగిన ప్రశ్నకు చౌహాన్ స్పందిస్తూ, ప్రభుత్వ ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా 4జి సేవలను ప్రారంభించడానికి దేశీయంగా అభివృద్ధి చేసిన 1,00,000 సైట్‌ల కోసం కొనుగోలు ప్రణాళికలు చేసిందని తెలిపారు.

## అనిల్ అంబానీ రియల్ ఎస్టేట్ ఆస్తులు అమ్మకం

**ముంబై, డిసెంబరు 14:** భారత టెలికం రంగంలో అనిల్ అంబానీకి చెందిన ఆర్‌కామ్ దశాబ్దాల కిందట పెద్ద మార్పును తీసుకొచ్చిన విషయం విదితమే. కాల్ ధరలు ఆకాశానికి తాకిన వేళ ప్రజలకు తొలుత సెల్యులార్ సేవలు తక్కువరేటుకు ఇది తీసుకురావడంతో కీలక పాత్ర పోషించింది. అయితే నష్టాలతో దివాలా తీసిన కంపెనీకి చెందిన కొన్ని రియల్ ఎస్టేట్ ఆస్తులను విక్రయించేందుకు ముంబై ఎన్‌సిఎల్‌టి ట్రిబ్యునల్ తాజాగా అనుమతినిఇచ్చింది. ట్రిబ్యునల్ సిఐఆర్‌పి రెగ్యులేషన్ 29 ప్రకారం కార్పొరేట్ రుణగ్రహీత ఆస్తుల విక్రయాన్ని నిర్వహించడానికి దరఖాస్తుదారుకు తన ఆమోదాన్ని వెల్లడించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం కంపెనీకి చెందిన కొన్ని జమకాని ఆస్తులను విక్రయించడానికి ఎన్‌సిఎల్‌టి నుంచి టెలికం సంస్థ అనుమతి కోరిన తరుణంలో తీర్పు వెలువడింది. అమ్మకం కోసం గుర్తించబడిన ఆస్తుల్లో భూమి, భవనంతో కూడిన ఆర్‌కామ్ చెన్నై హెడ్ ఆఫీస్ ఉంది. చెన్నైలోని అంబత్తూరులో సుమారు 3.44 ఎకరాల విస్తీర్ణంలో ల్యాండ్ పార్శిల్, పుణెలో 871.1 చదరపు మీటర్ల ల్యాండ్ పార్శిల్, భువనేశ్వర్ ఆఫీస్ స్పేస్, క్యాంపియన్ ప్రాపర్టీస్ షేర్లతో పాటు రిలయన్స్ రియల్టీ షేర్లలో పెట్టుబడులు సైతం విక్రయించబడుతున్నాయి. కొంతకాలంగా రిలయన్స్ కమ్యూనికేషన్స్ షేర్ల ట్రేడింగ్ రూ.2.49 వద్ద ముగిసింది. బిఎస్ఇలో ట్రేడింగ్ రిస్ట్రిక్టెడ్ అనే సందేశం కనిపిస్తోంది. అంటే ప్రస్తుతం షేర్ల ట్రేడింగ్ నిలిచిపోయిందని చెప్పుకోవాలి. 2007లో ఆర్‌కామ్ షేర్లు రూ.785 వద్ద ట్రేడవుతుండేవి. ఆ తర్వాత కంపెనీ పతనంలో ఆర్‌కామ్ స్టాక్ ధర 99శాతానికిపైగా పతనమైన విషయం విదితమే. వాస్తవానికి 2016లో ముఖేష్ అంబానీ రిలయన్స్ జియో ప్రారంభించిన తర్వాత అనిల్ అంబానీ సంస్థ పరిస్థితి దిగజారింది.

## టెస్లాకు షాకిచ్చిన భారత్




**వాషింగ్టన్, డిసెంబురు 14:** అమెరికా విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లాకు భారత ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఎలాన్ మస్క్‌కు చెందిన ఈ కంపెనీ కార్ల దిగుమతిపై సుంకం రాయితీలు, స్థానిక విలువ జోడింపు మినహాయింపుల ప్రతిపాదనలేవీ పరిగణించడం లేదని స్పష్టం చేసింది. భారత ప్రభుత్వం నుంచి టెస్లా పలు రాయితీలు, మినహాయింపులు ఆశిస్తున్న విషయం విదితమే. భారీ బ్యాటరీలు, సెమీకండక్టర్లు, అయస్కాంత భాగాలపై స్థానిక విలువ జోడింపు నుంచి టెస్లా, ఇతర బహుళజాతి కారు కంపెనీలను మినహాయించే ప్రతిపాదన ఏదైనా ఉందా అంటూ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సోమ్ ప్రకాష్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. అటువంటి ప్రతిపాదన ఏదీ లేదని స్పష్టం చేశారు. అలాగే ఎలక్ట్రిక్ వాహనాల దిగుమతిపై విధించే సుంకంపై రాయితీ కూడా ఏమీ ఉండదని తెలిపారు. భారత ప్రభుత్వం రూ.25,938 కోట్ల బడ్జెట్ వ్యయంతో ఆటోమొబైల్, ఆటో కాంపోనెంట్ పరిశ్రమలకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకపథకాన్ని ప్రకటించిందని పేర్కొన్న ఆయన ఎలక్ట్రిక్‌వాహనాలు, వాటి విడి భాగాలతో సహా రేపటితరం ఆటోమోటివ్‌టెక్నాలజీస్ ఉత్పత్తుల్లో దేశీయ తయారీని పెంచడమే లక్ష్యంగా ఆర్థిక ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు వివరించారు.

## ఎయిరిండియాలో కొత్త డ్రెస్ కోడ్!


**ముంబై, డిసెంబరు 14:** ప్రభుత్వం నుంచి టాటాలచేతికి వచ్చిన అనంతరం ఎయిరిండియాలో వివిధ మార్పులు జరిగాయి. లోగో, డిజైన్ దగ్గరి నుంచి విమానాల రంగు వరకు అన్నింటిలో టాటా కంపెనీ వైవిధ్యం చూపిస్తోంది. తాజాగా స్టాఫ్ డ్రెస్ కోడ్‌లోనూ పలు మార్పులకు శ్రీకారం చుట్టింది. తన పైలట్లు మరియు సిబ్బంది కోసం కొత్త యూనిఫాంలను ఎయిరిండియా తాజాగా విడుదల చేసింది. 1932లో సంస్థలను స్థాపించినప్పటి నుంచి 6 దశాబ్దాల కాలంలో సిబ్బంది డ్రెస్ కోడ్ మార్చడం ఇదే మొదటి సారి కావడం విశేషం. ఈ యేడాది చివరి నాటికి కొత్త యూనిఫాంలో స్టాఫ్ సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. 'ఎయిరిండియా గొప్ప చరిత్ర, ఉజ్వల భవిష్యత్తుకు ఇది వాగ్దానం' అని ఎయిర్‌లైన్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. 10వేల మందికిపైగా విమాన స్టాఫ్, గ్రౌండ్ మరియు భద్రతా సిబ్బందికి ఎరుపు, వంకాయ, బంగారు రంగులలో కొత్త యూనిఫామ్‌లను సిద్ధం చేయాలని ఎయిరిండియా నిర్ణయించింది. దీనిని రూపొందించడానికి ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రాను ఎంపిక చేసింది.



'విశ్వసనీయ, శక్తివంతమైన కొత్త భారతదేశానికి ఇది ప్రాతినిధ్యం వహిస్తుంది' అని తెలిపింది. ఎయిరిండియా అధికారిక ఖాతా ద్వారా ఎక్స్‌లో పోస్ట్ చేసిన విడియోలో సిబ్బంది తాజా యూనిఫాంలు ధరించి కనిపించారు. 'మా కొత్త పైలట్ అండ్ క్యాబిన్ క్రూ యూనిఫామ్‌లను పరిచయం చేస్తున్నాం. ఈ యూనిఫాంలు భారతదేశపు ప్రముఖ డిజైనర్ మనీషన మల్హోత్రా ద్వారా మూడు అత్యుత్తమ రంగుల్లో రూపొందిస్తున్నాం' అని అందులో పేర్కొంది.

## 8 నెలల గరిష్టానికి ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశంలో తాజాగా టోకు ధరల ద్రవ్యోల్బణం వివరాలు విడుదలయ్యాయి. ఈక్రమంలో నవంబర్‌లో ధరలు పెరగడం కొంత ఆందోళనలు కలిగిస్తోంది. వాస్తవానికి నవంబరులో హోల్‌సేల్ ద్రవ్యోల్బణం పెరిగి 0.26 శాతంగా నమోదైంది. ఈ క్రమంలో ఏడు నెలల తర్వాత తొలిసారిగా పాజిటివ్‌గా మారింది. ద్రవ్యోల్బణం ఎనిమిది నెలల్లో అత్యంత వేగంగా నవంబర్‌లో 0.26 శాతానికి చేరుకోవడానికి ఆహార వస్తువులు, ఖనిజాలు, యంత్రాలు, పరికరాలు, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ ఆప్టికల్ ఉత్పత్తులు, మోటారు వాహనాలతో పాటు ఇతర పరికరాల, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ ఆప్టికల్ ఉత్ప త్తులు, మోటా రు వాహనాల తో పాటు ఇతర పరిక రాల ధరల పెరుగుదల కారణంగా వెల్లడైంది.




అక్టోబర్‌లో టోకు ద్రవ్యోల్బ ణం మైనస్ 0.52శాతంగా, సెప్టెంబరులో మైనస్ 0.26 శాతంగా ఉంది. అక్టోబర్ 2023 తో పోలిస్తే నవంబరు 2023లో డబ్ల్యుపిఐ ఇండెక్స్‌లో నెలవారీ మార్పు 0.53శాతంగా ఉందని వాణిజ్య అండ్ పరిశ్రమల మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఆహార సూచి ఆధారిత డబ్ల్యుపిఐ అక్టోబర్‌లో 1.07 శాతం నుంచి నవంబర్‌లో 4.6శాతానికి పెరిగింది. ప్రైమరీ ఆర్టికల్స్ గ్రూప్ నుంచి ఫుడ్ ఆర్టికల్స్, మ్యానుఫాక్చర్డ్ ప్రొడక్ట్స్ గ్రూప్ నుంచి 'ఫుడ్ ప్రొడక్ట్'తో కూడిన ఫుడ్ ఇండెక్స్ అక్టోబర్‌లో 179.6 నుంచి నవంబర్‌లో 183.1కి పెరిగింది. ఇందులో తృణధాన్యాలు, వరి, గోధుమలు, పప్పులు, కూరగాయలు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు, పండ్లు, పాలు, గుడ్లు, మాంసం, చేపలు వంటి ఉత్పత్తులు ఉంటాయి. ఆహార ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో 2.53 శాతం నుంచి నవంబర్‌లో 8.18 శాతానికి పెరిగింది. ఇంధనం అండ్ పవర్ ఇండెక్స్ అక్టోబర్‌లో 154.1 నుంచి నవంబర్‌లో 0.78 శాతం పెరిగి 155.3కి చేరుకుంది. అయితే విద్యుత్ ధరలు 9.93శాతం పెరగ్గా, మినరల్ ఆయిల్స్ 1.99శాతం తగ్గాయి. తయారీ ఉత్పత్తుల సూచి అక్టోబర్‌లో 140.3 నుంచి నవంబర్‌లో 0.07శాతం పెరిగి 140.40కి చేరుకుంది. ఇదే క్రమంలో ప్రాథమిక లోహాలు, ఎలక్ట్రికల్ పరికరాలు, వస్త్రాలు, ఇతర నాన్-మెటాలిక్ ఖనిజ ఉత్పత్తుల ధరలు తగ్గుముఖం పట్టాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.